


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



# మహనీయుడి ముందుచూపు తెలుగు దేశం

- ప్రజాకాంక్షలు తీర్చడానికి పుట్టిన పార్టీ మనది
- ఆత్మగౌరవం మన పార్టీ నినాదం...
- తెలుగుజాతి ఉన్నంత వరకూ టీడీపీ ఉంటుంది
- సంక్షేమ పథకాలను పరిచయం చేసింది టీడీపీనే
- పసుపు సైన్యానికి పాదాభివందనం చేస్తున్నా
- ఆటుపోట్లు ఎదురైనా కార్యకర్తలు జెండా వదల్లేదు..
- ప్రతి కార్యకర్త త్యాగాన్ని గుర్తుపెట్టుకుంటా
- పార్టీకి మనం వారసులం.. పెత్తందారులం కాదు
- 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు అసాధారణ రికార్డ్
- ఎన్నికల హామీలన్నీ నెరవేర్చుతాం
- 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో చంద్రబాబు ఉద్ఘాటన
- పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్‌కు నివాళి
- పార్టీ శ్రేణులతో కలిసి జెండా ఎగురవేసిన సీఎం



*తెలుగుదేశం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు. 43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ.. మన తెలుగుదేశం పార్టీ. 'అన్న' నందమూరి తారకరామారావు దివ్య ఆశీస్సులతో.. సంచలనంగా ఆవిర్భవించిన తెలుగుదేశం దేదీప్యమానంగా వెలుగుతోందంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగ గుణం. పీకపై కత్తి పెట్టినా 'జై తెలుగుదేశం' నినాదం తప్ప వేరే మాట వినిపించని గొంతుక ఉండే కార్యకర్తలు ఉన్న ఏకైక రాజకీయ పార్టీ మనది.*

*తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన జెండా. తెలుగువారిని అభివృద్ధి పథాన నడిపించిన జెండా. తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిన జెండా. తెలుగువారికి ప్రపంచవ్యాప్త గుర్తింపునిచ్చిన జెండా. ఆడపడుచులకు అండగా నిలిచిన జెండా. రైతన్నల కన్నీరు తుడిచి, వెన్నంటే ఉన్న జెండా. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాజకీయానికి అర్థం మార్చిన జెండా. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం తెచ్చిన జెండా. భావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచే పాలసీలు తెచ్చిన జెండా... మన పసుపు జెండా!*

*దేశంలో మరే రాజకీయ పార్టీ కూడా ఈ స్థాయిలో ప్రజల జీవితాలను ప్రభావితం చేయలేదు. తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు.. తర్వాత అని ప్రతి ఒక్కరూ గుర్తించే పరిస్థితి ఉంది. ప్రజల జీవితాల్లో ఆ స్థాయి మార్పులు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగు దేశం.*

*'ఎక్స్' వేదికగా నారా చంద్రబాబు నాయుడు*

2



## పేదల పక్షపాతి ఎన్టీఆర్

- బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారు
- ఎన్టీఆర్ స్ఫూర్తితో నిరుపేదరహిత సమాజమే చంద్రబాబు లక్ష్యం
- ప్రజాసేవే పరమావధిగా.. ఎన్టీఆర్ ట్రస్ట్
- మహిళలు తమ శక్తి తెలుసుకుంటే అన్ని రంగాల్లో రాణిస్తారు
- 4వ రోజు కుప్పం పర్యటనలో నారా భువనేశ్వరి

5



ఎత్తిన జెండాను దించని పసుపు దండు కోసం..

## ఇంటా, బయటా కొట్లాడతా

- పనిచేసే వారికే పదవులు.. కార్యకర్త గుర్తింపే మా విధానం
- పార్టీలో యువరక్తం నింపేందుకు సహకరించండి
- సంక్షేమ సారథి ఎన్టీఆర్... అభివృద్ధి ప్రదాత చంద్రన్న
- రికార్డులు సృష్టించాలన్నా, బద్దలు కొట్టాలన్నా టీడీపీకే సాధ్యం
- టీడీపీ ఆవిర్భావ సభలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

4



## సామాజిక న్యాయం టీడీపీతోనే సాధ్యం

7

- సంక్షేమ పథకాలకు ఆద్యం పలికిన పార్టీ
- చంద్రబాబు అడుగుజాడల్లోనే నడుస్తా
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్



## టీడీపీ మాకు కన్నతల్లి సమానం

6

- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు భావోద్వేగం
- ఢిల్లీలో లావు నివాసంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు
- హాజరైన పార్టీ ఎంపీలు, ఇతర ప్రముఖులు



# మహనీయుడి విజన్ టీడీపీ

- ప్రజాకాంక్షలు తీర్చడానికి పుట్టిన పార్టీ మనది
- ఆత్మగౌరవం మన పార్టీ నినాదం...
- తెలుగుజాతి ఉన్నంత వరకూ టీడీపీ ఉంటుంది
- సంక్షేమ పథకాలను పరిచయం చేసింది టీడీపీనే
- పసుపు సైన్యానికి పాదాభివందనం చేస్తున్నా
- ఆటుపోట్లు ఎదురైనా కార్యకర్తలు జెండా వదల్లేదు..
- ప్రతి కార్యకర్త త్యాగాన్ని గుర్తుపెట్టుకుంటా
- పార్టీకి మనం వారసులం.. పెత్తందారులం కాదు
- 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు అసాధారణ రికార్డ్
- ఎన్నికల హామీలన్నీ నెరవేర్చుతాం
- 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో చంద్రబాబు ఉద్ఘాటన
- పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్‌కు నివాళి
- పార్టీ శ్రేణులతో కలిసి జెండా ఎగురవేసిన సీఎం




మంగళగిరి (చైతన్య రథం): రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం పెను సంచలనమని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసమే టీడీపీ పుట్టిందన్నారు. ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఘనత ప్రపంచంలో ఒక్క తెలుగుదేశానికే దక్కిందన్నారు. నాడు రాష్ట్రంలో పరిస్థితులు చూశాక హైదరాబాద్ వేదికగా తెలుగుదేశం పార్టీ పెడుతున్నట్టు ఎన్టీఆర్ ప్రకటకించారని గుర్తు చేశారు. టీడీపీ 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌కు నివాళి అర్పించారు. అనంతరం జెండా ఎగురవేసి కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు.

### రాజకీయాలకు కొత్త నిర్వచనం ఇచ్చిన ఎన్టీఆర్

టీడీపీ స్థాపనకు ముందు రాజకీయాలంటే పెత్తందారీ వ్యవస్థ. చదువురాని వారిని ముందుపెట్టి కొందరు పెత్తనం చేసేవారు. విద్యావంతులను రాజకీయాల్లోకి తెచ్చిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్. రాష్ట్రం బాగుండాలంటే యువరక్తం రావాలని ఆయన ఆలోచించారు. అప్పటివరకూ పాలనకే ప్రభుత్వాలు పరిమితం కాగా ఎన్టీఆర్ వచ్చాక సంక్షేమానికి శ్రీకారం చుట్టారు. తెలుగువారు ఉన్నంత వరకూ టీడీపీ ఉంటుంది. మనందరం పార్టీకి వారసులమే గానీ పెత్తందారులం కాదు.ఎన్నో పార్టీలు వచ్చాయి... కనుమరుగయ్యాయి. అన్ని రాజకీయ పార్టీలకంటే టీడీపీ భిన్నంగా పనిచేసింది కాబట్టే నిలబడింది. టీడీపీని లేకుండా చేస్తామని విర్రవీగినవారు కాల గర్భంలో కలిసిపోయారు.టీడీపీ స్థాపించిన ముహూర్త బలం, సంకల్పం చాలా గొప్పది. చరిత్రలో తెలుగు దేశం నాటి స్వర్ణయుగం అని చెప్పుకునే రోజులు శాశ్వతంగా వస్తాయి. 43సంవత్సరాలుగా పార్టీకి ఎన్నో సంక్షోభాలు వచ్చాయి. ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా తీసుకున్నాం. సవాళ్లు అధిగమించా మంటే అందుకు కార్యకర్తల అండదండలే కారణం. పార్టీయే ప్రాణంగా బతికే పసుపు సైనికులందరికీ మనస్ఫూర్తిగా పాదాభివందనం చేస్తున్నాను. ప్రజల కోసం చేసిన పనులే ఎన్టీఆర్‌ను యుగపురుషుణ్ణి చేశాయని చంద్రబాబు అన్నారు.

### తెలుగువారి ఆత్మ గౌరవం టీడీపీ

తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం. ఎవరైనా చరిత్ర రాస్తే టీడీపీ ఆవిర్భావానికి ముందు తర్వాత అని రాయాలి. తెలుగువారిని అభివృద్ధి పథంలో నడిపించిన పార్టీ టీడీపీ. తెలుగు వారి ఆత్మవిశ్వాసం చాటిన జెండా టీడీపీ. తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన జెండా టీడీపీ. ఆడపడుచులకు అండగా నిలిచిన జెండా టీడీపీ. రైతుల వెన్నంటే ఉండి కన్నీరు తుడిచిన జెండా టీడీపీ. సామాజిక న్యాయం చేస్తున్న జెండా టీడీపీ. భావితరాలకు అండగా నిలిచే జెండా మన పసుపు జెండా. పసుపు జెండాకు ఒక విశిష్టత ఉంది. అన్నదాతలకు అండగా నాగలి, కార్మికులకు, పారిశ్రామిక ప్రగతికి చిహ్నంగా చక్రం, నిరుపేదలకు నీడ అందించేందుకు ఇల్లు... ఈ విశిష్టతలు మన జెండాలో మాత్రమే కనిపిస్తాయని చంద్రబాబు అన్నారు.

### టీడీపీ స్థాపనతో బలహీన వర్గాలకు రాజకీయాధికారం

అప్పుడే పార్టీ స్థాపించి 43 ఏళ్లు గడిచిపోయాయా అనిపిస్తోంది. టీడీపీ వచ్చాకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళలకు రాజకీయ అధికారం వచ్చింది. ఒకప్పుడు బీసీలంటే లెక్కలేనితనం ఉండేది. రాజకీయ గుర్తింపు ఉండేది కాదు. బీసీలంటే సమాజానికి వెన్నుముక అనే గుర్తింపు తెచ్చాం. వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మరింత పైకి తెస్తాం. మొన్నటి ఎన్నికల్లో అన్ని వర్గాలు, అన్ని కులాలను రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తూ సీట్లు ఇచ్చాం. భవిష్యత్‌లోనూ ఏ కులం కూడా మాకు అన్యాయం జరిగిందనే మాట రాకుండా అందరికీ న్యాయం చేస్తాము. ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు.

### కార్యకర్తలే టీడీపీకి బలం

నా ప్రాణసమానమైన తెలుగుదేశం కార్యకర్తలకు పాదాభివందనం చేస్తున్నాను. ఆనాడు ఎన్టీఆర్ చైతన్యరథంతో వీధుల్లోకి వెళితే 9 నెలలు ఆయనకు అండగా రేయింబవళ్లు కార్యకర్తలు పనిచేశారు. వస్తున్నా మీకోసం పాదయాత్రలో భాగంగా 208 రోజులు, 2,817 కిలోమీటర్లు నేను పాదయాత్ర చేస్తే నాకు అండగా నిలబడ్డారు. యువగళం పేరుతో నారా లోకేష్ 226 రోజులు, 3,112 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. 2024లో అధికారంలోకి రావడానికి దోహదం చేసిన యువగళానికి కార్యకర్తలు నీరాజనం పలికారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

### జాతీయ రాజకీయాల్లో చెరగని ముద్ర టీడీపీది

టీడీపీ ప్రాంతీయ పార్టీ మాత్రమే కాదు. జాతీయ భావాలు ఉండే దేశభక్తి కలిగిన పార్టీ అవకాశాలు మనకు వచ్చాయి. నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యక్తి ఎన్టీఆర్. యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటు చేసిన పార్టీ తెలుగుదేశం. ఎన్డీఏ 1, ఎన్డీఏ టూలో అలాగే ప్రస్తుతం కేంద్రంలోనూ టీడీపీ కీలకపాత్ర పోషిస్తోంది. దేశంలో మరే పార్టీకి దక్కని విధంగా పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగా టీడీపీ పనిచేసింది. బాబా సాహెబ్ అంబేద్కర్ కి భారతరత్న రావడంలో ఎన్టీఆర్ కీలకపాత్ర పోషించారు. విద్యుత్ సంస్కరణలు తెచ్చింది టీడీపీనే. మౌలిక సదుపాయాల్లోనూ సంస్కరణలకు నాంది పలికాం. విద్యా సంస్కరణలు తెచ్చాం. టీడీపీ ముందుచూపుతోనే సంపద సృష్టి సాధ్యమైంది. ఆనాడు టీడీపీ ప్రారంభించిన పనుల వల్ల దేశంలోనే ఎక్కువ తలసరి ఆదాయం వచ్చే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని చంద్రబాబు అన్నారు.

### కార్యకర్తలను పొట్టన పెట్టుకున్నారు

టీడీపీ మొదటినుంచి కార్యకర్తల కోసం ఆలోచించిన పార్టీ. ఒక కార్యకర్తను నడిరోడ్డుపై చంపినప్పుడు ఎంతో బాధపడ్డాను. నేను నిద్రపోని రోజులున్నాయి. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల పిల్లలను చదివించే బాధ్యత తీసుకున్నాం. ఎన్నో సవాళ్లు వచ్చాయి. 43 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో మీ త్యాగాలు చూశాను. మీ కష్టాలు చూశాను. మీ ధైర్యసాహసాలు చూశాను. 2019- 24లో మీరు పడిన బాధలు చూశాను. మీ ఆస్తులను ధ్వంసం చేశారు. టీడీపీని వదిలేస్తే నీ ప్రాణం ఉంటుందని చంద్రయ్య మెడపై కత్తి పెట్టారు.. కానీ నా ప్రాణం పోయినా పర్లేదు టీడీపీ జెండా వదలను అని తుదిశ్వాస వదిలాడు. మీ త్యాగాలను నేను మరిచిపోలేను. గత పాలకులు విష సంస్కృతి తెచ్చారు. కార్యకర్తల త్యాగాలు గుర్తుంచుకుంటాం. నేను బయటకువస్తే కిలోమీటర్ల కొద్దీ పరుగెత్తిన కార్యకర్తలు ఉన్నారు. రాజకీయ కక్షలకు టీడీపీ దూరం. అదే సమయంలో మంచికి మంచి.. ఎవరైనా చెడు చేసి తప్పించుకోవాలంటే తాట తీస్తాం. కార్యకర్తలు హుషారుగా ఉంటే టీడీపీకి ఓటమి లేదు. కార్యకర్తల్లో జోష్ తగ్గితే విపక్షాలకు కొమ్ములు వస్తాయి. కుటుంబ పెద్దగా మిమ్మల్ని ఆదుకునే బాధ్యత తీసుకుంటాం. కార్యకర్త ఫస్ట్... నాయకుడు తర్వాత. నాయకులు వస్తుంటారు. కానీ కార్యకర్తలు శాశ్వతంగా ఉంటారు. 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు చేసిన ఏకైక పార్టీ టీడీపీ. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన టీడీపీ జనరల్ సెక్రటరీ నారా లోకేష్, పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు.

### ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం

దగాపడ్డ ఏపీని నిలబెట్టి, రాష్ట్రాన్ని పునర్నిర్మించాలని టీడీపీ, బీజేపీ, జనసేన కలిశాయి. 93 శాతం స్ట్రైక్ రేట్ సాధించాం. మనపై ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అప్పులు చేసి సంక్షేమం ఇస్తే కొన్నాళ్లకు ఆగిపోతాయి. గత పాలకులు రూ.9 లక్షల 74 వేల కోట్ల అప్పులు మిగిల్చారు. అభివృద్ధి ఆగిపోయే పరిస్థితి వచ్చింది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే బాధ్యత ఎన్డీఏ కూటమి తీసుకుంది. రూ.200 పింఛన్ రూ.2000 వేలకు పెంచాం. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఏడాదికి రూ.250 చొప్పున రూ.వెయ్యి పెంచడానికి ఐదేళ్ల సమయం తీసుకున్నారు. కానీ మనం అధికారంలోకి రాగానే ఒకేసారి రూ.3 వేలు నుంచి రూ.4 వేలకు పింఛను పెంచాం. దివ్యాంగుల పింఛను రూ.6000కు పెంచాం. డయాలసిస్ రోగులకు రూ.10000 ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి రూ.15,000 ఇస్తున్నాం. ఇదంతా కేవలం మానవత్వంతోనే చేస్తున్నాం. పింఛన్లకు ఏడాదికి రూ.33వేల కోట్లు వెచ్చిస్తున్నాం. అన్నా క్యాంటీన్లు పెట్టాం. దీపం 2 కింద ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఏప్రిల్, మే నెలలో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం అందిస్తాం. మత్స్యకారులకు రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తాం. గత ఐదేళ్లలో నిలిపేసిన అమరావతి, పోలవరం పనులు తిరిగి ప్రారంభించామని వివరించారు.

### పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం

ఓ వైపు సంక్షేమం, అభివృద్ధి చేస్తూనే రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తున్నాము. రామాయపట్నంలో రూ.90 వేల కోట్ల వ్యయంతో బీపీసీఎల్ రిఫైనరీ వస్తోంది. నక్కపల్లిలో రూ.లక్ష కోట్ల పెట్టుబడితో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పెట్టేందుకు ముందుకొచ్చింది. రూ.లక్షా 90 వేల కోట్ల పెట్టుబడితో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ పెట్టబోతోంది. రూ.65 వేల కోట్లతో బయో ఫ్యూయల్ అందించేందుకు రిలయన్స్ ముందుకొచ్చింది. రేపు ఉగాది పండుగ రోజున పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ4కు శ్రీకారం చుడుతున్నాం. ఆర్థికంగా బలమైన వారు పేదలను ఆదుకుని పైకి తీసుకురావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.





# పసుపు జెండా ఒక స్ఫూర్తి!

- 43ఏళ్ల సుదీర్ఘ ప్రయాణం ఒక చరిత్ర
- శ్రేణులకు శిరస్సువొంచి నమస్కరిస్తున్నా
- ఎన్టీఆర్‌ది ఆత్మగౌరవం.. నాది ఆత్మవిశ్వాసం
- ఎన్ని సవాళ్లొచ్చినా.. పార్టీ జెండాను భుజాన మోసారు
- గొంతుపై కత్తిపెట్టినా..'జై తెలుగుదేశం' అన్నారు
- కార్యకర్తల త్యాగాలు ఎన్నటికీ మరువను
- కోటి సభ్యత్వాల సాధన.. అసాధారణ రికార్డు
- మనమేం చేసినా రాష్ట్రం కోసం.. ప్రజల కోసమే
- కార్యకర్తలే టీడీపీకి శ్రీరామరక్ష
- తెలుగుదేశానికి కుటుంబ పెద్దగానే ఉంటా..
- ఆజన్మాంతం మీ అందరికీ రుణపడవుంటా...
- భావోద్వేగంతో మాట్లాడిన సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): పసుపు జెండాను ఒక స్ఫూర్తిగా అభివర్ణించారు తెలుగుదేశం పార్టీ జాతీయాధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. రాష్ట్రంలో వివిధ వర్గాల ప్రజలు వివిధ పండుగలు జరుపుకుంటారని, అన్ని వర్గాల ప్రజలు సమన్వయంతో జరుపుకునే ఏకైక పండుగ తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవమని అన్నారు. 60 వేల మంది టీడీపీ కార్యకర్తలు,నాయకులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నేతలకు పార్టీ 43వ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు.తెలుగు దేశం పార్టీకి మద్దతుగా నిలుస్తున్న ప్రజానికానికి, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. టెలికాన్ఫరెన్స్ లో కార్యకర్తలతో భావోద్వేగంతో మాట్లాడుతూ – తెలుగుదేశం పార్టీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది. నాలుగు దశాబ్దాలుగా పార్టీతో నడుస్తున్న నాయకులు, కార్యకర్తలకు శిరస్సువంచి నమస్కరిస్తున్నా. ఏ పార్టీకి లేనటువంటి సిద్ధాంతాలతో ముందుకెళ్తున్నాం. పదవులు, అధికారం కోసం కాకుండా తెలుగుజాతిని అన్ని విధాలా మందుంచాలన్న లక్ష్యంతో ప్రజలే ముందు అనే విధంగా పని చేస్తున్నాం. తెలుగుదేశం పార్టీ ప్రజల కష్టాలనుంచి ఆవిర్భవించిన పార్టీ. ఆత్మగౌరవ నినాదంతో ఎన్టీఆర్ ముందుకెళ్లారు. ఆత్మవిశ్వాసంతో నేను ముందుకు నడిచాను. రోజురోజుకూ టీడీపీ బలోపేతమవడానికి కార్యకర్తలే కారణం. తెలుగు జాతి చరిత్రను టీడీపీ ఆవిర్భావాని ముందు, తర్వాత అన్నవిధంగా పార్టీ చరిత్ర సృష్టించింది. సామాజిక విప్లవాన్ని తీసుకొచ్చి వెనకబడిన వర్గాలకు అండగా నిలబడ్డాం. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక పేదలకు రూ.2లకే కిలో బియ్యం, పెన్షన్, జనాతా వస్త్రాలు, పక్కా ఇల్లువంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారు. దేశంలో సంక్షేమ యుగాన్ని తీసుకొచ్చింది ఎన్టీఆరే. తెలంగాణ



ప్రాంతంలో పటేల్ పట్వారీ వ్యవస్థను నిర్మూలించడంతో పాటు మహిళలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, ఆస్తిలో వాటా హక్కు కల్పించింది టీడీపీ. టెక్నాలజీని అందిపుచ్చుకుని అవకాశాలు సృష్టించాం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాం.తెలుగుదేశం పార్టీ ప్రాంతీయ పార్టీగా ఉండి జాతీయస్థాయిలో కీలక పాత్ర పోషించింది. ఇది మన తెలుగుజాతికి గర్వకారణం' అని చంద్రబాబు అన్నారు.

43 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లు,సవాళ్లను ధీటుగా ఎదుర్కొని నిలబడ్డామంటే దీనికి కార్యకర్తల త్యాగాలు, పోరాటేలా కారణమన్నారు. 2019 తర్వాత దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, బెదిరిపులు, అరెస్టులువంటి చర్యలతో భయోత్పాతం సృష్టించినా కార్యకర్తలు జెండా వదల్లేదు. గొంతుపై కత్తిపెట్టి చంపుతామన్నా జై తెలుగుదేశం అని ప్రాణాలు వదిలారంటే... అలాంటి కార్యకర్తలు ఉండటం పార్టీకే గర్వకారణం. 43 ఏళ్ల చరిత్రలో ఎంతోమంది నాయకులను పోగొట్టుకున్నాం. పరిటాల రవి, ఎర్రన్నాయుడు, లాల్ జాన్ బాషా, బాలయోగి, కోడెల శివప్రసాద్‌లాంటి గొప్ప నాయకులను కోల్పోయాం. త్యాగాలు, పోరాటాలు టీడీపీకి కొత్తకాదు. ఏంచేసినా రాష్ట్రం కోసం, ప్రజల అభివృద్ధి కోసమే పార్టీ కేడర్ నిలబడ్డారు. ఈ సారి మహానాడును కడపలో నిర్వహించబోతున్నాం. పేదలకు అండగా నిలవాలని ఎన్టీఆర్ ఎప్పుడూ అంటుండేవారు. ఆ ఆశయ సాధనలో భాగంగానే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశం ఆర్థికంగా బాగున్నవారు అట్టడుగున ఉన్నవారికి సహకారం అందించి పైకి తీసుకురావడం. కోటి సభ్యత్వాలు అనేది అసాధారణ రికార్డ్. పార్టీ సభ్యత్వం ద్వారా రూ.5 లక్షల ప్రమాద బీమా ద్వారా కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తున్నాం. కార్యకర్తలకు ఆవిర్భావ శుభాకాకంక్షలు తెలపడమే కాదు.. వారికి జన్మంతా రుణపడి ఉంటాను. పార్టీ కుటుంబ పెద్దగా అండగా ఉంటా. కార్యకర్తలే టీడీపీకి శ్రీరామరక్ష. తెలుగుదేశం బలోపేతం అవ్వడమంటే రాష్ట్రానికి మంచి జరగడమేనని చంద్రబాబు అన్నారు.









టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొని పార్టీ జెండా ఎగురవేశారు.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కేక్ కట్ చేసి కార్యకర్తకు తినిపించిచారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.

## 43 ఏళ్ళ టీడీపీ ఉజ్వల చరిత్ర - గుణపాఠాలు

అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం చేయడంలో టీడీపీ ప్రభుత్వాలు రికార్డు స్థాయి ప్రగతి సాధించాయి. ఐటి విప్లవం తెచ్చింది. తెలుగు వారిని విశ్వవ్యాప్తం చేసింది. మద్రాసీలుగా పిలవబడుతున్న తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. సంక్షోభాలకు కుంగిపోక అందులోనూ అవకాశాలను ఒడిసిపట్టుకొనే ఆత్మస్థైర్యం పెంచింది. కీ.శే నందమూరి తారకరామారావు, నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ లాంటి విశిష్ట నేతల నిలయం టీడీపీ. ప్రగతికి చిరునామా, పెదల పెన్నిధి చంద్రబాబు. భారీ కుంభకోణాలకు, హత్యా రాజకీయాలకు మారుపేరు వైసీపీ నేత. ప్రగతిలో, నాయకత్వ నాణ్యతలో టీడీపీ నేతకు.. ప్రతిపక్ష నేతకు ఉన్న తేడా నక్కకు నాగలోకానికి ఉన్నంత. అయినా టీడీపీ కంటిన్యూగా దీర్ఘకాలం అధికారంలో ఎందుకు ఉండలేకపోయిందో... 43వ ఆవిర్భావ మహోత్సవ సందర్భంగా విశ్లేషించుకోవడం అవసరం. 2004లో టీడీపీ ప్రభుత్వం కొనసాగి ఉంటే ఉమ్మడి ఏపీలో 294 నియోజకవర్గ కేంద్రాలన్నీ మినీ సైబరాబాద్‌లై నిరుద్యోగం రూపుమాసిపోయి ఉండేది. 2019లో నైనా టీడీపీ ప్రభుత్వం కొనసాగి వుంటే పోలవరం, నదుల అనుసంధానం పూర్తయి కరువు రహిత ఆంధ్రప్రదేశ్ ఏర్పడి వుండేది. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం జరిగి మరో సైబరాబాద్ అయి లక్షలాది ఉద్యోగాలు వచ్చి వుండేవి. ఇలా జరగకపోవడానికి కారణాలు ఏమిటి? అలాగే దక్షిణాది రాష్ట్రాలన్నింటి కన్నా ఏపీలో సహజవనరులు, మేధోవనరులు పుష్కలం. అయినా ఏపీ తలసరి ఆదాయం దక్షిణాది రాష్ట్రాలన్నింటి కన్నా ఎందుకు తక్కువగా వున్నది? గుజరాత్‌లో బీజేపీలా టీడీపీ ప్రభుత్వం దీర్ఘకాలం అధికారంలో లేకపోవడమే ఏపీ వెనకబాటుకు ప్రధాన కారణం.

***టీడీపీ దీర్ఘకాలం అధికారంలో వుండలేక పోవడానికి కారణాలు కొన్ని ఇవి:***

- సాధించిన విజయాల్ని క్షేత్రస్థాయిలో బ్రాండింగ్ చేయలేదు.
- టీడీపీ అధినేతపై జరిగిన దుష్ప్రచారాల్ని సకాలంలో పూర్తిగా తుడిచిపెట్టలేదు.
- వైసీపీ కుట్రల్ని సకాలంలో గుర్తించి ఎండగట్టే విధంగా మన పొలిటికల్ ఇంటిలిజెన్స్ పనిచేయలేదు.
- పార్టీపైన పార్టీలోని కొందరు అయాచితంగా చేసిన నెగిటివ్ ప్రచారాలు కూడా నష్టం చేశాయి.
- ఈ లోపాలు సరిచేసుకొని విజన్ 2047 విజయవంతానికి కూటమి ప్రభుత్వం దీర్ఘకాలం అధికారంలో కొనసాగాలి.
- ఇందుకు టీడీపీ ఉజ్వల చరిత్ర దారా వాహికంగా చైతన్యరథంలో ప్రచురింపబడుతుంది.
- అందరూ అద్యయనం చేసి లబ్ధి పొందుతారని ఆశిస్తున్నాం.

**– గురజాల మాల్యాద్రి**
**ఛైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**

చైతన్యరథం

# ఎత్తిన పసుపు జెండా దించని

# సైన్యమే మన బలం!



- కార్యకర్త గుర్తింపు కోసం ఇంటా, బయటా పోరాడతా
- పనిచేసే వారికే పదవులు.. మా విధానం
- పార్టీలో యువరక్తం నింపేందుకు సహకరించండి
- సంక్షేమ సారథి ఎన్టీఆర్... అభివృద్ధి ప్రదాత చంద్రన్న
- రికార్డులు సృష్టించాలన్నా, బద్దలు కొట్టాలన్నా టీడీపీకే సాధ్యం
- టీడీపీ ఆవిర్భావ సభలో జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్




అమరావతి (చైతన్యరథం): పసుపు జెండా మనకు ఎమోషన్.. 43 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో విజయాలు చూసాం, మరెన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నాం.. ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన పసుపు జెండా మాత్రం దించని కార్యకర్తలు మనకు మాత్రమే సొంతమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం జరిగిన సభలో లోకేష్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం, మొదటి గెలుపు ఒక చరిత్ర. రాజకీయాల్లో రికార్డులు కొట్టాలన్నా, వాటిని తిరగరాయాలన్నా అది మనకే సాధ్యం. మూడు అక్షరాలు తెలుగు వారి ఆత్మగౌరవం కోసం తొడకొట్టాయి. ఆ మూడు అక్షరాలే తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారాయి. అవి మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం... ఆ ప్రభంజనం పేరే ఎన్టీఆర్ అని మంత్రి లోకేష్ అన్నారు.

### కరుడుగట్టిన పసుపు సైన్యమే మన బలం

విశ్వ విఖ్యాత నటసార్వభౌమ,స్వర్గీయ నందమూరి తారకరామారావు 43 ఏళ్ల క్రితం తెలుగుదేశం పార్టీకి పునాది వేసారు. ఆ ముహూర్తబలం గొప్పది.. పునాది గట్టిది. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగువాడి సత్తా ఏంటో ఢిల్లీకి తెలిసేలా చేసిన దమ్మున్న నాయకుడు అన్న ఎన్టీఆర్. 43 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నోసవాళ్లను ఎదుర్కొన్నాం. ప్రత్యర్థులు మీద పడుతున్నా మీసం మెలేసి తొడకొట్టిన అంజిరెడ్డి తాత లాంటి కార్యకర్తలు మన ధైర్యం.మెడ మీద కత్తి పెట్టి వాళ్ల నాయకుడి పేరు చెప్పమంటే జై టీడీపీ, జై చంద్రబాబుఅంటూ ప్రాణాలొదిలిన చంద్రయ్య లాంటి కరుడుగట్టిన కార్యకర్తలు మన పౌరుషం. ప్రత్యర్థులు కత్తులతో దాడి చేసి రక్తమోడుతున్నా పోలింగ్ బూత్ నుంచి కదలని మంజుల లాంటి కార్యకర్తలు మన దమ్ము. 43 ఏళ్లుగా పార్టీకి, పసుపు జెండాకు కాపలా కాస్తున్న పసుపు సైన్యానికి నా పాదాభివందనం అని మంత్రి లోకేష్ అన్నారు.

### తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిన ఎన్టీఆర్

సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటివరకూ ఎన్ని కష్టాలు ఎదురైనా అదే స్ఫూర్తితో పనిచేస్తున్నాం. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్-దేశానికి అభివృద్ధిని పరిచయం చేసింది మన పేదల పెన్నిధి చంద్రన్న. తెలుగువారి ఆత్మగౌరవం ఢిల్లీకి తెలిసేలాచేసింది అన్న ఎన్టీఆర్-తెలుగువారిని ప్రపంచపటంలో పెట్టింది చంద్రన్న. రూ. 2లకే కిలో బియ్యం,నిరుపేదలకు పక్కా ఇళ్లు, గురుకుల పాఠశాలలు, మహిళలకు ఆస్తిహక్కు, వృద్ధాప్య పింఛను లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశానికి పరిచయం చేసింది టీడీపీ. చదువుకున్న యువతకు సీట్లు ఇచ్చింది టీడీపీ. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసింది టీడీపీ.బీసీలకు ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యం ఇచ్చింది టీడీపీ.కులవివక్ష లేకుండా చేసింది టీడీపీ అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### మనకు గల్లీ తెలుసు... ఢిల్లీ తెలుసు

మనకి గల్లీ పాలిటిక్స్ తెలుసు - ఢిల్లీ పాలిటిక్స్ తెలుసు. జాతీయ రాజకీయాల్లోనూ సైకిల్ ముద్ర ఉంది. కేంద్ర ప్రభుత్వాలను శాసించే అవకాశం వచ్చినా ఎప్పుడూ స్వార్థానికి వాడుకోలేదు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం అని చెప్పిన ఏకైక పార్టీ టీడీపీ. అబ్దుల్ కలాంని రాష్ట్రపతి చేయడంలో మన కృషి ఉంది. జీఎంసీ బాలయోగిని లోక్‌సభకు మొదటి దళిత స్పీకర్ చేసింది మనమే. అంబేద్కర్‌కి భారతరత్న రావడంలో కీలకపాత్ర పోషించాం. హైవేల నిర్మాణం, విద్యుత్, టెలికం, ఐటీ రంగాలు, డిజిటల్ పేమెంట్స్ ఇలా అనేక సంస్కరణలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాం. తెలుగుదేశం జెండా పీకేస్తాం అని ఎంతో మంది వచ్చారు. అలాంటి వారు అడ్రెస్ లేకుండా పోయారని మంత్రి లోకేష్ గుర్తుచేశారు.

### అరాచకానికి ఎదురొడ్డాం... ప్యాలెస్‌లు బద్దలుగొట్టాం

2019 వరకూ మనం చూసిన రాజకీయం వేరు, 2019 నుండి 2024 వరకూ మనం చూసిన రాజకీయం వేరు.అయిదేళ్ల పాటు గతంలో ఎన్నడూ చూడని అరాచక పాలనను మనం ఎదుర్కొన్నాం. మన దేవాలయంపై దాడి చేస్తే వెన్నుచూపకుండా ఎదురునిలబడ్డాం. మన అధినేత ఇంటికి తాళ్లు కడితే తాళ్లు తెంచుకొని పోరాడాం. క్లైమోర్ మైన్లకే భయపడని బ్లడ్ మనది. కామిడీ పీసులకు భయపడతామా? నలుగురు ఎమ్మెల్యేలను లాక్కొని ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తాం అన్నవారికి ప్రతిపక్ష హోదా లేకుండా ఇంటికి పంపాం. ప్యాలెస్‌లు బద్దలు కొట్టాం. 2024 ఎన్నికల్లో మన స్ట్రయిక్ రేట్ 94 శాతం. 58 శాతం ఓట్ షేర్. 8 ఉమ్మడి జిల్లాలు క్లీన్ స్వీప్ చేశాం. మొన్న జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 65 శాతం ఓట్ షేర్ సాధించాం. ప్రజలు ప్రజా ప్రభుత్వం కావాలని కోరుకున్నారు. వారి ఆకాంక్ష మేరకే ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని మంత్రి లోకేష్ అన్నారు.

### పేదరికం లేని సమాజమే టీడీపీ లక్ష్యం

పేదరికం లేని సమాజమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం. రూ. 200 పెన్షన్‌ను రూ. 2 వేలు చేసింది మనమే.ఇప్పుడు రూ. 4వేల పెన్షన్ ఇస్తున్నదీ మనమే. దివ్యాంగులకు రూ. 6వేలు, పూర్తిగా మంచానికి పరిమితం అయిన వారికి రూ. 15వేలు ఇస్తున్నాం. దేశంలో అత్యధిక పెన్షన్ ఇస్తోంది మనమే. దీపం పథకం కింద ఉచితంగా సుమారుగా కోటి సిలిండర్లు అందజేశాం. 16,347పోస్టులతో త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం.అధికారంలోకి వచ్చిన 9నెలల్లోనే మ్యానిఫెస్టోలో ఇచ్చిన 177హామీల్లో పూర్తి స్థాయిలో అమలు చేసినవి 55, పాక్షికంగా అమలు చేసినవి 49.. అంటే దాదాపు సగానికి పైగా హామీలు అమలయ్యాయి. మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకారులకు రూ. 20 వేలు ఆర్థిక సాయం చేస్తాం. త్వరలోనే పీ 4 కార్యక్రమం కూడా ప్రారంభం కాబోతుందని మంత్రి లోకేష్ చెప్పారు.

### కార్యకర్తలకు తగిన గుర్తింపునిస్తాం

తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత. ఈ మాట నేను ఊరికే అనడం లేదు. దేశంలో కార్యకర్తలకు గౌరవం ఇచ్చే ఒకే ఒక్క పార్టీ టీడీపీ. మంచి చేస్తే మెచ్చుకుంటారు. తప్పు చేస్తే తాట తీస్తారు. కోటి సభ్యత్వాలు అనేది ఒక ప్రాంతీయ పార్టీకి అసాధ్యమైన రికార్డు. దాన్ని మనం సాధించాం. కేవలం 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు నమోదు చేశాం. ఏపీలో... 1 కోటి 53 వేల 551 సభ్యత్వాలు, తెలంగాణాలో... 1,78,041 సభ్యత్వాలు.. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు మొత్తం... 1 కోటి 2 లక్షల 35 వేల 857 సభ్యత్వాలు నమోదయ్యాయి. ప్రమాద బీమా రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచాం. కార్యకర్తల సంక్షేమం కోసం ఇప్పటివరకు సుమారు రూ. 140 కోట్లు ఖర్చు చేసింది టీడీపీ. కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తాం. 2004లో ఫ్యాక్షన్ గొడవల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లలను చదివించి ఉద్యోగాలకు వచ్చేవరకు నిలబడింది చంద్రబాబు. పాదయాత్రలో ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలను కలిశా. ప్రస్తుతం వారు వివిధ కంపెనీల్లో ఉన్నతస్థాయికి చేరారు. దేశ చరిత్రలో ఏ పార్టీలో అది జరగలేదు. అలాంటి నాయకుడు అధ్యక్షుడిగా ఉండటం మన అదృష్టమని మంత్రి లోకేష్ అన్నారు.

### పనిచేసే వారికి ప్రమోషన్ ఇస్తా

కార్యకర్తల కోసం నేను బయట ఎంత పోరాడతానో పార్టీలో కూడా అంతే పోరాడతాను. నా లక్ష్యం ఒక్కటే పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు, నాయకులను గుర్తించడమే. గ్రామ స్థాయి నాయకుడు రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదగాలి అనేది నా కోరిక. పార్టీ ముందు ఒక ప్రతిపాదన ఉంచాను. రెండు టర్మ్‌లు ఒక పదవి చేసిన తరువాత పైకి అయినా వెళ్ళాలి లేదా ఒక టర్మ్ గ్యాప్ అయినా తీసుకోవాలి. ఇది జరిగితే పార్టీలో కదలిక వస్తుంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా 4వ సారి పనిచేస్తున్నా. పార్టీలో ప్రక్షాళన నాతోనే మొదలు పెట్టండి. యువకులకు రాజకీయాల్లోకి రావాలనే కోరిక వస్తుంది. నా స్టయిల్ ఒక్కటే... సీనియర్లను గౌరవిస్తా ... పనిచేసే జూనియర్లకు ప్రమోషన్ ఇస్తా.పార్టీ మరో నలభై ఏళ్లు బతకాలి అంటే కొత్త రక్తం ఎక్కించాలి. దానికి అందరి సహకారం కావాలి.పనిచేసినవారికే పదవిఅనేది నా విధానం. నాయకుల చుట్టూ కాదు ప్రజల చుట్టూ తిరిగే వారికే పదవులు ఇస్తాం. పార్టీలో పూర్తి స్థాయి ప్రక్షాళన చేస్తాం. త్వరలోనే అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తున్నామని మంత్రి లోకేష్ వెల్లడించారు.

### రెడ్‌బుక్ పేరు చెబితే కొందరికి గుండెపోటు

ఇక ఎక్కడికి వెళ్లినా అందరూ రెడ్ బుక్, రెడ్ బుక్ అంటున్నారు. రెడ్ బుక్ గురించి నేను మాట్లాడాల్సిన అవసరం లేదు. రెడ్ బుక్ పేరు చెప్పగానే కొంతమందికి గుండెపోటు వస్తోంది. కొంతమంది బాత్ రూంలో జారిపడి చేతులు విరగ్గొట్టుకుంటున్నారు. అర్థం అయ్యిందా రాజా. అధికారంలో ఉన్నాం అని గర్వం వద్దు, ఇగో వద్దు. అందరం కలిసి ప్రజల కోసం పనిచేద్దాం. ప్రజల ఆశీస్సులు ఉంటేనే మనం ఉంటామన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి, ప్రజల మనసు గెలిచేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు నిరంతరం శ్రమించాలని యువనేత నారా లోకేష్ పిలుపు ఇచ్చారు.



## ప్రగతి, ప్రజాసంక్షేమం కోసం ఉద్భవించిన పార్టీ తెలుగుదేశం

**- ఎక్స్‌లో మంత్రి లోకేష్**

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. తెలుగుదేశం ఆవిర్భావం ఒక సంచలనం. ప్రగతి - ప్రజాసంక్షేమం కోసం ఉద్భవించిన పార్టీ తెలుగుదేశం. పేదవారి ఆకలి తీర్చేందుకు స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అని నినదించారు.వెనుకబడిన,బడుగు బలహీనవర్గాలను సామాజికంగా, ఆర్థికంగా,రాజకీయంగా ఆదుకొని అక్కున చేర్చుకున్న పార్టీ తెలుగుదేశం.నేడు స్వర్ణాంధ్ర సాకారానికి కృషిచేస్తున్న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నానని మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు.

# పేదల పక్షపాతి ఎన్టీఆర్

- బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారు
- ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజమే సీఎం చంద్రబాబు లక్ష్యం
- ప్రజాసేవే పరమావధిగా పనిచేస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్
- మహిళలు తమ శక్తిని తెలుసుకుంటే అన్ని రంగాల్లో రాణిస్తారు
- 4వ రోజు కుప్పం పర్యటనలో నారా భువనేశ్వరి





కుప్పం (చైతన్యరథం): దివంగత ఎన్టీఆర్ పేదల పక్షపాతి అని ఆయన స్ఫూర్తితో పేదరికం లేని సమాజం కోసం సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని నారా భువనేశ్వరి అన్నారు. సామాజిక న్యాయం కోసం ఎన్టీఆర్ ఎనలేని కృషి చేశారని, ఆయన అడుగుజాడల్లో సీఎం చంద్రబాబు పయనిస్తున్నారని అన్నారు. 4వ రోజు కుప్పం పర్యటనలో భాగంగా శనివారం పలు కార్యక్రమాల్లో భువనేశ్వరి పాల్గొన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కుప్పంలో కార్యకర్తల సమక్షంలో జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.

## సామాజిక న్యాయం టీడీపీతోనే సాధ్యం

బడుగు,బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసమే ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారు. కేవలం 9 నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతితో పాటు మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. ఆయన ఆశయాలకు అనుగుణంగానే సీఎం చంద్రబాబు పార్టీని ముందుకు తీసుకువెళ్తున్నారు. పేదలందరికీ సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటున్నారని భువనేశ్వరి అన్నారు.

## కార్యకర్తలే టీడీపీ బలం

ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా పార్టీని అంటిపెట్టు కుని, చంద్రబాబుకి తోడుగా నిలిచింది కార్యకర్తలే. కష్టాల్లో ఉన్నప్పుడు మాకు మనోధైర్యాన్ని ఇచ్చిందీ కార్యకర్తలే. గత ఐదేళ్ళలో ఎందరో కార్యకర్తలు పార్టీ కోసం తమ జీవితాలను త్యాగం చేశారు. కొందరు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడారు. జై తెలుగుదేశం అంటూ ప్రాణాలువిడిచారు.కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటాం. వారికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అండగా నిలబడతామని భువనేశ్వరి భరోసా ఇచ్చారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే పేదల ముఖాల్లో చిరునవ్వు

ఎన్టీఆర్ ట్రస్ట్ స్థాపించి 28 సంవత్సరాలయింది. ఎన్టీఆర్ స్ఫూర్తితో, చంద్రబాబు ఆలోచనలు, సహకారంతో ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ట్రస్ట్ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి ఇప్పటి వరకూ 7,531 మందికి శిక్షణ అందించాం. వారిలో 2,500 మందికి ఉద్యోగాలు కూడా వచ్చాయని భువనేశ్వరి తెలిపారు.

## ట్రస్ట్ ద్వారా సేవల విస్తరణ

ట్రస్ట్ ద్వారా సంజీవని ఆరోగ్య క్లినిక్‌లు నడుపుతున్నాం. ఈ క్లినిక్స్ వల్ల లక్షా 60 వేల 290 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించాం. ఇందుకోసం రూ. 4 కోట్ల 2 లక్షల 50 వేలు ఖర్చు చేశాం. ట్రస్ట్ ద్వారా 14 వేల 56 హెల్త్ క్యాంప్స్ కూడా నిర్వహించాం. వీటి ద్వారా 20 లక్షలమందికి ప్రయోజనం కలిగింది. ఇందుకోసం రూ. 22.43 కోట్లు ఖర్చుయింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో గండిపేటలో స్కూల్, మహిళల డిగ్రీ కాలేజ్ నిర్వహిస్తున్నాము. అందులో వచ్చిన లాభాలతో చల్లపల్లిలో స్కూలు నిర్వహిస్తున్నాం. విపత్తుల సమయంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు సేవలు అందించాం. ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చాం. కేరళలో వరదలు, హుద్ హుద్, తిత్లీ తుఫాన్, కర్నూలు వరదలు, విజయవాడ వరదల సమయంలో బాధితులకు ఎన్టీఆర్ ట్రస్ట్ అండగా నిలిచిందని భువనేశ్వరి వివరించారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మహిళలకు శిక్షణ

కుప్పంలో 150 మంది మహిళలకు టైలరింగ్, జ్యూట్ బ్యాగ్‌ల తయారీ, సిల్క్ దారంతో గాజుల తయారీ, చికెన్ కారీ ఎంబ్రాయిడరీలో శిక్షణ ఇచ్చాము. త్వరలో బ్యూటీషియన్ కోర్సులు, మగ్గం వర్క్‌లో ట్రైనింగ్ ఇస్తాము. మహిళలు వారు ఉపాధి పొందడమే కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదిగి పలువురికి ఉపాధి కల్పించాలని నారా భువనేశ్వరి అన్నారు. అంతకుముందు కుప్పంలో సీఎం చంద్రబాబు తెచ్చిన షాహీ గార్మెంట్స్‌ను నారా భువనేశ్వరి సందర్శించారు.



















తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి శనివారం కుప్పం బీటీ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. అంతకుముందు వాలంటీర్లతో కలిసి కేక్ కట్ చేశారు.

# టీడీపీ మాకు కన్నతల్లి లాంటిది

- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు భావోద్వేగం
- ఢిల్లీలో టీడీపీపీ నేత లావు నివాసంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- హాజరైన పార్టీ ఎంపీలు, ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు

ఢిల్లీ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని.. కూటమి ప్రభుత్వ ఆలోచనలు ప్రజలకు వివరించాలని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పిలుపు ఇచ్చారు. టీడీపీ ఆవిర్భావ వేడుకలు శనివారం ఢిల్లీలో ఘనంగా జరిగాయి. టీడీపీపీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు నివాసంలో జరిగిన ఈ వేడుకలకు పార్టీ ఎంపీలు హాజరయ్యారు. పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ఎలాంటి కష్టాలు వచ్చినా టీడీపీ ఎదుర్కొని నిలబడిందన్నారు. నేడు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. చంద్రబాబు నాయకత్వంలో కలసికట్టుగా ముందుకెళ్తున్నాం. బడుగు, బలహీన వర్గాలను ఆదుకుంటున్న పార్టీ టీడీపీ. ఈ పార్టీ మాకు కన్న తల్లి వంటిది. తెలుగు వాళ్లు ఎక్కడున్నా పార్టీ అక్కున చేర్చుకుంటుందన్నారు.

బడుగు, బలహీన వర్గాలకు సీఎం చంద్రబాబు టీడీపీలో సముచిత స్థానం కల్పించారని ఉద్ఘాటించారు. చరిత్రలో నిలిచిపోయేలా కోటి మంది సభ్యత్వాలతో టీడీపీ నడుస్తున్నది అంటే దానికి కారణం యువనేత లోకేష్ అని తెలిపారు. దేశ చరిత్రలో ఎన్నో పార్టీ వచ్చాయని.. పోయాయి కానీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పార్టీ టీడీపీ అని చెప్పారు.

రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం చంద్రబాబు ఆధ్వర్యంలో కృషి చేస్తామని ఉద్ఘాటించారు. టీడీపీ అడ్రస్‌ను సవాల్ చేసిన వ్యక్తులే ప్రస్తుతం చరిత్రలో అడ్రస్ లేకుండా పోయారని అన్నారు. తమ కుటుంబానికి రాజకీయంగా అవకాశాలు కల్పించింది టీడీపీ మాత్రమేనని స్పష్టంచేశారు. కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ రథసారథులని... వారి సంక్షేమం కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## జాతీయ రాజకీయాల్లో టీడీపీది కీలక పాత్ర: లావు

ఒక ప్రాంతీయ పార్టీగా ఎన్నో విజయాలు సాధించి..జాతీయ రాజకీయాల్లో టీడీపీ కీలక పాత్ర పోషించిందని టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. తెలుగువారికి జాతీయ స్థాయిలో తెలుగుదేశం పార్టీ గుర్తింపు తెచ్చిందని చెప్పారు. ఒక ప్రాంతీయ పార్టీ జాతీయ స్థాయిలో ప్రధాన ప్రతిపక్షంగా నిలిచిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు.

ఒక ప్రాంతీయ పార్టీలో కోటిమంది సభ్యత్వాలు తీసుకోవడం సామాన్యమైన విషయం కాదన్నారు. కార్యకర్తలకు కేవలం టీడీపీ పార్టీలో మాత్రమే గుర్తింపు లభిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరూ కలిసి కష్టపడి పనిచేయాలని సూచించారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని... దానికోసం కార్యకర్త స్థాయి నుంచి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని లావు శ్రీకృష్ణదేవరాయలు పిలుపు ఇచ్చారు.






## తెలుగుదేశం అంటే
# సామాజిక న్యాయం

- సంక్షేమ పథకాలకు ఆద్యం పోసిన పార్టీ
- చంద్రబాబు అడుగుజాడల్లోనే నడుస్తా
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్
- ప్రజానీకానికి ఆవిర్భావ శుభాకాంక్షలు

మంగళగిరి(చైతన్యరథం): తెలుగు తమ్ముళ్లుకు, పసుపు సైన్యానికి, రాష్ట్ర ప్రజానీ కానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. శనివారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. రాజకీయ అనిశ్చితి, రైతులను, కార్మికులను దృష్టిలో పెటుకుని అన్ని వర్గాలకు రాజకీయ చైతన్యం కల్పించాలని టీడీపీని 1982 మార్చి 29న ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎన్టీఆర్ పార్టీని స్థాపించారు. ప్రజలే దేవుళ్లు సమాజమే దేవాలయం అనే నినాదంతో తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు పుట్టిన పార్టీ. కేవలం రాజకీయ పార్టీగానే కాదు.. అనేక సంక్షేమ పథకాలకు ఆద్యం పోసిన పార్టీ. సామాజిక న్యాయం అంటే గుర్తొచ్చేది తెలుగుదేశం పార్టీ. ఎన్టీఆర్ బాటలో ఆయన ఆశయాలను సాధిం చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేష్ ముందుకు సాగుతున్నారు. వెనుకబడిన వర్గాలకు ముఖ్యంగా మహిళలకు తెలుగుదేశం పార్టీ పెద్ద పీట వేసింది. నా ప్రాణం ఉన్నంతవరకు ఎన్టీఆర్ ఆశయ సాధనకు, చంద్రబాబు అడుగుజాడలోనే పయని స్తానని స్పష్టం చేశారు. ప్రతీ కార్యకర్త సీఎం చంద్రబాబు, యువనేత లోకేష్‌కు తోడుగా ఉండాలని పిలుపునిచ్చారు.

# కిడ్నీలు పాడయ్యాయి.. ఆదుకోండి

## ప్రజావినతుల్లో బాధితుడి వినతిపత్రం - అర్జీలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావు

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అర్జీలు స్వీకరించారు. పలువురు పార్టీ పదవులను ఆశించి అర్జీలు ఇవ్వగా మరికొందరు వివిధ సమస్యలపై అర్జీలు ఇచ్చారు.

– తన కిడ్నీలు పాడయ్యాయని ఆరోగ్య పరిస్థితి బాగోలేదని.. తాను చిన్నప్పటి నుంచి పార్టీ కోసం కష్టపడి పనిచేశానని సాయమందించి ఆదుకోవాలని అనంతపురం జిల్లా వజ్రకరూరు వెంకటాయపల్లికి చెందిన బొమ్మినేని భాస్కర్ వేడుకున్నారు.

– నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం మునిమడుగు గ్రామంలో అభివృద్ధి పనుల్లో భాగంగా గతంలో తాము చేసిన బిల్లులు నేటికీ రాక ఇబ్బంది పడుతున్నానని.. బిల్లు లు ఇప్పించాలని చిట్టెపు ఈశ్వర్‌రెడ్డి అభ్యర్థించాడు.

– తన తాత రాసి ఇచ్చిన భూమిని



అధికారులు, కబ్జాదారులు కుమ్మక్కై హద్దులు చూపకుండా ఇబ్బంది పెడుతు న్నారని నెల్లూరుకు చెందిన సాంబాయ పాళెం పద్మావతి  ఫిర్యాదు చేసింది. ఎన్ని సార్లు సర్వే కోసం చలానా కట్టినా పట్టించుకోవడం లేదని.. దయచేసి తన భూమికి హద్దులు చూపేలా ఆదేశించాలని కోరారు.

– వీటితో పాటు పలువురు ఉద్యోగాల కోసం అభ్యర్థించగా మరికొందరు పింఛన్ లు, సీఎంఆర్‌ఎఫ్ కోసం అర్జీలు ఇచ్చారు. మరికొందరు తమ కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని వేడుకున్నారు.





# టీడీపీతోనే సంక్షేమానికి నాంది

- దేశానికే ఆదర్శంగా ఎన్టీఆర్ సంక్షేమ పథకాలు
- ఆయన స్ఫూర్తితో సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లుగా చంద్రబాబు పాలన
- యువనేత లోకేష్ యువగళం పాదయాత్రతోనే కూటమికి అధికారం
- టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లో అధికారంలోకి తీసుకువచ్చిన స్వర్గీయ నందమూరి తారక రామారావు దేశానికే ఆదర్శనీయులు అని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కొనియాడారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులోని గాంధీ బొమ్మల సెంటరులో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి రామానాయుడు ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీ జెండాను  ఆవిష్కరించారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు, సిబ్బందికి పండ్లు, రొట్టెలు, పాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతికి పెద్ద పండుగలైన సంక్రాంతి, క్రిస్టమస్, రంజాన్ స్థాయిలో తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవ పండుగ వేడుకలు రాష్ట్రంతో పాటు తెలుగువారు ఉన్న ప్రతిచోట ఘనంగా జరుగుతున్నాయన్నారు. నాడు ఎన్టీఆర్ అమలు జరిపిన సంక్షేమ పథకాలు నేడు ప్రపంచమంతా ఆదర్శంగా నిలిచాయని, నిరుపేదలు ఆర్థికంగా ఎదిగి సమాజంలో గౌరవంగా జీవించే అవకాశం కలిగిందని అన్నారు. జాతీయస్థాయిలో కాంగ్రెసేతర పార్టీలను కూడగట్టి నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు ఏర్పాటుచేసి చైర్మన్‌గా వ్యవహరించిన అన్న ఎన్టీఆర్ దేశానికే ఆదర్శనీయులు అయ్యారని మంత్రి రామానాయుడు అన్నారు.

### సంక్షేమానికి ఆద్యుడు ఎన్టీఆర్

ఎన్టీఆర్‌ను ఆదర్శంగా తీసుకుని చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు, సంస్కరణలతో ప్రజాపాలన సాగిస్తున్నారన్నారు. చరిత్రలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిలిచిపోయేలా అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు, పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. రెండు రూపాయలు కిలో బియ్యం, వెనుకబడిన తరగతులకు రాజకీయ రిజర్వేషన్లు, పక్కాఇండ్లు, పింఛన్లు, దీపం పథకం, డ్వాక్రా సంఘాలు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, తదితర సంస్కరణలు అమలు చేసిన ఘనత టీడీపీదేనన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు విజన్ 2020 అంటే ఆ రోజు ప్రతిపక్ష నాయకులు హేళన చేశారని. ఆ విజన్ నేడు సాకారమై సైబరాబాద్ రూపంలో కళ్లముందు నిలిచిందన్నారు. పక్క రాష్ట్రాలకు వెళ్ళనవసరం లేకుండా లక్షలాది యువతీ, యువకులు సాఫ్ట్‌వేర్ రంగంలో లక్షలాది రూపాయల వేతనాలతో సైబరాబాద్‌లో రాణిస్తున్నారన్నారు. దేశం లో ఏ ప్రాంతీయ పార్టీకిలేని విధంగా కోటి సభ్యత్వాల నమోదుతో టీడీపీ రికార్డు సష్టించిందన్నారు. కార్యకర్త లకు బీమా పథకం వర్తింపచేస్తున్న ఏకైక పార్టీ టీడీపీ అన్నారు. యువనేత నారా లోకేష్ యువగళం పాద యాత్ర ద్వారానే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, రాష్ట్ర యువతీ యువకుల భవిష్యత్తు కోసం నిరంతరం ఆలోచనలు చేసే వ్యక్తి లోకేష్ అన్నారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో పేదలు,బడుగు,బలహీన, అట్టడుగు వర్గాల సంక్షేమ పథకాలకు నాంది పలికిన ప్రజాపార్టీ టీడీపీ అన్నారు. చంద్రబాబు ఆనాడు విజన్ 2020తో ప్రగతి సాధించారని, నేడు విజన్ 2047 లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని మంత్రి రామానాయుడు అన్నారు.

ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ సభ్యుడు అంగర రామ్మోహన్, హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.ఓ రవికుమార్, వైద్యాధికారులు, నాయకులు గండేటి వెంకటేశ్వర రావు, పెచ్చేట్టి బాబు, ఉన్నమట్ల కబర్ధి, కోడి విజయభాస్కర్, జక్కంపూడి కుమార్, కర్నేని రోజారమణి, కర్నేని గౌరునాయుడు, మామిడిశెట్టి పెద్దిరాజు, పాలవలస తులసీరావు, ధనాని సూర్యప్రకాష్, బందెల భాస్కరరావు, పాముల రజినీకుమార్, షేక్ శిలార్, సల్మాన్ భాజీ, మల్లంపల్లి పకీరుబాబు,వట్టం గణేష్, బోనం నాని, చినమిల్లి గణపతిరావు, అందే కోటివీరభద్రం, పీతల శ్రీనివాసు, హాస్పిటల్ సిబ్బంది, రోగులు వారి బంధువులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీకి బలం, బలగం కార్యకర్తలే

- హైటెక్ సిటీ, ఎయిర్ పోర్ట్, ఓఆర్ఆర్ ఆయన చలువే
- 2047 విజన్‌కు అమరావతి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తుంది
- తండ్రికి తగ్గ తనయుడు, తాతకు తగ్గ మనవడు లోకేష్
- అవమానాలు, సంక్షోభాలెన్నొచ్చినా పసుపుజెండా రెపరెపలు
- పేదరిక నిర్మూలన, ఆదాయం పెంపే లక్ష్యంగా పీ4 విధానం
- పార్టీ ఆవిర్భావ వేడుకల్లో వంగలపూడి అనిత




అమరావతి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీకి బలం, బలగం కార్యకర్తలేనని పొలిట్‌బ్యూరో సభ్యురాలు, హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. అవమానా లు, సంక్షోభాలెన్నొచ్చినా పసు పుజెండా రెపరెపలాడుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. మంగళగిరి టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో 43వ టీడీపీ ఆవిర్భావ వేడుకలకు పొలిట్‌బ్యూరో సభ్యురాలిగా అనిత హాజరయ్యారు. రాష్ట్ర ప్రజలకు 2047 నాటికి ఏం చేయాలి..వచ్చే ఐదేళ్లలో రాష్ట్రాభివృద్ధికి ప్రణాళికలు వేసుకుంటూ ప్రతిఒక్కరి భవిష్యత్ మార్చే దిశగా ముందుకువెళు తున్నారని కొనియాడారు. మనకు ఏం కావాలో ఆలోచిస్తూ ఏజ్ ఈజ్ జస్ట్ ఏ నంబర్ అంటూ నడిపిస్తున్న నాయకుడు అని చెప్పారు. "నేను కమ్యూ నిస్టునో.. సోషలిస్టునో.. క్యాపిటలిస్టునో కాను.. ప్రజల మేలు కోరే హ్యూమనిస్టును" అని ఆనాడు ఎన్టీఆర్ చెబితే..ఆ మాటలను తూచ తప్పకుండా పాటిస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళు తున్న చంద్రబాబు తనకు తండ్రి సమానులన్నారు. అమెరికాలోని ఇల్లినాయిస్ గవర్నర్ జిమ్ ఎడ్గార్ చంద్రబాబు దార్శనికతకు నిదర్శనంగా "నాయుడు దే"ని ప్రక టించిన విషయాన్ని హోంమంత్రి గుర్తుచేశారు.

## నాడు విజన్ అంటే నవ్వారు.. నేడు ఫలాలు కళ్లారా చూస్తున్నారు

ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్-2020 అన్నప్పుడు నవ్వారు.. ఇప్పుడు ఫలాలను కళ్లారా చూస్తున్నారు. హైటెక్ సిటీ, ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్ నిర్మా ణాలు సహా హైదరాబాద్ అభివృద్ధి విజనరీ లీడర్ బాబు చలువే. పేదరిక నిర్మూలన, తలసరి ఆదాయం పెంపు లక్ష్యంగా పీ4 విధానాన్ని ఉగాది సందర్భంగా ప్రారంభించ బోతున్నారు. స్వర్ణాంధ్ర విజన్-2047కు అమరావతి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలవడం ఖాయమని తెలిపారు. తరాలు మారినా చరిత్రలో అమరావతి పేరు వినగానే చంద్రబాబే గుర్తొచ్చేలా అభివృద్ధి చేసి చూపుతారని స్పష్టం చేశారు. 2020 విజన్ గురించి మాట్లాడుకునే సమయానికి తానొక సాధారణ స్టూడెంట్ అని..ఆకల తీరేసమయానికి మహిళా అధ్య క్షురాలిగా చంద్ర బాబు పక్కన కూర్చునే స్థాయికి ఎది గానన్నారు. అదే చంద్రబాబు దార్శనికతకు ఉదా హరణ. ప్రతి క్షణం ప్రజల కోసమే తపించే వ్యక్తి.. కసరత్తు చేసి ప్రణా ళికతో వెళ్లినా తన శాఖలపై సమీక్షలో చేర్చని అంశాలను సైతం ప్రశ్నించగల సూక్ష్మరం ధ్రాన్వేషి చంద్రబాబు అని కొనియాడారు.

## తండ్రికి తగ్గ తనయుడు లోకేష్

ఇటీవల ఒక ప్రాణంకాపాడేందుకు సొంతఖర్చుతో గ్రీన్ ఛానల్ ఏర్పాటుచేసి గుండె మార్పిడి చేయించిన నారా లోకేష్ తండ్రికి తగ్గ తనయుడు, తాతకు తగ్గ మనవడిగా నిరూపించుకున్నారు. తన రాజకీయ అను భవం 12ఏళ్లు అని..43ఏళ్ల టీడీపీప్రయాణంలో పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన నాయకులు, కార్యకర్తల కు పాదాభివందనం చేస్తున్నానన్నారు. తెలుగుదేశం పార్టీ కష్టనష్టాల్లో అండగా నిలిచేవారున్నంత కాలం పార్టీకి తిరుగులేదని స్పష్టంచేశారు. చంద్రబాబు జైలు కెళ్లినపుడు రోడ్లపైకి వచ్చి తెగువతో పోరాడిన పార్టీ శ్రేణుల రుణం తీర్చుకోలేదన్నారు. జై తెలుగుదేశం నినాదంవింటే నీతి,నిజాయితీపరుల గుండెలు ఉప్పొం గుతాయన్నారు.అవినీతిపరులు, అవి నీతిమయమైన పార్టీలకు ఆ నినాదం వింటే గుండెల్లో రైళ్లు పరిగెడ తాయని పేర్కొన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం ఆనాడు ఎన్టీఆర్ పెట్టిన పార్టీ తెలుగుదేశం.. రాజకీయ పార్టీలకు మానవత్వాన్ని అలవర్చిన నాయ కులు ఎన్టీఆర్, చంద్రబాబు, లోకేశ్ అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా తండ్రి స్థానంలో నిలబడి ప్రతి తెలుగువాడికి నేనున్నాను అని భరోసా ఇస్తున్న వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఎన్నో ఒడిదుడుకులు, విమర్శలు ఎదురైనా చిరునవ్వే సమాధానంగా పార్టీ, ప్రజలగురించి కార్యకర్తలు, నాయకుల గురించి ఆలో చించే ఏకైకనాయకుడు చంద్రబాబేనని స్పష్టంచేశారు.

# టీడీపీతో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, పార్టీ నేతలకు ఉప ముఖ్యమంత్రి పవన్ శుభాకాంక్షలు
- టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎక్స్‌లో పవన్ పోస్ట్



తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు, పార్టీ నేతలు, కార్యకర్తలకు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ 42 ఏళ్ల ప్రస్థానం పూర్తి చేసుకుని 43వ సంవత్సరంలోకి అడుగు పెట్టడం ఆనందంగా ఉందన్నారు. టీడీపీ ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్ట్ పెట్టారు. 1982 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా, ప్రజల గొంతుకగా తెలుగుదేశం వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 42 ఏళ్ల ప్రస్థానం పూర్తి చేసుకుని 43వ సంవత్సరంలోకి అడుగు పెట్టడం ఆనందంగా ఉంది. నాటి నుంచి నేటి వరకు ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. జాతీయ రాజకీయాల్లో కీలక శక్తిగా ఎదిగి, ప్రజల పక్షాన నిలిచింది. 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌కు, నాయకులకు, కార్యకర్తలకు శు భాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత నిబద్ధతతో ప్రజల పక్షాన నిలబడాలని ఆకాంక్షిస్తున్నానంటూ పవన్ ట్వీట్ చేశారు.

# తెలుగుజాతి ఆత్మగౌరవం తెలుగుదేశం

- ఎన్టీఆర్ విప్లవాత్మక మార్పులకు నాంది పలికారు
- 43 ఏళ్లుగా పార్టీ మనుగడ కార్యకర్తల త్యాగమే
- వారికి ఏ కష్టమొచ్చినా చంద్రబాబు, లోకేష్ అండ
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



కొండపి(చైతన్యరథం): తెలుగువారి ఆత్మ గౌరవం, అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది, పార్టీ స్థాపనతో అన్న ఎన్టీఆర్ సమాజంలో విప్లవాత్మక మార్పు లకు నాంది పలికారని సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా శనివారం ప్రకాశం జిల్లా తూర్పునాయుడుపాలెంలో ఏపీ మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యతో కలిసి మంత్రి టీడీపీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పొన్నలూరు, మర్రిపూడిలో టీడీపీ జెండా ఆవిష్కరించి కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం టీడీపీ ఆవిర్భవిం చింది. పార్టీ స్థాపనతో అన్న ఎన్టీఆర్ సమాజంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారు. దేశంలో మొదటిసారి పేదవారి సంక్షేమం గురించి ఆలోచించిన మానవతా వాది ఎన్టీఆర్. మధ్యాహ్న భోజన పథకం, 2 రూపాయలకే కిలోబియ్యం పథకం, సింగిల్ విండో విధానం, ఆస్తిలో మహిళలకు సమాన హక్కు, పేదలకు పక్కా ఇళ్లు, వృద్ధాప్య పింఛన్లు, జనతా వస్త్రాల పంపిణీ, పటేల్-పట్వారీ వ్యవస్థ రద్దు, పద్మావతి విశ్వవిద్యాలయం, మహిళల కోసం విద్యాసంస్థలు, విద్య, ఉద్యోగాల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ఆ మహనీయుడు పెట్టిన పార్టీ 43 ఏళ్ల నుంచి ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొని పార్టీ నిలబడిందంటే అది కార్యకర్తల త్యాగఫలమే. కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా చంద్రబాబు, లోకేష్ అండగా నిలుస్తున్నారు. తెలుగువారు ఎక్కడున్నా నెంబర్ 1గా ఉండాలన్నదే చంద్రబాబు, టీడీపీ సిద్ధాంతం. దళితులను రాష్ట్రపతి, లోక్‌సభ స్పీకర్ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది. రాష్ట్రంలో పేదరికాన్ని అంతం చేసేందుకు ఉగాది నాడు పీ4 పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభిస్తారని తెలిపారు.

# ప్రజల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం

- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు
- పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

అమరావతి(చైతన్యరథం): ఐదేళ్ల అరాచకత్వం నుంచి రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగించడంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల త్యాగాలు మరువలేనివని వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం ఏర్పాటు అవడం కోసం శక్తివంచన లేకుండా కృషి చేసిన టీడీపీ శ్రేణులందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 43 ఏళ్ల నుంచి తెలుగు ప్రజల అభివృద్ధి, ఆత్మగౌరవం కోసం నిర్విరామంగా కృషి చేస్తున్న పార్టీ తెలుగుదేశం అని, పార్టీ అభివృద్ధిలో, ప్రజల కోసం పార్టీ చేసిన పోరాటాల్లో కార్యకర్తలదే కీలక పాత్ర కొనియాడారు.

అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో, దార్శనికుడు చంద్రబాబు నాయకత్వంలో తెలుగు ప్రజల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పాటుపడుతుందని తెలిపారు.



# తలసరి ఆదాయం, జీడీపీలో ముందంజలో నిలపాలి

- స్వర్ణాంధ్రకు వినూత్న ఆలోచనలతో రావాలి
- 15 శాతం సుస్థిర వార్షిక వృద్ధికి కృషిచేయాలి
- పర్యాటక కేంద్రాలకు ప్రాచుర్యం కల్పించాలి
- కొండపల్లి ఖిల్లాపై డీఆర్‌సీ అభినందనీయం
- ఎన్టీఆర్ జిల్లా డీఆర్‌సీలో మంత్రి సత్యకుమార్




ఇబ్రహీంపట్నం/ఎన్టీఆర్ జిల్లా(చైతన్యరథం): ప్రజాప్రతినిధులు, ప్రజలు, అధికారు లు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో ఎన్టీఆర్ జిల్లాను తలసరి ఆదాయంలోనూ, స్థూల జిల్లా దేశీయోత్పత్తి (జీడీడీపీ)లో ముందుండేలా సమష్టిగా కృషిచేయాలని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. చారిత్రక ఔన్నత్యానికి చిహ్నమైన కొండపల్లి ఖిల్లాపై సరికొత్త చరిత్ర ఆవిష్కృతమైంది. గతంలో ఎన్నడూలేని విధంగా కొండపల్లి ఖిల్లాపై జిల్లా అభివృద్ధికి నాంది పతాక ఎగిరింది. పర్యాటక, ఆతిథ్య రంగాన్ని ప్రోత్సహించాలనే సంకల్పంతో స్వర్ణాంధ్ర 2047 దార్శనికతకు అనుగుణంగా వినూత్న ఆలోచనతో శనివారం ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి కోటలో జిల్లా మంత్రి సత్యకుమార్ అధ్యక్షతన ఎన్టీఆర్ జిల్లా రెండో డీఆర్‌సీ సమావేశం జరిగింది. గత నవంబర్ 30న తొలి డీఆర్‌సీ సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన, చర్చించిన 113 అంశాలపై తీసుకున్న చర్యలను ముందుంచారు. కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులు, మిరపకు కనీస మద్దతు ధర, తుమ్మలపాలెం ఎత్తిపోతలకు విద్యుత్ సరఫరా, పోలంపల్లి ప్రాజెక్టు మరమ్మతులు, ముక్త్యాల ఎత్తిపోతల పథకం, పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ఏపీఐఐసీ భూముల గుర్తింపు, పెనుగంచిప్రోలు ఎత్తిపోతలకు మరమ్మతులు, నందిగామ సీహెచ్‌సీ అప్‌గ్రేడేషన్.. ఇలా వ్యవసాయ, అనుబంధ రంగాలు, పారిశ్రామి క, సేవా రంగాలకు చెందిన వివిధ అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది. వ్యవసాయ, ఉద్యాన రైతులతో పాటు విజయవాడలోని వివిధ కాలనీల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కోతుల బెడద, వీధి కుక్కల సమస్యపైనా చర్చించారు.

### జిల్లాను మొదటిస్థానంలో నిలపాలి

సమావేశం అనంతరం సత్యకుమార్ మీడియాతో మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలకు అనుగుణంగా, పేదల జీవన ప్రమాణాలు పెంచాలనే సంకల్పంతో జిల్లాను అన్ని రంగాల్లోనూ పురోగతి దిశగా పయనించేలా చేసేందుకు వినూత్న ఆలోచనతో కొం డపల్లి ఖిల్లాపై జిల్లా సమీక్షా కమిటీ (డీఆర్‌సీ) సమావేశాన్ని నిర్వహించడం అభినంద నీయమన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో జిల్లాను తలసరి ఆదాయంలోనూ, స్థూల జిల్లా దేశీయోత్పత్తి (జీడీడీపీ)లో ముందుం డేలా సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. 2024-25 ఆర్థిక సంవ త్సరంలో ఎన్టీఆర్ జిల్లా తలసరి ఆదాయం రూ.3,53,150గా ఉందని, 2025-26లో తలసరి ఆదాయ లక్ష్యాన్ని రూ.4,17,412గా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. తలసరి ఆదాయంలో ఎన్టీఆర్ జిల్లా రాష్ట్రంలో మూడో స్థానంలో ఉందని.. ఈ విషయంలో ఆరోగ్యకర పోటీతత్వంతో జిల్లాను తొలి స్థానానికి తీసుకొచ్చేందుకు అధికారులు వినూత్న ఆలోచనలతో ముందుకురావాలని సూచించారు. ప్రతిశాఖలోనూ 15 శాతం సుస్థిర వార్షిక వృద్ధిని మించి పురోగతి సాధించేందుకు కృషిచేయాలని తెలిపారు. 2025-26లో వ్యవసాయ రంగ వృద్ధిలో పురోగతి లక్ష్యం 15.94 శాతం, పారిశ్రామిక వృద్ధి లక్ష్యం 18.57 శాతం, వాణిజ్యం, హెటళ్లు, రెస్టారెంట్లు రంగ వృద్ధి లక్ష్యం 22.22 శాతంగా ఉన్నట్లు వివరించారు.

### వివక్షకు తావులేకుండా సంక్షేమ పథకాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలను రాజ కీయ వివక్షకు తావులేకుండా చివరి లబ్ధిదారు వరకు చేరువ చేసేందుకు అధికారులు కృషిచేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పీ4 విధానాన్ని ఉగాది రోజున ఆవిష్కరిం చనుందని.. ప్రభుత్వ సహకారంతో పాటు ప్రజలు, ప్రైవేటు భాగస్వామ్యంతో జిల్లాను తద్వారా రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర దిశగా నడిపించడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావా లని పిలుపునిచ్చారు. జిల్లాలో అద్భుత పర్యాటక కేంద్రాలున్నాయని.. వీటికి ప్రాచుర్యం కల్పించేందుకు ప్రత్యేక ప్యాకేజీలతో టెంపుల్ టూరిజం సర్క్యూట్‌తో పాటు సమ్మిళిత టూరిజం ప్యాకేజీలకు రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ ఎంఎస్ఎంఈ పార్కుల అభివృద్ధికి, యువతలో నైపుణ్యాభివృద్ధికి చొరవచూపుతున్నట్లు తెలిపారు.

### పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు

జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ హెటళ్లు, ట్రావెల్ అసోసియేషన్లతో పాటు వివిధ భాగస్వామ్య పక్షాలతో పలు దఫాల్లో సమావేశాలు నిర్వహించి మూడురోజుల టెంపుల్ టూరిజం, నాలుగురోజుల టూరిజం ప్యాకేజీలకు రూపకల్పన చేయడం జరి గిందని.. ఇవి మరో వారం పదిరోజుల్లో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా ఆర్థిక వ్యవస్థలో సేవా రంగం వాటా 2024-25లో 67.19 శాతం ఉంటే 2025-26లో 67.29 శాతంగా పెట్టుకున్నామని వివరించారు. ఓ చిన్న ఆలోచన పెద్ద మార్పునకు దారితీస్తుందని.. కొండపల్లి ఖిల్లాను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయ నున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సీఎస్ఆర్ నిధులతో పనులు జరుగుతున్నాయని.. త్వరలోనే లేజర్ షో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పీఎం సూర్యఘర్ కింద ప్రతి నియోజకవర్గంలో 10 వేల కనెక్షన్లు లక్ష్యంగా ఉన్నట్లు వివరించారు. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు ప్రతి నియోజకవర్గంలో 50 నుంచి 100 ఎకరాల భూమిని గుర్తించే పనిలో ఉన్నట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధికి ఎంఎస్ఎంఈ పార్కులు గేమ్ ఛేంజర్‌గా మారనున్నాయని స్పష్టం చేశారు. జిల్లా సమగ్రాభివృద్ధికి బ్రాండింగ్ కల్పించేందుకు వివిధ వర్గాల మేధావుల నుంచి సూచనలు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

### రెండో సమావేశం విజయవంతం

సమావేశంలో జిల్లాలో టిడ్కో ఇళ్ల నిర్మాణం, విజయవాడ ఏపీఐఐసీ కాలనీకి తాగునీటి సరఫరా, ముఖ్యంగా ఉద్యాన పంటల రైతులను ఇబ్బందికి గురిచేస్తున్న కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం, పీఎం సూర్య ఘర్ కనెక్షన్ల లక్ష్యాలు, పేదలకు ఇళ్ల నిర్మాణం- అదనపు లబ్ధికి రాష్ట్ర ప్రభుత్వమిచ్చిన ఉత్తర్వులు, విజయవాడ రాజీగారితోట వద్ద సబ్‌వే ఏర్పాటు, గుణదల ఆర్‌వోబీ డీపీఆర్, కృష్ణలంక రిటైనింగ్ వాల్, పల్లె పండగ పనులు, పొలాల్లో ఇసుక మేటల తొలగింపు, బుడమేరు రెగ్యులేటర్ గేట్స్ పనుల ప్రారంభానికి సన్నద్ధత, వర్క్‌ఫ్రమ్ హెూం సర్వే తదితరాలపై చర్చించారు. మొదటి సమావేశం తరహాలోనే రెండో సమావేశం విజయవంతమైందని.. ఫలప్రదమైన చర్చ జరిగినట్లు మంత్రి తెలిపా రు. సమావేశంలో చర్చించిన అంశాలను పరిశీలించి తగిన కార్యాచరణతో చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. వేసవి కార్యాచరణలో భాగంగా చలివేంద్రాల ఏర్పాటు, ఉపాధి కార్మికులకు రోజుకు రూ.307 వేతనం, ఉదయం 5.30కు పనుల్లోకి వెళ్లి 10 గంటలకు పూర్తిచేసుకునేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. విజయ వాడలోని మూడు మేజర్ కెనాల్ బండ్స్ సుందరీకరణకు, పీపీపీ మోడల్‌లో ఆర్నమెంటల్ వంతెనల ఏర్పాటు తదితరాలపైనా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు బోండా ఉమామహేశ్వరరావు, తంగిరాల సౌమ్య, గద్దె రామ్మోహన్‌రావు, శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), కొలికపూడి శ్రీనివాసరావు, సీపీవో వై.శ్రీలత, జెడ్పీ సీఈవో కె.కన్నమనాయుడు, విజయవాడ ఆర్డీవో కె.చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి కీర్తి పతాక టీడీపీ



- ఆవిర్భవించిన తొమ్మిది నెలల్లోనే అధికారం ఒక రికార్డు
- పలు సంస్కరణలకు నాంది పలికిన పార్టీ
- ఆటుపోట్లు ఎదుర్కొని పార్టీని నిలబెట్టిన చంద్రబాబు
- పార్టీ ఆవిర్భావ వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర

అనకాపల్లి (చైతన్యరథం): దివంగత ఎన్టీఆర్ 43 సంవత్సరాల క్రితం చిన్న వేదికలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ నేడు మహా ప్రభంజనంలా మారి, తెలుగువారి కీర్తి పతాకగా నిలిచిందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సయిజ్ శాఖల మంత్రి, అనకా పల్లి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అనకాపల్లి టీడీపీ కార్యాలయంలో శనివారం టీడీపీ 43వ ఆవిర్భావవేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొ న్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం పార్టీఆవరణలో ఏర్పాటు చేసిన పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. నాది హ్యూమానిజం (మానవత్వం) అని ప్రకటించిన చరిత్ర ఎన్టీఆర్ సొంతం అన్నారు. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళు అని నినదించిన మహనీయుడు ఎన్టీఆర్. పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారం సొంతం చేసుకున్న ఘనత టీడీపీకి మాత్రమే సొంతం అని మంత్రి రవీంద్ర అన్నారు.

### పలు సంస్కరణలు

అధికారంలోకి రాగానే సంక్షేమానికి పునాది వేసి, రూ. 2కే కిలో బియ్యం, అందరికీ ఇల్లు, పలు విప్ల వాత్మక సంస్కరణలు తీసుకొచ్చారు. బలహీన వర్గాల కోసం, మహిళల కోసం తొలిసారి ఆలోచించారు. మహిళలకు ఆస్తి హక్కు, విద్యా హక్కు కల్పించారు పార్టీ కార్యకర్తలను నిర్మాణాత్మకంగా మార్చిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుంది. క్రమం తప్పకుండా పార్టీకి సంస్థాగత ఎన్నికలు టీడీపీలో మాత్రమే జరుగుతున్నాయి. ఆ నిర్ణయాలకు అనుగుణంగా పనులుచేసేలా అడుగులు వేస్తున్నాం. కార్యకర్తల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన ఘనత టీడీపీది. కోటి సభ్యత్వాలతో రికార్డు సృష్టించామని మంత్రి రవీంద్ర అన్నారు.

### పార్టీని నిలబెట్టిన చంద్రబాబు

తెలుగుదేశం పార్టీని విచ్ఛిన్నం చేసేందుకు ఎన్నో కుట్రలుచేసినా.. చంద్రబాబు పోరాడి పార్టీని నిలబెట్టా రు. విభజనతో రాష్ట్రం నష్టపోయినా.. రాష్ట్రాన్ని అభి వృద్ధి పథంలో నడిపించారు. కులం, మతం, ప్రాంతం పేరుతో గత పాలకులు ప్రజల్ని విడదీసేందుకు ప్రయ త్నించినా.. చంద్రబాబు ప్రజల్ని ఏకంచేశారు. ఫలితం గానే గతంలో ఎన్నడూలేని మెజారిటీ కూటమి పార్టీల కు అందించారు. రాష్ట్ర అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పెన్షన్ మొత్తాన్ని రూ.4000కు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. ఇళ్ళ స్థలాల పేరుతో జగన్ దోచుకుంటే మనం అభి వృద్ధి చేస్తున్నాం. భూభక్షణ చట్టంతో ప్రజల భూము ల్ని దోచుకోవడానికి జగన్ కుట్రలు చేస్తే... కూటమి ప్రభుత్వం దాన్ని రద్దుచేసి ప్రజల ఆస్తుల్ని కాపాడింది. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను నాడు జగన్ రెడ్డి నాశనం చేశాడు. కూటమిరాగానే మళ్లీ తెరిచాం. పేదరికంలేని రాష్ట్రం లక్ష్యంగా పీ 4 విధానానికి శ్రీకారం చుట్టాం. ప్రజలిచ్చిన ప్రతిపక్ష హెూదా ఇవ్వా లని.. డ్రామాలాడుతూ ప్రజలను జగన్‌రెడ్డి గాలికి వదిలేశారు. స్కాంలు బయటకు వస్తాయనే భయంతో అసెంబ్లీకి రాకుండా పారిపోయారు. నిన్నటి వరకు పార్టీలో ఉన్న విజయసాయిరెడ్డి మొత్తం కుంభకోణా లు బయటకు పెట్టాడు. ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు పార్లమెంట్ సాక్షిగా జగన్ దోపిడీని వివరించారు. తప్పు చేసి నేడు తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. నాడు బూతులు మాట్లాడి.. నేడు వణుకుతున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం నుండి కూడా ఒక పారిశ్రామిక వేత్తను తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. టీడీపీ ప్రజలకు అండగా ఉంటుంది.. తెలుగు వారి ఖ్యాతిని కాపాడుతుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

# గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు సాయమందించండి

- ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ ఛార్జీలు తగ్గించాలి
- ఇంధన యూనిట్లకు వేగంగా అనుమతులివ్వాలి
- ఏపీకి ఐదు లక్షల పీఎం కుసుమ్ పంపుసెట్లు
- కేంద్రాన్ని కోరిన మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి(చైతన్యరథం): రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు కేంద్రం సహాయం చేయాలని కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద యశో నాయక్‌కు మంత్రి గొట్టిపాటి రవికుమార్ విజ్ఞప్తి చేశారు. యశోనాయక్ అధ్యక్షతన వివిధ రాష్ట్రాలకు చెందిన ఇంధన శాఖ మంత్రులు లక్నోలో శనివారం సమావేశం అయ్యారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో డిస్కంలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో ఏపీ నుంచి విద్యుత్ మంత్రి గొట్టిపాటి డిస్కంలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం తీసుకుంటున్న చర్యలను వివరించారు. గత ప్రభుత్వ పాలనలో ఐదేళ్లలో ఏపీ విద్యుత్ రంగం సర్వనాశనమైందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ.50,000 కోట్ల అప్పుల భారం డిస్కంలపై పడినట్లు తెలిపారు. జగన్‌రెడ్డి డిస్కంలకు రావాల్సిన సబ్సిడీలను కూడా సకాలంలో చెల్లించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.11,352 కోట్లు డిస్కంలకు చెల్లించి వాటికి పునరుజ్జీవం పోసినట్లు చెప్పారు. అంతేకాకుండా ఈ ఏడాది ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కూడా రూ. 13,000 కోట్లకు పైగా విద్యుత్ రంగానికి కేటాయించామని తెలిపారు. డిస్కంలను అప్పుల ఊబిలో నుంచి బయటపడేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్న ట్లు వివరించారు. రాయలసీమ జిల్లాల్లో ఏర్పాటవుతున్న పునరుత్పాదక ఇంధన యూనిట్ల లో ఉత్పత్తి అయిన విద్యుత్‌ను ఉత్తరాంధ్ర వరకు వాడుకునేలా సరఫరా చేసేందుకు ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు, బ్యాటరీ స్టోరేజ్ విద్యుత్ ప్రాజెక్ట్ లకూ ఆర్థిక సహాయం చేయాలని కోరారు. అదేవిధంగా ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ ఛార్జీలను తగ్గించాలన్నారు. ఐఎస్‌టీఎస్ ఛార్జీల తగ్గింపుతో ట్రాన్స్‌కో బలోపేతం అవు తుందని తద్వారా రాష్ట్ర ఇంధన రంగానికి పూర్వవైభవం వస్తుందని తెలిపారు. అదే విధంగా ఇంధన సర్దుబాటు ఛార్జీల అమలు నిర్ణీత సమయంలో అమలయ్యే విధానాలతో పాటు పలు అంశాలకు సంబంధించి..ఏపీఈఆర్సీ చట్టాన్ని ప్రజలకు ఇబ్బందులు లేకుం డా సంస్కరించే చర్యలు చేపట్టాలని వివరించారు. దీనితో పాటు పునరుత్పాదక విద్యుత్ రంగానికి గేట్‌వేగా నిలవాలనుకుంటున్న రాష్ట్రంలో సోలార్, సీబీజీ వంటి పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్లకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలన్నారు. అన్నదాతకు ఇబ్బందులు తొలగించేందుకు పీఎం కుసుమ్ పథకంలో భాగంగా ఏపీకి ఐదు లక్షల వ్యవసాయ పంపుసెట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు రాష్ట్ర విద్యుత్ రంగానికి సంబంధించిన వివిధ అంశాలపైనా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ వినతులపై కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి యశోనాయక్ సానుకూలంగా స్పందించినట్లు గొట్టిపాటి తెలిపారు.

## రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలి

**- మంత్రి కందుల దుర్గేష్ ఉగాది శుభాకాంక్షలు**

అమరావతి(చైతన్యరథం): శ్రీవిశ్వావసు నామ నూతన తెలుగు సంవత్సరాది సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారికి ఉగాది పండుగ కొత్త సంవత్సరానికి నాంది పలికే రోజు అన్నారు. ఈ నూతన సంవత్సరం ప్రజలందరికీ గొప్ప ప్రారంభం కావాలని భగవంతున్ని ప్రార్థించానని తెలిపారు. ఈ సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో భగవంతుడు శ్రేయస్సును, అమితమైన సంతోషాన్ని, అష్టైశ్వర్యాలను, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకుంటున్నానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఆకాంక్షించారు.



## అందరూ సుఖసంతోషాలతో ఉండాలి

**- మంత్రి మండిపల్లి ఉగాది శుభాకాంక్షలు**

అమరావతి(చైతన్యరథం): శ్రీవిశ్వావసు నామ ఉగాది సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ నూతన తెలుగు సంవత్సరాదిని ఉత్సాహంగా జరుపుకోవాలని, భగవంతుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లతో అన్ని విధాల ముందుకు సాగుతుందని, తెలుగునాట నూతన సంవత్సర వేళ అందరికి శుభం కలగాలని మంత్రి మండిపల్లి ఆకాంక్షించారు.



# విశాఖను క్రీడాహబ్‌గా తీర్చిదిద్దుతాం

**- శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు వెల్లడి**
**- వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్‌తో కలిసి డీఎస్ఏ స్థలం, కేవీకేల సందర్శన**



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖను క్రీడా హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ (శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. భీమిలి నియోజకవర్గం కొమ్మాదిలో పారా స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్‌కు కేటాయించిన స్థలంతోపాటు క్రీడా వికాస కేంద్రాన్ని వీఎమ్ఆర్డీఏ ఛైర్మన్ ఎమ్.ప్రణవ్‌గోపాల్‌తో కలిసి శనివారం రవినాయుడు సందర్శించారు. తొలుత పారా స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్‌కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలానికి సంబంధించిన స్థితిగతులు, అభివృద్ధి చర్యలపై డిప్యూటీ కలెక్టర్ మాధవితో సమీక్షించారు. సీఎం చంద్రబాబునాయుడు చొరవతో విశాఖలో పారా స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం రూ.200 కోట్లతో చర్యలు చేపట్టనుందన్నారు. దీనికి సంబంధించి కేంద్రం నుంచి కమిటీ వచ్చి స్థల పరిశీలన చేసిన విషయం విదితమేనన్నారు. ఈ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుపై సీఎం ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, ఆయన ఆదేశాల మేరకు స్థలాన్ని పరిశీలించడంతోపాటు అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. దీనికి సంబంధించిన సమగ్ర సమాచారం, పక్కా ప్రణాళికలను కేంద్ర క్రీడలశాఖ మంత్రి మన్సుక్ మాండవీయ దృష్టిలో పెట్టి ట్రైనింగ్ సెంటర్‌ను త్వరితగతిన ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం శాప్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్సులోని క్రీడా వికాస కేంద్రాన్ని (కేవీకే) ఆయన సందర్శించారు. క్రీడావికాస కేంద్రంలోని బ్యాడ్మింటన్, జిమ్, వాలీబాల్, శిక్షణ తరగతి గదులు, క్రికెట్ స్టేడియాలను పరిశీలించి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అస్తవ్యస్థంగా ఉన్న క్రీడావికాస కేంద్రం నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా కేవీకే వద్ద నిరుపయోగంగా ఉన్న వాణిజ్య సముదాయాల విషయంలో తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తక్షణమే కేవీకే అభివృద్ధికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో చర్చించారు. అనంతరం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ క్రీడల నిర్వహణకు అనుగుణంగా ఉన్న డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ (డీఎస్ఏ) స్టేడియాన్ని త్వరలోనే ఖేలో ఇండియా నిధులతో అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. విశాఖ నుంచి గతంలో అనేకమంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించారన్నారు. దానికి అనుగుణంగా అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యుత్తమ క్రీడావసతులను విశాఖపట్నంలో నెలకోల్పేందుకు చర్యలు ప్రారంభించామన్నారు. కొమ్మాదిలో అత్యంత విలువైన, అనుకూలమైన డీఎస్ఏ స్టేడియం సంరక్షణకు, నిర్వహణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని వివరించారు. ఉగాది నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు పీ-4 విధానాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారని, పీ4 విధానం ద్వారా విశాఖలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తామని రవినాయుడు తెలిపారు.

## డీఎస్ఏ సిబ్బందితో సమీక్ష

విశాఖలో క్రీడల అభివృద్ధి, నిర్వహణ ఆశించిన స్థాయిలో లేదని, ఇంత అధ్వానంగా ఉంటుందని ఊహించలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో క్రీడలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయన్నారు. క్రీడలకు గ్రహణం పట్టిందని విమర్శించారు. విశాఖలో క్రీడల అభివృద్ధికి డీఎస్ఏ అధికారులు, సిబ్బంది, కోచ్‌లు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలన్నారు. క్రీడల అభివృద్ధికి సంబంధించి ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. అలాగే యుద్ధ ప్రాతిపదికన 200 మీటర్లు, 400 మీటర్ల ట్రాక్‌లు, వాకింగ్ ట్రాక్‌లు, హాకీ టర్ఫ్‌లు, ఫుట్‌బాల్ కోర్టుల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. డీఎస్ఏ స్టేడియంలో అకాడమీ స్థాపనకు కృషి చేయాలని, దానికి అనుగుణంగా ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. వీఎమ్ఆర్డీఏ సహకారంతో విశాఖలో క్రీడలను అభివృద్ధి చేయాలన్నారు. విశాఖలో పరిశ్రమలకు కొదవ లేదని, క్రీడల అభివృద్ధిలో పారిశ్రామికవేత్తలను, వ్యాపారవేత్తలను భాగస్వామ్యం చేసేందుకు సమష్టి కృషితో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీఓ జూన్ గాలియట్, శాప్ కోచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

చైతన్యరథం

# వాడవాడల పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


ఉండిలో మంతెన రామరాజు ఆధ్వర్యంలో


పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న బూరుగుపల్లి


పాడేరులో గిడ్డి ఈశ్వరీ, కిడారి శ్రావణ్


రాజమహేంద్రవరంలో గోరంట్ల


మార్కాపురంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం


శ్రీకాకుళంలో ఎన్టీఆర్‌కు పూలమాలు


సత్తెనపల్లిలో కన్నా లక్ష్మీనారాయణ


ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి


అవనిగడ్డ పార్టీ జెండా విష్కరణ


వెంకటగిరిలో ఎన్టీఆర్‌కు కురుగొండ్ల


ఒంగోలులో ఎన్టీఆర్‌కు నివాళి


యర్రగొండపాలెంలో ఆవిర్భావ వేడుక


నెల్లూరు రూరల్‌లో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి


పత్తికొండలో కే.ఈ శ్యాంబాబు నివాళి


బద్వేలులో పార్టీ జెండా ఆవిష్కరణ


పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న సోమిరెడ్డి


మడకశిరలో ఎం.ఎస్ రాజు ఆధ్వర్యంలో


పుట్టపర్తిలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి


ఎంపీ బికె పార్థసారథి ఆధ్వర్యంలో


పలమనేరులో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే

# కార్యకర్తల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత : అచ్చెన్న



(శ్రీకాకుళం (చైతన్యరథం): పేదల సంక్షేమానికి నాంది కలికిన మహానుభావుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని ఏడురోడ్ల కూడలి వద్ద శనివారం తెలుగుదేశం పార్టీ 44 వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. తొలత దివంగత నేతలు ఎన్టీఆర్, ఎర్రంన్నాయుడు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాజ్యాధికారాన్ని తీసుకువచ్చిన పార్టీ తెలుగుదేశమని పేర్కొన్నారు.43 ఏళ్ల పార్టీ ప్రస్థానంలో ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొందన్నారు. కార్యకర్తల శ్రమ, అకుంటిత దీక్షదక్షితా కలిగలిపిన పార్టీ టీడీపీ అని అన్నారు. పేదవాడు మూడు పూటలు అన్నం తింటున్నాడంటే అది అన్న నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టిన పథకమేనని అన్నారు. పేదలకు కిలో రెండు రూపాయాలకే బియ్యం, సామాజిక పింఛన్లు అందించిన గొప్పపార్టీ టీడీపీ అని అన్నారు. రూ. 30లతో మొదలైన సామాజిక పింఛన్లు నేడు రూ. 4వేలకు చేరిందంటే అది టీడీపీతోనే సాధ్యమైందన్నారు. కార్యకర్తలకు రూ. 2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు భీమా సౌకర్యాన్ని పెంచడం జరిగిందని, నారా లోకేష్ సారథ్యంలో కార్యకర్తల సంక్షేమానికి అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగిందని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

**దుర్మార్గుడు పాలనలో రాష్ట్రం చిన్నా బిన్నం అయింది**

దుర్మార్గుడు జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం చిన్నా బిన్నం అయిందని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలు బయట స్వేచ్ఛగా తిరిగే అవకాశం లేకపోయిందన్నారు. కార్యకర్తలపై, నాయకులపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేశారని మండిపడ్డారు. తప్పు చేసిన వారిని విడిచి పెట్టే ప్రసక్తి లేదని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. అంతా కక్ష సాధింపు పాలన సాగించారని పేర్కొన్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించాల్సిందేనని, ఇటువంటి దుర్మార్గుడు రాష్ట్రంలో ఉంటే తీవ్ర నష్టం జరుగుతుందని ప్రజలు గ్రహించి 164 స్థానాలు కూటమికి కట్టబెట్టారని గుర్తు చేశారు.

**మా కుటుంబం టీడీపీకి అంకితం**

మా కుటుంబం తెలుగుదేశం పార్టీకి అంకితమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. పదవిలో ఉంటే ఒకలాగా... లేకుంటే ఒకలాగా... ఉండే సిద్ధాంతం మాది కాదని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. విజన్ 2047 లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని ఇందుకు అవసరమైన సమగ్ర కార్యాచరణ సీఎం ప్రారంభించారని అన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ప్రతి ఒక్కరం భాగస్వామ్యం కావాల్సి ఉందని పిలుపునిచ్చారు.

**కార్యకర్తల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత**

కార్యకర్తల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. 43 ఏళ్లుగా పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగే విధంగా కృషి చేయడం జరుగుతుంది. ఇప్పటికే ప్రాధాన్యత క్రమంగా నామినేటెడ్ పదవులు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.

# ప్రజా సంక్షేమం కోసం టీడీపీ నిరంతరం కృషి : సంధ్యారాణి



సాలూరు (చైతన్యరథం) : ప్రజా సంక్షేమం కోసం తెలుగుదేశంపార్టీ నిరంతరం కృషి చేస్తూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనను ముందుకు తీసుకెళ్తుందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. గత ఐదేళ్ల అరాచక పాలన నుండి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగించడంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అద్భుతమైన కృషిని అభినందించారు. తెలుగు ప్రజల అభివృద్ధి, ఆత్మగౌరవం కోసం 43 ఏళ్లుగా నిస్వార్థంగా సేవలందిస్తున్న తెలుగుదేశం పార్టీ, ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకుని పని చేస్తోందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, పార్టీ కార్యాలయం నుండి తెలుగుదేశం పార్టీ విగ్రహం వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో మంత్రి పాల్గొని, విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భాగంగా, పార్టీ కోసం నిస్వార్థంగా సేవలందిస్తున్న 43 మంది తెలుగుదేశంపార్టీ కార్యకర్తలను మంత్రి గౌరవప్రదంగా సన్మానించారు. వారి అంకితభావాన్ని గుర్తించి, భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో నిమగ్నమయ్యేలా ప్రోత్సహించారు. అదేవిధంగా, మంత్రి గుమ్మడి సంధ్యారాణి సాలూరు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, అక్కడి రోగులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు, పేద మహిళలకు చీరలను అందజేశారు. ప్రజలకు సేవ చేయడమే నిజమైన రాజకీయ సేవ అని పేర్కొంటూ, ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని తమ సంఘీభావాన్ని వ్యక్తపరిచారు.

# ఎంపీ కలిశెట్టికి అరుదైన కానుక ఇచ్చిన పూసపాటి అశోక్ గజపతి రాజు



విజయనగరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఒక చిరస్థాయిగా నిలిచిపోయే సంఘటన ఆవిష్కృతమైంది. మాజీ కేంద్రమంత్రి, పార్టీ సీనియర్ నాయకులు పూసపాటి అశోక గజపతిరాజు తన ఎప్పటినుంచో తొక్కుతున్న సైకిల్‌ను ఒక అరుదైన కానుకగా విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుకి బహూకరించారు. ఈ సైకిల్ కేవలం ఒక వాహనం మాత్రమే కాదు... ఇది అశోక గజపతిరాజు సరళ జీవన శైలికి, ప్రజలతో మమేకమైన సంబంధానికి ప్రతీక. రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలిచిన ఈ సైకిల్, ఆయన సామాన్యతను, సేవాభావాన్ని ప్రతిబింబిస్తూ, ఒక విలువైన సంపదగా మారింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ బహుకరణ కార్యక్రమం, ఒక తరం నుంచి మరొక తరానికి విలువలు, సాంప్రదాయాలు, ప్రజా సేవా సంకల్పం సంక్రమించే అరుదైన క్షణంగా నిలుస్తుంది. యువ నాయకుడైన కలిశెట్టి అప్పలనాయుడు ఈ అరుదైన కానుకను స్వీకరించడం ద్వారా, అశోక గజపతిరాజు ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యతను అంగీకరించారు. ఈ సందర్భం పార్టీ చరిత్రలో ఒక చారిత్రాత్మక క్షణంగా నిలిచిపోనుంది. గతంలో అశోక గజపతిరాజు చేతుల్లో విజయనగరం ప్రజల మధ్య తిరిగిన ఈ సైకిల్, ఇకమీదట కలిశెట్టి అప్పలనాయుడు నాయకత్వంలో విజయనగరం ప్రజల సేవలో కొత్త పయనాన్ని ప్రారంభించనుంది. తెలుగుదేశంపార్టీ సిద్ధాంతాలైన సామాన్యత, సేవాభావం ఇంకా జీవించి ఉన్నాయని ఈ సంఘటన నిరూపిస్తోంది. ఈ ఆత్మీయ కార్యక్రమం ఇద్దరు నాయకుల మధ్య సౌహార్దతను, ప్రజా సేవా నిబద్ధతను భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందిస్తోంది.

# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థానం పొందిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్



రంపచోడవరం (చైతన్యరథం) : ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆధ్వర్యంలో రంపచోడవరం మండల కేంద్రంలో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత రంపచోడవరం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి, జెండా ఆవిష్కరణ చేశారు. అక్కడి నుంచి టిడిపి శ్రేణులతో ర్యాలీగా వచ్చి రంపచోడవరం ప్రధాన కూడలి వద్ద ఉన్న తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేశారు. తర్వాత కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వర్గీయ తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థానం పొందిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. అదేవిధంగా రంపచోడవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాకన్నా ముందు నుంచి పార్టీలో ఉండి పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి పార్టీకీ అండదండగా నిలుస్తున్నారు అటువంటి కార్యకర్తలతో నేను ఉండటం గొప్ప వరమని అన్నారు. మాజీ శాసనసభ్యులు బాబు రమేష్, సీతంశెట్టి వెంకటేశ్వరరావు, జీసీసీ డైరెక్టర్ గొర్లె సునీత, గార్లు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అంటూ ప్రతి పేదవాడికి కూడు, గూడు,గుడ్డ అందించాలనే లక్ష్యంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన మార్కెట్ యార్డ్ చైర్మన్ లోతా లక్ష్మణ రావుకి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మఠ విజయ్ భాస్కర్, మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు, పార్టీ కార్యదర్శి అనంత మోహన్, అడబాల బాపిరాజు వై నిరంజనీ దేవి, కేశవ, బాపన్న దొర, సురేష్, మైనారిటీ నాయకులు ఎస్.కె ఇబ్రహీం, చోటు, వెంకన్న గణపతి సత్యవతి వీరబాబు, సూర్యనారాయణ, చెల్లన్న దొర, బోసు, చక్రవర్తి, జనార్ధన్, నర్సిరెడ్డి అన్నారావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ జెండా మోస్తున్న ప్రతి ఒక్కరికి పార్టీ గుర్తిస్తుంది

## • ఆవిర్భావ దినోత్సవం సభలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జెండా మోస్తున్న ప్రతి కార్యకర్తను, నాయకులను అధిష్టానం గుర్తిస్తుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర అన్నారు. పార్వతీపురంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యాలయం నుంచి పాత బస్టాండ్‌కు చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి వెళ్లి 13వ వార్డు ఇందిరా కాలనీ జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహానుభావులు ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ జెండాను భుజాలపై మోస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు నేను శిరసవంచి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. 43 సంవత్సరాలు తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక పార్టీ మన తెలుగుదేశం పార్టీ అని అన్నారు. మన భారతదేశంలో ఒక ఉప్పెన, ఒక సంచలనం సృష్టించిన రాజకీయ పార్టీ ఏదైతే ఉందో అదే మనకు తెలుగుదేశం పార్టీ అని అన్నారు. అప్పట్లో రాష్ట్ర ప్రధానిగా ఉన్న ఇందిరాగాంధీ మాటకు తిరుగులేదు అటువంటి వ్యక్తికి ఎదురెళ్లి నిలదీసిన వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు, అప్పట్లో తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, కాపాడి ఈరోజు మనం సగౌరవంగా నిలబడ్డామంటే అది అన్న నందమూరి తారక రామారావు ఆశీస్సులేనని కొనియాడారు. తెలుగుదేశంపార్టీ చెక్కుచెదరకుండా ఉన్నదంటే అది నాయకులు, కార్యకర్తలు, అభిమానుల వల్లేనని అన్నారు. ప్రతి పేదవాడి ఆకలి తీరుస్తున్నది, వారి బాధలను అర్థం చేసుకున్నది, వారి కష్టసుఖాలు తెలుసుకొని పరిష్కరించేది కేవలం ఒక్క మన తెలుగుదేశం పార్టీ అని, దానికి పూర్తిస్థాయి బాధ్యత వహించేది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను నేను ఆదర్శంగా తీసుకొని నా ఊపిరి ఉన్నంతవరకు అన్న స్వర్గీయ ఎన్టీ రామారావు, మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో నడుచుకుంటూ ప్రజాసేవకే అంకితం అవుతానని ఈ సభా వేదిక సాక్షిగా మన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ హామీ ఇస్తున్నానని అన్నారు.

## పేద ప్రజలకు అండగా నిలిచిన పార్టీ టీడీపీ



అంబేద్కర్ కోనసీమజిల్లా (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ స్థాపించి 43 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సఖినేటిపల్లి మండలం వివిమెరకలో ఘనంగా తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి చెల్లుబోయిన్శ్రీనివాస్ అధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతున్న సీనియర్ నాయకులను సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ స్థాపించిన అన్న ఎన్టీఆర్కి ప్రత్యేకించి అభినందించాలని.. అలాగే పేద ప్రజలకు అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశంపార్టీ అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో పార్టీని నడిపిస్తున్నారని, యువనాయకుడు నారా లోకేష్ సారధ్యంలో రాబోయే కాలంలో మరిన్ని విజయాలు అందుకోవాలని కోరారు.

## అంబరాన్నంటిన తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ సంబరాలు



రామచంద్రపురం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ పతకాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆనాడు అన్న ఎన్టీఆర్ చేతుల మీదుగా ప్రారంభమైన పార్టీ నేడు 42 వసంతాలు పూర్తి చేసుకుని 43వ వసంతంలోకి అడుగుపెట్టడం ఆనందంగా ఉందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుకు తీసుకువెళ్తున్నారని, ప్రపంచంలో ఏపార్టీకి లేనంత ఆదరణ టీడీపీకి మాత్రమే ఉందని, కార్యకర్తల బలంతోనే 42 ఏళ్లుగా టీడీపీ ముందుకు సాగుతుందన్నారు. టీడీపీతోనే సామాజిక న్యాయం జరిగిందని మంత్రి సుభాష్ తెలిపారు.

## టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ నాయకులకు సన్మానం



మండపేట (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులను రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సన్మానించారు. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో కొనసాగుతూ ఎనలేని సేవలు అందించిన మాచవరం నకు చెందిన కర్రి వెంకట రామకృష్ణా రెడ్డి, అర్తమూరుకు చెందిన చిర్ల వెంకట కృష్ణారెడ్డి (టైగర్), తాపేశ్వరంనకు చెందిన వల్లూరి వీరభద్రరావు, ద్వారపూడికి చెందిన దాట్ల కృష్ణంరాజు, నేలటూరుకు చెందిన పుట్టా దొరబాబు, వెలగతోడుకు చెందిన వల్లూరి వీరవెంకట సత్యనారాయణ, మండపేటకు చెందిన అవసరాల వీర్రాజు, ద్వారపూడికి చెందిన అడబాల వెంకట్రాజులను ఎమ్మెల్యే వేగుళ్ళ దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## అమలాపురంలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అమలాపురం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో అమలాపురం టీడీపీ కార్యాలయం వద్ద ఘనంగా జరిగాయి. టీడీపీ పార్టీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆనందరావుతో కలిసి జిల్లా టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. పేద బలహీన వర్గాల అభ్యున్నతికి పోరాడినది స్వర్గీయ ఎన్టీ రామారావు అని ఆయన అడుగుజాడల్లోనే యువత పయనించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే ఆనందరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన దగ్గర్నుంచి మహిళలు అభివృద్ధికి కృషిచేసిన ఎన్టీఆర్ అలాగే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి ఎనలేనిదని జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకినాడలో ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు



కాకినాడ (చైతన్యరథం): బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్కు దక్కుతుందని జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ వ్యాఖ్యానించారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు ఎంతో శ్రమించారని, పేదవాడి ఆకలి తీర్చేందుకు రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారన్నారు. వృద్ధులకు పింఛన్ అందుబాటులోకి తెచ్చారన్నారు. కొన్ని వర్గాలకే పరిమితమైన రాజకీయ పదవులను బడుగు బలహీన వర్గాలకు అవకాశం కల్పించారన్నారు. ఆయన ఆశయాలను చంద్రబాబునాయుడు ముందుకు తీసుకెళ్తున్నారని అందుకోసం ఎన్నో అభివృద్ధి పథకాలు అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. నిస్వార్థ కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో పుట్టి తెలుగు ప్రజల జీవితంలో వెలుగు నింపుతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు.

**తెలుగువారికి గుర్తింపు తీసుకొచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ : ఎమ్మెల్యే వనమాడి**

తెలుగువారికి గుర్తింపు, గౌరవం నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీతో వచ్చాయని, తెలుగుదేశం పార్టీ పెట్టిన వేళా విశేషం చాలా గొప్పదని, అందుకే తిరుగులేని శక్తిగా తెలుగుదేశం పార్టీ ఎదిగిందని, 1982 మార్చి 29న ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ 43 వసంతాలు పూర్తిచేసుకుని 44వ ఆవిర్భావ వేడుక జరుపుకోవడం మనందరికీ ఆనందదాయకమని అన్నారు. అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టి 9 నెలల్లోనే అధికారంలోకి తెచ్చారని, బలహీన వర్గాలకు పక్కా గృహాలు, పెన్షన్లు, జనతా వస్త్రాలు, కిలో రెండు రూపాయలకే బియ్యం ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టారని కొండబాబు పేర్కొన్నారు. చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ.. సమాజమే దేవాలయం ప్రజల దేవుళ్ళ నినాదంతో, ప్రతి పేదవాడికి కూడు గుడ్డ నీడ కల్పించాలని ఆశయంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన నాయకుడు అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావుని, పేదవాడి ఆర్థిక తోడ్పాటు కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన మహనీయులు అన్న ఎన్టీఆర్ అని, రాష్ట్రం అప్పుల ఊబిలోకి నెట్టివేయబడినప్పటికీ సీఎం చంద్రబాబు అభివృద్ధిని సంక్షేమాన్ని కొనసాగిస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పదంలో నడిపిస్తున్నారని తెలిపారు.

## ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ స్థానం చెరగనిది : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): స్థానిక జెఎన్ రోడ్డులోని ఏకేసీ కళాశాల పక్కన ఉన్న డాక్టర్ నందమూరి తారక రామారావు పేరుతో నామకరణం చేసిన పార్కును, ఆ పార్కులో ఏర్పాటు చేసిన టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు నిలువెత్తు విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పార్టీ నాయకులు, పార్కు కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తన సొంత ఖర్చులు రూ. 8 లక్షలతో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. విగ్రహావిష్కరణ అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ 2015లో జరిగిన కౌన్సిల్ సమావేశంలో దీనికి ఎన్టీఆర్ పార్కు పెట్టాలని నాడు తీర్మానం చేయడం జరిగిందని గుర్తు చేశారు. అయితే తరువాత ప్రభుత్వం మారడంతో చరిత్ర హీనుడిగా పేరు గాంచిన అప్పటి ప్రజాప్రతినిధి అధికార మదంతో పేరు పెట్టకుండా చేసి హ్యాపీ స్ట్రీట్ ఏర్పాటు చేసి ఎవరికీ హ్యాపీ లేకుండా చేశారని మండిపడ్డారు. ఐదేళ్ళ పోరాటం చేసిన తరువాత కూటమి ప్రభుత్వం రావడంతో తమ ఆధ్వర్యంలో నిలువెత్తు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే పక్కనే ఉన్న బాలమురళి కృష్ణ పార్కు ఆయన విగ్రహాన్ని, ఏకేసీ కళాశాల సమీపంలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. పార్కులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరించిన పార్కు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహాన్ని తయారు చేసిన రాజ్ కుమార్ వడయార్ను సత్కరించారు. ముందుగా తిలక్ రోడ్డులోని పార్టీ కార్యాలయం దగ్గర నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, రాష్ట్ర కమిటీల సభ్యులు, జిల్లా కమిటీల సభ్యులు, నగర కమిటీల సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీలకు ఉన్నత పదవులు ఇచ్చింది టీడీపీయే
## శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): బీసీలకు ఉన్నత స్థానం,పదవులు కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు అన్నారు. టీడీపీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సత్తిబాబు ఆధ్వర్యంలో 3వ వార్డు రచ్చబండ వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు, వార్డు మహిళలకు చీరలు, ఖర్జూరం బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ... అన్న ఎన్టీఆర్ పేద ప్రజలకు కూడు గూడు గుడ్డ అందచేసి సంక్షేమ పథకాలకు ఆద్యుడుగా నిలిచారని కొనియాడారు. తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తున్నారని గుర్తు చేశారు. నాడు ఎన్టీఆర్ రూ.75 పెన్షన్ పథకం ప్రారంభిస్తే నేడు చంద్రబాబు రూ.4 వేలు పెన్షన్ అందచేస్తున్నారని కొనియాడారు. జగన్ పాలనలో ఐదేళ్ల పాటు అభివృద్ధి కుంటుపడిందని, మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా పోలవరం, రాజధాని అమరావతి అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నారని కుడుపూడి సత్తిబాబు చెప్పారు. నాడు ఎన్టీఆర్ బీసీలకు 24 శాతం రిజర్వేషన్లు కల్పించారని చంద్రబాబు 34 శాతానికి పెంచారని చెప్పారు.ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఇంతకూ ముందు ఎమ్మెల్యేగా చేసిన ఆదిరెడ్డి భవాని నగరాభివృద్ధికి పాటుపడే నాయకులని కొనియాడారు. సీఎం సహాయనిధి రూ.2.5 కోట్ల వరకు రాజమండ్రి సిటీలో పేదలకు ఆదిరెడ్డి ఇప్పించారని కొనియాడారు. తనలాంటి బీసీలకు ఉన్నత పదవులు కట్టబెట్టిన ఘన చరిత్ర టీడీపీకి ఉందని, అందుకే బీసీలంతా టీడీపీతోనే ఉన్నారని పేర్కొన్నారు. 3వ వార్డు ప్రజలు ఎప్పుడూ టీడీపీకే ఓటువేసి గెలిపిస్తున్నారని సత్తిబాబు సంతోషం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో వార్డు నాయకులు కోట ఏడుకొండలు, కుడుపూడి వెంకటేశ్వరరావు, కుడుపూడి చిన్ని, పితాని రాజు, బాపిరాజు, వీరబాబు, కుడుపూడి ఈశు పాల్గొన్నారు.


## రాజకీయాలకు కొత్తభాష్యం చెప్పిన తెలుగుదేశం: చీఫ్ విప్ జీవీ

●వినుకొండలో ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ వేడుకలు



వినుకొండ (చైతన్యరథం): సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న ఎన్టీఆర్ బాటలో దేశంలోనే రాజకీయాలకు కొత్త భాష్యం చెప్పిన పార్టీ తెలుగుదేశం అని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. సంక్షేమానికి నాంది పలికారని, సామాజిక న్యాయానికి అర్థం చెప్పారన్నారు. తెలుగువారికి అస్తిత్వ చిహ్నంగా మన ఖ్యాతిని దశదిశలా చాటిన ఏకైక పార్టీ తెలుగుదేశమేనని స్పష్టం చేశారు. వినుకొండలో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో వేడుకలకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు హాజరయ్యారు. అక్కడ మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆనాడు, ఈనాడు, ఏనాడైనా ప్రజలందరికీ అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పేదలకు కూడు, గూడు, గుడ్డ, సంక్షేమ పథకాల రూపంలో పార్టీ రికార్డు సృష్టించిందన్నారు. పథకాలు అందించడంలోనూ కొత్తబాట చూపిందన్నారు. నాడు ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం అందిస్తే చంద్రబాబు ఉచితంగా ముందుకు తీసుకెళ్తున్నారని గుర్తు చేశారు. ఎన్టీఆర్, చంద్రబాబు తెచ్చిన అనేకపథకాలు దేశంలోని మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. సవాళ్లు, సంక్షోభాలకు ఎదురు నిలిచిన పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేదవర్గాలకు కొండంత అండగా ఉందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళలకు ఆస్తిహక్కు వచ్చిందని, మహిళలు, వెనుకబడిన వర్గాలు, దళితులకు చేయూతనిచ్చి ఉన్నతస్థానాలకు తీసుకువెళ్లామన్నారు. ఎన్టీఆర్, తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ ఆశయాలు ముందుకు తీసుకెళ్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. తెలుగుదేశం ప్రభుత్వాలు ఎప్పుడు ఉన్నా గ్రామగ్రామాన అభివృద్ధి, సిమెంట్ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం జరిగాయన్నారు. ఈ సందర్భంగానే వినుకొండ ప్రాంత ప్రజల అభివృద్ధే ఆశయం, పల్నాడు సమగ్ర వికాసమే ధ్యేయంగా పనిచేస్తానని మాట ఇస్తున్నానని అన్నారు.

## దేశానికే మార్గదర్శకంగా నిలిచిన తెలుగుదేశం పథకాలు : ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ, పేదల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని శాసనసభ్యులు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావదినోత్సవాన్ని పురస్కరించుకొని, పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి ప్రత్తిపాటి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ 43 వసంతాలు పూర్తిచేసుకొని, 44వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం పార్టీ కుటుంబసభ్యులుగా అందరికీ గర్వకారణమన్నారు. పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించాలనే సదాశయంతో టీడీపీ ఏర్పడిందని, ప్రజలవద్దకు పాలన ద్వారా ప్రజల కోసమే ప్రభుత్వమనేలా టీడీపీ పరిపాలన చేసిందన్నారు. ఆడబిడ్డలకు ఆస్తిహక్కు, రూ.2కే కిలోబియ్యం, బలహీనవర్గాలకు రాజ్యాధికారం వంటి వినూత్న పథకాలతో తెలుగుదేశం ప్రజలమనసులు గెలిచిందని ప్రత్తిపాటి తెలిపారు. ఒకప్పుడు ప్రాంతీయపార్టీగా ఏర్పడిన టీడీపీ, జాతీయరాజకీయాలను శాసించేస్థాయికి ఎదిగిందన్నారు. ఆనాడు ఎన్టీఆర్, ఇప్పుడు చంద్రబాబు కేంద్రంలోని ప్రభుత్వంలో కీలకపాత్ర పోషించడం స్వాగతించాల్సిన విషయమన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబు బాటలోనే భవిష్యత్‌లో లోకేశ్ పార్టీని సమర్థవంతంగా నడిపిస్తారనే నమ్మకం, ధైర్యం కార్యకర్తలకు ఉందని ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు.

## సూర్యచంద్రులున్నంత కాలం తెలుగుదేశం జెండా రెపరెపలాడుతుంది

●టీడీపీనేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం): నలభై మూడేళ్లు ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తట్టుకుని ఆనాడు ఎన్టీఆర్ ఎగరేసిన జెండా ఇప్పటికీ సగర్వంగా ఎగురుతూనే ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి 1 సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ అంటే పేదలకు ఓ భరోసా. కడుపు నిండా తిండి కట్టుకోవడానికి గుడ్డకి.. ఉండటానికి ఇంటికి చింత పడాల్సిన అవసరం లేనంత ధైర్యం పేదలకు ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. నాడు ఎన్టీఆర్ రెండు రూపాయలకు కిలో బియ్యం.. పథకం ఇప్పటికీ కొనసాగుతుందంటే టీడీపీ ముద్ర ఏ స్థాయిలో ఉందో చెప్పాల్సిన పని లేదు. ఒకప్పుడు మద్రాసీలు అనే ముద్ర ఉన్న తెలుగువారిని.. మద్రాసీలు కాదు.. తెలుగు వారు అని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చేలా చేయాలనేది ఎన్టీఆర్ తపన. ఆ విషయంలో ఆయన అడుగుజాడల్లో పార్టీని నడుపుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగువారంటే ..తెలుగు వారే అన్న అభిప్రాయాన్ని తీసుకువచ్చారన్నారు.

## తెలుగు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చిన పార్టీ టీడీపీ

● ఆవిర్భావ దినోత్సవ వేళ గుంటూరులో మన్నవ మోహనకృష్ణ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



గుంటూరు (చైతన్యరథం): టీడీపీ పార్టీ 43వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా మంగళగిరి టీడీపీ జాతీయ కార్యాలయంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు పెద్ద ఎత్తున బస్సులు, కార్లు, బైకులతో ఏర్పాటు చేసిన భారీ ర్యాలీని రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన్‌కృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా తెలుగుదేశం స్థాయిలో ప్రజల జీవితాలను ప్రభావితం చేయలేదన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి పేదవారి జీవితాలలో వెలుగులు నింపారని, తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలుగు రాష్ట్రాలలో అభివృద్ధి అనేది చూపించారని అన్నారు. ప్రజల జీవితాలలో ఆ స్థాయిలో తెలుగుదేశం పార్టీ మార్పు తెచ్చిందన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో కోటి సభ్యత్వాలతో రికార్డు సృష్టించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. టీడీపీ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిందని టీడీపీ ఆవిర్భావం ప్రజల కష్టాల నుంచి వచ్చిందన్నారు.

## టీడీపీ ఆవిర్భావం ఒక సంచలనం

●మొదటి గెలుపు ఒక చరిత్ర... ఏపీఐడీసీ చైర్మన్ దేగల ప్రభాకర్



గుంటూరు (చైతన్యరథం): టీడీపీ ఆవిర్భావం ఒక సంచలనం అని, మొదటి గెలుపు ఒక చరిత్ర అని రాష్ట్ర ఏపీ ఐటీసీ చైర్మన్ దేగల ప్రభాకర్ వ్యాఖ్యానించారు. శనివారం తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో గుంటూరు నాజ్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పేదల అభ్యున్నతికి స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు అన్న నందమూరి తారక రామారావు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ఒక ప్రభంజనం సృష్టించిన పార్టీ ఏదైనా ఉందంటే తెలుగుదేశంపార్టీ అని అన్నారు. కుల, మతాలకతీతంగా పార్టీని స్థాపించి... తొమ్మిది నెలల కాలంలోనే అధికారంలోకి రావడం ఒక చరిత్ర అని అన్నారు. నాడు అన్న నందమూరి తారక రామారావు అమలు చేసిన అనేక సంక్షేమ పథకాల దేశానికి మార్గదర్శకంగా నిలిచాయని, రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల్లో 33% రిజర్వేషన్‌తో పాటు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు తీసుకొచ్చిన ఘనత అన్న నందమూరి తారక రామారావుకు దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యర్రగోపు నాగేశ్వరరావు, నగర పార్టీ ప్రధాన కార్యదర్శి సొపాటి రత్నం, లింగంగుంట్ల ఆదాం, బీరం వెంకటేశ్వరరావు, బీరం శ్రీనివాసరావు, బొక్కిసం శివరామ్, రాగం సదాశివరావు, నర్రా సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఆవిర్భావమే ఓ ప్రభంజనం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్ర రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించిన కేవలం 9నెలలోనే అధికారంలోకి తెచ్చిన ఘనత అన్న నందమూరి తారక రామారావుకే దక్కుతుందని, పార్టీ ఆవిర్భావమే ప్రభజనం అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి వ్యాఖ్యానించారు. శనివారం నాడు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పార్టీ జెండా ఆవిష్కరించి, భారీ కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. అనంతరం మంగళగిరి టీడీపీ జాతీయ కార్యాలయంలో జరిగే ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు 50 బస్సులు, 100 కార్లు,100 బైకులు,100 ఆటోలు ఏర్పాటు చేసి వేలాది మందితో భారీ ర్యాలీగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి తరలివెళ్లారు.

## 43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ టీడీపీ : నక్కా ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): “43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ.. మన తెలుగుదేశం పార్టీ అని, ‘అన్న’ నందమూరి తారకరామారావు దివ్య ఆశీస్సులతో... సంచలనంగా ఆవిర్భవించిన తెలుగుదేశం దేదీప్యమానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగగుణం. పీకపై కత్తిపెట్టినా ‘జై తెలుగుదేశం’ నినాదం తప్ప వేరే మాట వినిపించని గొంతుక ఉండే కార్యకర్తలు ఉన్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం” అని మాజీమంత్రి నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు. శనివారం వేమూరులో పార్టీ జెండాను ఆవిష్కరించిన ఆయన పార్టీ శ్రేణులకు 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారిని అభివృద్ధి పథాన నడిపించిన జెండా. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిన జెండా. తెలుగు వారికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఇచ్చిన జెండా. ఆడపడుచులకు అండగా నిలిచిన జెండా. రైతన్నల కన్నీరు తుడిచి, వెన్నంటే ఉన్న జెండా. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాజకీయానికి అర్థం మార్చిన జెండా. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం తెచ్చిన జెండా. భావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచే పాలసీలు తెచ్చిన జెండా... మన పసుపు జెండా! దేశంలో మరే రాజకీయ పార్టీ కూడా తెలుగుదేశం స్థాయిలో ప్రజల జీవితాలను ప్రభావితం చేయలేదు. తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు..ఆ తరువాత అని ప్రతి ఒక్కరు గుర్తించే పరిస్థితి ఉంది. ప్రజల జీవితాల్లో ఆ స్థాయి మార్పులు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగు దేశం. కోటికి పైగా సభ్యత్వాలతో అసాధారణ రికార్డును సృష్టించడం జరిగిందని ఆనందబాబు అన్నారు.

## గన్నవరంలో కన్నుల పండుగగా టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గన్నవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో శనివారం ఉదయం గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు ప్రతిమకు పుష్పాంజలి ఘటించి, భారీ కేకును కట్ చేసి ఆవిర్భావ సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... సుదీర్ఘ కాంగ్రెస్ పాలనకు ప్రత్యామ్నాయంగా 1982వ సంవత్సరం మార్చి 29వ తేదీన హైదరాబాదులోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని పెడుతున్నట్లు ప్రకటించారని, అనతి కాలంలోనే దేశ రాజకీయాలను సైతం ప్రభావితం చేసే విధంగా తెలుగుదేశం పార్టీ ఎదిగిందని ఆ తరువాత ఇందిరా గాంధీ గారు చనిపోయిన నేపథ్యంలో దేశంలో సానుభూతి ఏర్పడి రాజీవ్ గాంధీకి 400 పైగా పార్లమెంటు స్థానాలు వచ్చినప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రజలు టీడీపీకే పట్టం కట్టి రాష్ట్రం నుంచి ఎక్కువ మంది ఎంపీలను గెలిపించి ఆనాటి పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్ష హోదాలో తెలుగుదేశం పార్టీని నిలిపారని అన్నారు. నందమూరి తారక రామారావు తెలుగుదేశం పేరుతో పార్టీని ప్రారంభించి రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రకటించిన వెంటనే అప్పటి అధికార పార్టీకి చెందిన నాయకులు రూ 1.90 పైసలకి ఆ పథకాన్ని అమలు చేసినప్పటికీ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఎన్టీఆర్ నే నమ్మారని అన్నారు. 1984 ఆగస్టు సంక్షోభంలో పదవిని కోల్పోయిన ఎన్టీఆర్ తిరిగి నెలరోజులకే సీఎంగా ప్రమాణస్వీకారం చేశారని తెలిపారు. ఎన్టీఆర్ పాలనలో రూ. 2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పేదలకు పక్కా ఇళ్ళు, మహిళలకు ఆస్తిహక్కు, కరణాలు, మునసబు, పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేయడం వంటి సంక్షేమ పథకాలు, విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లను తొలిగా ప్రారంభించింది టీడీపీయేనని, ఎన్టీఆర్ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 20 శాతం, మహిళలకు 9 శాతం రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత టీడీపీ సొంతమని అన్నారు.

## దేశ రాజకీయాల్లో స్ఫూర్తినింపిన పార్టీ టీడీపీ : వీరంకి గురుమూర్తి



తోట్లవల్లూరు (చైతన్యరథం): సామాన్య ప్రజలకు రాజకీయాలంటే ఏమీ తెలియని సమయంలో ఆవిర్భవించి దేశ రాజకీయాల్లో స్ఫూర్తినింపిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలో తోట్లవల్లూరు వల్లూరుపాలెం గ్రామాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో గురుమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, అనంతరం ఎన్టీఆర్. సర్దార్ గౌతులచ్చన్నలకు ఘననివాళులు అర్పించారు. అనంతరం గురుమూర్తి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం, ఆనక 9 నెలలకే అధికారం చేపట్టిన వైనం.. పేద ప్రజల కోసం దివంగత సీఎం, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ఎన్టీఆర్ తరువాత పార్టీ బాధ్యతలు స్వీకరించిన నేటి సీఎం చంద్రబాబు ఎన్టీఆర్ ఆశయాల సాధనకు చేస్తున్న కృషిని, తెలుగు ప్రజల భవిష్యత్తు, రాష్ట్ర అభివృద్ధికి శ్రమిస్తున్న తీరును వివరించారు. ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయంగా ప్రకటించిన మహానాయకుడు ఎన్టీఆర్ అని కీర్తించారు. అభివృద్ధి.. సంక్షేమం ఎలా చేయాలో నేర్పిన ఏకైక వ్యక్తిగా ఎన్టీఆర్ నాడు దేశ రాజకీయాలకు కేంద్రబిందువుగా నిలిచారన్నారు. యావత్ దేశం ఏపీ వైపు చూసేలా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేసి తెలుగువాడి సత్తా ఏమిటో నిరూపించారని శ్లాఘించారు. తెలుగుదేశం పార్టీ అనేక సంక్షోభాలను ఎదుర్కొన్ని నేడు పటిష్టంగా నిలిచిందన్నారు. అనేక సంవత్సరాలుగా ఎంతోమంది కుటిల రాజకీయ నేతలు టిడిపిని లేకుండా చేయాలని చూశారని, ప్రజల హృదయాల నుండి ఆవిర్భవించిన పార్టీని నిలువరించటం ఎవరితరంకాలేదన్నారు. భూమిఆకాశమున్నంతకాలం, తెలుగుజాతి ఉన్నంత కాలం ఉండే ఏకైక పార్టీ టిడిపి అని, తెలుగు ప్రజలపక్షాన పోరాటం, అభివృద్ధి సంక్షేమం కోసం ముందున్న పార్టీ అని, పేదవాడికి కూడు, గుడ్డ, నీడ కల్పించి దేశానికే ఆదర్శంగా నిలిచిన సుపరిపాలకుడు ఎన్టీఆర్ అని, స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన మహనుబావుడు ఎన్టీఆర్ అని, 20 శాతాన్ని 33 శాతానికి పెంచిన ఘనత చంద్రబాబునాయుడేదన్నారు.

## టీడీపీకి కార్యకర్తలే బలం, బలగం : ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): పేదవారి సంక్షేమం గురించి దేశంలోనే మొదటిసారి ఆలోచించిన మానవతావాది తెలుగుదేశం పార్టీ వ్యవస్థాప అధ్యక్షుడు నందమూరి తారక రామారావు అయితే... స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 విజన్‌తో సమాజంలో పేదరికం నిర్మూలించటానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా జరిగాయి. ఎంపి కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావం నుంచి విజయవాడ నగర పరిధిలో పార్టీ బలోపేతం కోసం సేవలందించిన దాదాపు 120 మంది సీనియర్ నాయకులు, కార్యకర్తలకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథులుగా హాజరైన జిల్లా పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా హాజరయ్యారు. వీరందరితో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం నెట్టెం రఘురామ్ పార్టీ జెండా ఎగురవేశారు. ఆ తర్వాత పార్టీకి సేవలందించిన సీనియర్ నాయకులు, కార్యకర్తలకు వరుసగా ఎంపి కేశినేని శివనాథ్, నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) వారి సేవలను కొనియాడుతూ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... 43 సంవత్సరాల క్రితం ఒక రాజకీయ ఉద్యమంలా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే ఎంతో మంది బడుగు బలహీన వర్గాల ప్రజలకు రాజకీయంగా ఎన్నో అవకాశాలు లభించాయన్నారు. టీడీపీలో ఎంతో మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకులు దేశ నాయకులుగా ఎదిగారని గుర్తు చేశారు. నందమూరి తారకరామారావు ఏ ముహూర్తాన తెలుగుదేశం పార్టీ స్థాపించారో కానీ ఎన్ని ఒడిదుడుగులు ఎదురైనా పార్టీ నిలబడుతోందన్నారు. గత ప్రభుత్వం పార్టీ కార్యకర్తలు, నాయకుల్ని అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టినా భయపడకుండా మరింత కసిగా ధైర్యంగా పార్టీ గెలుపు కోసం కష్టపడ్డారని, పార్టీకి కార్యకర్తలే బలం బలగం అంటూ తెలుగు తమ్ముళ్లను కొనియాడారు.

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ...

ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లాలో వాడవాడలా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయన్నారు. ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలకు సన్మాన కార్యక్రమం జరగటం చాలా ఆనందంగా వుందని తెలిపారు.

నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ...

1982లో టీడీపీ ఆవిర్భావం పెను సంచలనం సృష్టించిందన్నారు. సామాజిక న్యాయానికి పర్యాయపదంగా తెలుగుదేశంపార్టీ సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2047 కల్లా ఏపిను అగ్రగామి తీర్చిదిద్దటానికి కృషి చేస్తున్నారని తెలిపారు.

నాగుల్ మీరా మాట్లాడుతూ...

పేదవాడికి నిత్యావసరమైన కూడు, గూడు, గుడ్డ నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపించటం జరిగిందన్నారు. ఎన్టీఆర్ ఇచ్చిన పిలుపు అందుకుని కేశినేని వెంకయ్య విజయవాడ నగరంలో ఎనలేని సేవలందించారని గుర్తు చేశారు.

## మైనార్టీలకు కూటమితోనే అండ దండ...

- మైనార్టీ కార్పొరేషన్ ప్రారంభించింది టీడీపీనే
- ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర




మచిలీపట్నం (చైతన్యరథం): మైనార్టీల సంక్షేమానికి శ్రీకారం చుట్టింది నారా చంద్రబాబునాయుడేనని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎంపీ వల్లభనేని బాలశౌరితో కలిసి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మచిలీపట్నం నగరంలోని జడ్పీ కన్వెన్షన్ హాలులో జిల్లా స్థాయి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం 5,450 కోట్ల రూపాయల బడ్జెట్ను కేటాయించిందన్నారు. ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి ప్రతినిధులతో మాట్లాడుతూ... రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు నెలరోజులపాటు ఎంతో పవిత్రంగా సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు అన్న పానీయాలు స్వీకరించకుండా చాలా నిష్టగా ఉపవాసం ఉంటున్నారన్నారు. ప్రపంచ శాంతి కోసం ఇదొక బృహత్తర కార్యక్రమం అన్నారు. ముస్లిం సోదరులందరికీ ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా శు భాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఈనెల 27వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి విజయవాడలో రాష్ట్రస్థాయి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారన్నారు. మైనారిటీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం మొట్టమొదటిసారిగా మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావుకే దక్కుతుందన్నారు. ఆనాడు హైదరాబాదులో మతకలహాలు, ఊచకోత జరిగితే అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు అణచివేసి మత సామరస్యం తీసుకొచ్చారన్నారు. మసీదుల ఇమాములు మౌజములకు ప్రతి నెల క్రమం తప్పకుండా గౌరవేతనం చెల్లిస్తున్నామని ఆ ప్రకారం 45 కోట్ల రూపాయలను కేటాయించామన్నారు. వక్ఫ్ బోర్డ్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా రక్షించి సంబంధిత సంస్థలకు అప్పగిస్తామని చెప్పారు. పేద ముస్లింలు ఆర్థికంగా బలోపేతం కావడానికి అన్ని విధాల సహకారం అందిస్తామన్నారు.

మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ... గత 30 రోజులుగా ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా ఉపవాసం ఉంటున్నారని వారి ప్రార్థనలు అల్లా ఆలకించి మంచి ఫలితాలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మైనార్టీల సమస్యలు ఏమైనా ఉంటే తప్పక పరిష్కరిస్తామని, వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... రంజాన్ మాసంలో ముస్లిం సోదరులందరూ ఎంతో ఆధ్యాత్మికంగా పవిత్రమైన కఠోర ఉపవాస దీక్ష చేయడంతో పాటు దానధర్మాలు చేస్తారన్నారు. ఖురాన్ లో చెప్పిన విధంగా పొరుగు వారిని స్నేహభావంతో ఉండాలని పేదవారిని ఆదుకోవడం గొప్ప విషయం అన్నారు.

పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ... నిష్ఠ నిబద్ధత ఆశయం పట్టుదలతో 30 రోజులపాటు రంజాన్ మాసంలో ఉదయం నాలుగు గంటల నుండి సాయంత్రం 6:30 గంటల వరకు అన్న పానీయాలు తీసుకోకుండా ఉపవాసం ఉండడం గొప్ప విషయం అన్నారు. అల్లా ఆశీస్సులు ముస్లిం సోదరులందరికీ ఉండాలని ఆకాంక్షించారు. వారు పేరుకే మైనారిటీలని వారు ప్రేమ పంచడంలో మెజారిటీ నేనని, ప్రేమ అభిమానం వెలకట్టలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రబ్బాని, పశుసంవర్ధక శాఖ అధికారి చిన్న నరసింహులు, జెడ్పి డిప్యూటీ సీఈవో ఆనందకుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ , స్థానిక ప్రముఖులు బండి రామకృష్ణ, గొర్రెపాటి గోపీచంద్, ముస్లిం మత పెద్దలు బందరు కాజీ , సయ్యద్ కాజా, ఇలియాస్ భాష, ఫిరోజ్, అన్ని మసీదుల ఇమాములు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాడవాడలా టీడీపీ జెండా రెపరెపలు

## ఉగాదిని తలపించిన పార్టీ పండుగ... చీకటి నుండి వెలుగులోకొచ్చిన వేళ .. ఆవిర్భావ పండుగ నింపిన ఉత్సాహం

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలు వాడవాడలా ఘనంగా జరిగాయి. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కేక్ కట్ చేశారు. పార్టీ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. తిరుపతి, నెల్లూరు, చిత్తూరు, రాజంపేట, ఒంగోలు జోన్ల పరిధిలో ఆవిర్భావ వేడుకలతో పచ్చదనం పరుచుకుంది. పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ సందర్భంగా పార్టీ ఆవిష్కర్త దివంగత ఎన్టీఆర్‌ను తలుచుకున్నారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలను నెమరు వేసుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొని, అవమానాలను తట్టుకుని పార్టీని బలోపేతం చేయడమేగాక రాష్ట్ర అభివృద్ధి సాధికార సాధనలో నిరంతరం శ్రమిస్తున్న నిత్యకృషీవలుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తూ ప్రమాణాలు చేశారు. ఆయనతో పాటు అవమాన భారమోసి తట్టుకుని పార్టీ కోసం గడప దాటి వచ్చిన అధినేత సతీమణి భువనేశ్వరిని, తండ్రికి తగ్గ తనయుడిగా పార్టీ భారాన్ని ప్రభుత్వ బాధ్యతను మోస్తున్న యువనేత లోకేష్‌ను, చిన్న వయసులోనే రాజకీయం తెలియకపోయినా పార్టీ కోసం ప్రజల కోసం భర్త, అత్తమామల అడుగు జాడల్లో నడుచుకుంటూ తాను సైతం అంటూ దర్జాలు, దర్పాలు పక్కన బెట్టి అటు ఎన్టీఆర్ మనుమరాలిగా ఇటు ముఖ్యమంత్రి చంద్రబాబు కోడలిగా తలవని తలంపుగా వచ్చిన గురుతర బాధ్యతతో అయిన వారికందరికీ తోడై నీడై పార్టీ కోసం అంకితమైన కుటుంబ సభ్యుల సేవా నిరతిని తలచుకుని శ్రేణులంతా నూతనోత్సాహాన్ని జవసత్వాలను నింపుకున్నారు. దాదాపు అన్ని నియోజకవర్గాలు, జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో టీడీపీ జెండాలను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. జయజయ నినాదాలు చేశారు. ఒక రోజు ముందే తెలుగు వారి యుగాది ఉగాది వచ్చినట్లుగా తమ పార్టీకి వచ్చిన ఆవిర్భావ పండుగను పోల్చుకుని గతానికి భిన్నంగా రాజకీయ సందడిగా కాకుండా ఉగాది పండుగలా ఆవిర్భావోత్సవాన్ని జరుపుకున్నారు. అంతకు ముందుమాటెలా ఉన్నా మరీ ముఖ్యంగా గత ఐదేళ్లలో సాక్షాత్తు పార్టీ అధినేతతో పాటు తాము ఎదుర్కొన్న సంక్షోభం, ప్రత్యక్షంగా పరోక్షంగా ఎదురైన నరకప్రాయాన్ని దాటొచ్చిన ఉపశమనం పొందిన వాతావరణం సర్వత్రా కనిపించింది. యాదృచ్ఛికంగా తోడైన ఉగాది పండుగ ముందే ఆవిర్భావ దినోత్సవం రావడంతో ఆనందం ద్విగుణీకృతమయింది. ఆనందమయమయింది. సంతోషాలను వెదజల్లింది. భవిష్యత్తుపై ఆశలు చిగురింప జేసింది. అందుకే గతం కన్నా ఈ ఆవిర్భావ వేడుకలు భిన్నంగా అనిపిస్తున్నాయి, కనిపిస్తున్నాయి.















## అభాగ్యుల పాలిట ఆసరా సీఎం సహాయనిధి

### సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు
### ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి
### 115 మంది లబ్ధిదారులకు రూ. కోటి పంపిణీ

కనిగిరి, (చైతన్యరథం): అభాగ్యుల జీవితాలకు ముఖ్యమంత్రి సహాయనిధి బాసటగా నిలుస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. సీఎం సహాయనిధి పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అనారోగ్య సమస్యలతో వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం పొంది సీఎం సహాయనిధి కోసం ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి సహకారంతో దరఖాస్తు చేసుకోగా 115 మంది లబ్ధిదారులకు (సుమారు కోటి రూపాయలు) 99,80,103/- చెక్కులు పంపిణీ చేశారు. ఇప్పటి వరకు కనిగిరి నియోజకవర్గంలో 222 మందికి 2,29,16,214/- చెక్కులు లబ్ధిదారులకు అందజేసి ఆర్థిక ఇబ్బందులలో వారికి అండగా నిలవడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని, ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఇందులో భాగంగా వచ్చే నెల 2వ తేదీన పీసీ పల్లి మండలంలో రిలయన్స్ బయో గ్యాస్ ఏర్పాటు చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు మేలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

### ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ వేడుకలు

కనిగిరి అమరావతి గ్రౌండ్స్‌లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. పార్టీ జెండా ఆవిష్కరించారు. స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సీనియర్ టీడీపీ నాయకులను సత్కరించారు. వచ్చే నెల 2వ తేదీన రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమంలో భారీగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆధ్వర్యంలో...

వినుకొండ, (చైతన్యరథం): పట్టణంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు గారు అన్న నందమూరి తారక రామారావు గారి విగ్రహాలకు వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన పార్టీ అని కొనియాడారు. నందమూరి తారక రామారావు గారు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు గారు కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### పుల్లల చెరువులో..

పుల్లలచెరువు, (చైతన్యరథం): మండలం లో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పుల్లల చెరువు లో పుల్లల చెరువు టీడీపీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఎన్టీఆర్ సెంటర్‌లో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూల మాలతో ఘనంగా నివాళులర్పించారు.అనంతరం టీడీపీ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### నెల్లూరు నర్తకి సెంటర్‌లో...

నర్తకి సెంటర్‌లో 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నర్తకి సెంటర్‌లో టీడీపి బీసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, యువ నాయకుడు



ధర్మవరం గణేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గణేష్ కుమార్, కల్వకుంట బాస్కర్, అద్దంకి చంద్ర, కల్వకుంట రాజ్ కుమార్, సిద్దకళాచారి, రత్నం, కల్వకుంట సుధా, మదనంబేటి మునిశేఖర్, సారిక, నాగలక్ష్మి, మునికుమార్ , సందూరు శీనయ్య, భవాని అశోక్, కంచి రాధాకృష్ణ, అరటిపాముల రత్నం, శేఖర్ సింగ్ , వేణు, సుందర్ సింగ్, రాళ్ల బాలాజీ, సుధా, మురళి రెడ్డి, మన్నారు స్వామి, టీడీపీ కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## కరుడుగట్టిన సైన్యమే టీడీపీ బలం, బలగం

### - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, (చైతన్యరథం): మూడు వసంతాల తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం అంటే పేదల పండగ రోజు, తెలుగోడు వెలుగెత్తిన రోజు. దర్శి నియోజకవర్గంలో శనివారం గ్రామ గ్రామాన తెలుగుదేశం జెండా ఎగిరింది. వాడవాడల ఉత్సవంలా పండుగ వాతావరణం లో టిడిపి ఆవిర్భావ దినోత్సవం మన దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో మన ఈ పండుగను జరుపుకున్నాం. స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పలుచోట్ల తెలుగుదేశం జెండాలను ఎగురవేసి పండుగ వాతావరణం లో ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు. మండల కేంద్రాలైన ముండ్లమూరు, వేంపాడు గ్రామం లో, తాళ్లూరు, మాధవరం గ్రామం లో దర్శి పట్టణం, ఎస్సీ కాలనీలలో, పొదిలి రోడ్ లో, శివరాజ్ నగర్ లో, దొనకొండ, కురిచేడు కేంద్రా లలో జెండా పండుగ ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. డాక్టర్ లక్ష్మితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు ు, తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీను, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ముండ్లమూరు, తాళ్లూరు, దొనకొండ, కురిచేడు మండలాల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, నాగులపాటి శివకోటేశ్వరరావు, పిడతల నేమిలయ్య తదితర టీడీపీ సీనియర్ నాయకులు ఉన్నారు.



# పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాడే పరిటాల ఛాలెంజ్

## తప్పు చేసినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా తోపుదుర్తికి ఎమ్మెల్యే సునీత సవాల్

అనంతపురం, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజే ఛాలెంజ్ చేస్తున్నాను... అనంతపురం రూరల్ సమీపంలోని పాపంపేట స్థలం విషయంలో తమ తప్పు ఉన్నట్టు నిరూపిస్తే.. రాజకీయాల నుంచి తప్పుకుంటానని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సవాల్ విసిరారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తల సమక్షంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు, స్వర్గీయ పరిటాల రవీంద్ర చిత్ర పటాలకు నివాళి అర్పించి, మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఆరోజు ఎన్టీఆర్ పిలుపుతోనే పరిటాల రవి రాజకీయాల్లోకి వచ్చారన్నారు. పరిటాల రవి మరణం తర్వాత కూడా మా కుటుంబానికి అన్నివేళలా అండగా ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని గుర్తు చేశారు. ప్రాణం ఉన్నంతవరకు ఎన్టీఆర్, నారా కుటుంబాలను మర్చిపోమని ఆమె స్పష్టం చేశారు. పార్టీ ఏదైతే ఆశయం కోసం ప్రారంభించారో.. ఎన్టీఆర్ మరణం తర్వాత కూడా ఆ ఆశయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనసాగిస్తున్నారన్నారు. పార్టీ పని అయిపోయిందని చాలామంది.. చాలా మాటలు మాట్లాడినా.. మళ్లీ ఉవ్వెత్తున ఎగసి పార్టీ గెలిచి చూపించిందని సునీత అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సహకారంతో రాప్తాడు నియోజకవర్గంలో 10 నెలలలోనే 50 కోట్ల రూపాయలతో రోడ్లు నిర్మించడంతో పాటు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు.



# కూటమి ప్రభుత్వంలో మైనార్టీలకు పెద్దపీట

## బడ్జెట్‌లో భారీ కేటాయింపులే నిదర్శనం: మంత్రి సవిత వెల్లడి

## రెండువేల నిరుపేద కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ



పెనుకొండ, (చైతన్యరథం): మైనార్టీలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయం పెనుకొండ పట్టణంలోని 2,000 మంది నిరుపేద ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫాను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ అధికారం ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రతి ఏటా తమ తండ్రి ఎస్ రామచంద్ర రెడ్డి పేరు మీద ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ముస్లింలకు రంజాన్ తోఫా అందజేస్తున్నామని మంత్రి సవిత అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మైనార్టీలకు అభివృద్ధికి పెద్ద పీట వేశారని, మైనార్టీలకు ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు నిలబెట్టుకున్నారని మంత్రి సవిత అన్నారు. బడ్జెట్లో 5,434 కోట్లు కేటాయించిందని మంత్రి సవిత అన్నారు. పీఎం జన్ వికాస్ కోసం 560 కోట్లు ముస్లిం మైనార్టీల స్వయం ఉపాధి కోసం 173 కోట్లు ఇమామ్లు మౌజముల వేతనాలకు 90 కోట్లు, హజ్ యాత్రికులకు 14 కోట్లు కేటాయించిందన్నారు. ఇమామ్‌లకు 10,000 మౌజమ్ లకు5,000 రూపాయల నెలసరి వేతనం కూడా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేశారని మంత్రి తెలిపారు. ముస్లిం మైనారిటీలను జగన్మోహన్ రెడ్డి మోసం చేశారని గత ఐదేళ్లలో ఇమాములు, మౌజములకు మసీదు మదరసాలకు ఇవ్వాల్సిన నిధులు కూడా మంజూరు చేయలేదని తెలిపారు. పభుత్వం అమలు చేసిన రంజాన్ తోఫా, మైనారిటీ కార్పొరేషన్ నిధులు వైసీపీ ప్రభుత్వం రద్దు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల జీవనాడి టీడీపీ

## ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న ఎంపీ మాగుంట, జిల్లా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ నూకసాని బాలాజీ



ఒంగోలు, (చైతన్యరథం): తెలుగు జాతి ఆత్మగౌరవ నినాదంతో, బడుగు-బలహీనవర్గాలకు అండగా నిలిచేందుకు మహానాయకుడు అన్న నందమూరి తారక రామారావు గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రకాశం జిల్లా తెదేపా కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి నేతలు, కార్యకర్తలు పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తెదేపా జెండా ఆవిష్కరించి, పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసుల రెడ్డి హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ఎంపీ మాగుంట పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నేతలతో కలిసి నూకసాని బాలాజీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడా సుజాత, జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ వై.వి సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు అడకా స్వాములు, షేక్.కరిముల్లా, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోరుబోయిన గంగరాజు యాదవ్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆవుల శ్రీను, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుమర్తి హగ్గయ్య రాజు, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి నాళం నరసమ్మ, రాష్ట్ర రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల విభాగ రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ అజీమ్, ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు కామేపల్లి శ్రీనివాసరావు, ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి శాసనాల వీరా బ్రహ్మం, ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి వెంకటేశ్వర్లు, ఒంగోల్ పార్లమెంట్ కార్యదర్శులు కేశన శేషమ్మ, గంగవరపు పద్మావతి, సంగా తిరుపతిరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు రావుల పద్మజ, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి, బీరం అరుణారెడ్డి, రెడ్డెమ్మ, బీసీ సెల్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బెల్లా శ్రీనివాసరావు, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి షేక్ బడే సాహెబ్, సీనియర్ నాయకులు నల్లూరి అశోక్, 20వ డివిజన్ అధ్యక్షులు బి.హరిబాబు, బీసీ సాధికార జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పందిళ్ళపల్లి శ్రీనివాసరావు, బీసీ సాధికార రాష్ట్ర ముదిరాజ్ సంఘ సభ్యులు ఈర్ల విజయ్ కుమార్ రాజు, చట్టాడ శ్రీ వైష్ణవ రాష్ట్ర బీసీ సాధికార సభ్యులు తిరువనవల్లి లక్ష్మీనారాయణ, బిసి సాధికార దర్శి నియోజకవర్గ రజక సంఘ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, జిల్లా సాంస్కృతి విభాగ అధ్యక్షులు వెన్నా బోడి రెడ్డి, సాంస్కృతి విభాగ కమిటీ సభ్యులు చల్లా నాగేశ్వరమ్మ, అంగలకుర్తి నరసింహం, రామకృష్ణ, తాత ప్రసాద్, పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి, తెదేపా రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నేతలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### మంత్రాలయంలో...

మంత్రాలయం: పట్టణంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వేడుకల్ని మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, జిల్లా అధికార ప్రతినిధి చవితి వెంకటేష్, మంత్రాలయం టౌన్ నాయకులు అశోక్ రెడ్డి, వరదరాజులు, గోపాల్ రెడ్డి, హనుమంతు, విజయ్ కుమార్,డేవిడ్, శివ, నరసింహులు, తెలుగుదేశం పార్టీ టౌన్, గ్రామ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు

తిరుపతి, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు తిరుపతి నియోజకవర్గంలో డివిజన్ లోను తిరుపతి ఎన్టీఆర్ విగ్రహం జండా యగరావేసి 43 వ ఆవిర్భావ దినోత్సవాన్ని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ తిరుపతి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి సుగుణమ్మ, తిరుపతి కో ఆపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులుగోరు మురళి కృష్ణ రెడ్డి, తిరుపతి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జేబి. శ్రీనివాస్, బిజీ. కృష్ణ యాదవ్, కుమారమ్మ, మహేష్ యాదవ్, అధినేత ప్రణీత్, డిప్యూటీ మేయర్ అర్సీ. ముని కృష్ణ, భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రంజాన్ పండుగ ఏర్పాట్లు

## పరిశీలించిన ఎమ్మెల్యే రెడ్డప్పగారి దంపతులు

కడప, చైతన్యరథం): నగరంలోని బిల్డప్ సర్కిల్ సమీపంలోని ఈద్గా, హరిజనవాడ దండు ఈద్గాను ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మైక్ సెట్, శానిటైజేషన్, వాటర్ ఫెసిలిటీ, షామియానా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడటం వంటి ముఖ్య ఏర్పాట్లను మైనార్టీ పెద్దలతో చర్చించి అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రాకేష్, మురదియా అఖిమాల్ పీర, జిలాని భాష, మన్సూర్, ఖాజాపీర్, జావీద్, శివ రెడ్డి, బాల కృష్ణారెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## రైల్వే కౌంటర్‌లో టికెట్ తీసుకున్నా

# ఆన్‌లైన్‌లో క్యాన్సిల్ చేసుకునే అవకాశం

న్యూఢిల్లీ: రైల్వే ప్రయాణికుల కోసం మరో సదుపాయం అమలులోకి తీసుకొస్తున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ప్రయాణికులు ఇకపై తమ టిక్కెట్లను రద్దు చేసుకోవడానికి రైల్వే స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. రైల్వే కౌంటర్లో టికెట్ కొన్నా... దానిని ఆన్‌లైన్‌లో క్యాన్సిల్ చేసుకునే సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఐఆర్సీటీసీ వెబ్‌సైట్‌లో లేదా 139కి ఫోన్ చేసి టికెట్ రద్దు చేసుకోవచ్చన్నారు. రిఫండ్స్ కోసం మాత్రం రిజర్వేషన్ కేంద్రాలకు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. తాము తీసుకుంటున్న ఈ చర్య వల్ల దేశవ్యాప్తంగా ఉన్న లక్షల మంది రైలు ప్రయాణికుల సమయం, శ్రమ ఆదా అవుతుందని భావిస్తున్నట్లు వెల్లడించారు.

కౌంటర్‌లో టిక్కెట్లు కొన్న ప్రయాణికులు టిక్కెట్లను రద్దు చేసుకోవడానికి, సొమ్ము వాపసు పొందడానికి రైల్వే కౌంటర్లకు తిరిగి వెళ్లాల్సి ఉండడంతో.. దీనికి చాలా సమయం పడుతోంది. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో టికెట్ రద్దు సదుపాయం ద్వారా ఇబ్బందిలేకుండా సులభంగా టికెట్లను రద్దు చేసుకోవచ్చు. ప్రభుత్వ సంస్థలను డిజిటలైజేషన్ వైపు తీసుకువెళ్లాలనే ఉద్దేశంలో భాగంగానే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రమంత్రి పేర్కొన్నారు.

### కౌంటర్-టికెట్ రద్దు చేసుకునే విధానం

ముందుగా ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. అక్కడ 'మోర్' అనే ఆప్షన్‌కు వెళ్లి కౌంటర్ టికెట్ క్యాన్సిలేషను క్లిక్ చేయాలి. దీంతో కౌంటర్ టికెట్ క్యాన్సిలేషన్ పేజీ ఓపెన్ అవుతుంది. పీఎన్ఆర్ నంబర్, రైలు నంబర్‌ను క్యాప్చాతో పాటు నమోదు చేయాలి. నియమాలు, విధానాలు నిర్ధరించుకొని చెక్‌బాక్స్‌ను ఎంచుకోవాలి. సబ్మిట్ పై క్లిక్ చేసిన తర్వాత, బుకింగ్ సమయంలో ఇచ్చిన మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఈ ఓటీపీని నమోదు చేసి సబ్మిట్ చేయాలి. ఓటీపీని ధ్రువీకరించిన తర్వాత పీఎన్ఆర్ వివరాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి. వివరాలను ధ్రువీకరించి, పూర్తి రద్దు కోసం 'టికెట్ రద్దు చేయండి' అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. వెంటనే మనకు రావాల్సిన వాపసు డబ్బు మొత్తం స్క్రీన్‌పై కనిపిస్తుంది. పీఎన్ఆర్, వాపసు వివరాలతో ఫోన్‌కు ఎస్ఎంఎస్ వస్తుంది. దానిని సమీపంలోని స్టేషన్ కౌంటర్లలో చూపించి వాపసు డబ్బును పొందవచ్చు.




కాగా బుకింగ్ సమయంలో చెల్లుబాటు అయ్యే మొబైల్ నంబర్ అందిస్తేనే ఆన్‌లైన్ రద్దు వర్తిస్తుంది. సాధారణ పరిస్థితులలో మాత్రమే కౌంటర్ టిక్కెట్ల రద్దు, వాపసును అనుమతిస్తారు. రైలు ఆలస్యం, రద్దు సమయాల్లో ఇది వర్తించదు.

## డేటింగ్ యాప్‌లో పరిచయం

# రూ.6.5 కోట్లకు మహిళ శఠగోపం

నోయిడా: రకరకాల సైబర్ మోసాలు బయటపడుతున్నప్పటికీ జనంలో మాత్రం మార్పు రావటం లేదు. పెద్దపెద్ద విద్యావంతులు సైతం సులువుగా బుట్టలో పడిపోతున్నారు. సైబర్ నేరగాళ్లు ఏ రూపంలో పంజా విసురుతున్నారో ఎవరికీ అంతుచిక్కడం లేదు. దేశవ్యాప్తంగా ప్రతిరోజూ ఇలాంటి మోసపూరిత ఘటనలు పునరావృతమవుతూనే ఉన్నాయి.. తాజాగా నోయిడాకు చెందిన ఓ వ్యక్తి.. డేటింగ్ యాప్‌లో పరిచయమైన ఓ మహిళ మాటలు నమ్మి.. ఏకంగా రూ.6.5 కోట్లు పోగొట్టుకున్నాడు. చివరికి సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అసలేం జరిగిందంటే..



నోయిడాకు చెందిన దల్జీత్ సింగ్ ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ఓ సంస్థకు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఆయనకు గతంలో వివాహమై భార్యతో విడాకులయ్యాయి. దీంతో ఓ డేటింగ్ యాప్‌లో ప్రొఫైల్ క్రియేట్ చేసి.. వేరే మహిళను ఆకర్షించేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో అనిత అనే పేరుతో ఓ మహిళ పరిచయమైంది. తనది హైదరాబాద్ అంటూ చెప్పుకొచ్చింది. ఇద్దరి మధ్య కొన్నాళ్లు మాటలు కొనసాగాయి. ఇద్దరూ మంచి స్నేహితులయ్యారు. దల్జీత్ తనని పూర్తిగా నమ్ముతున్నాడని గ్రహించిన మహిళ.. తన పథకాన్ని అమలుచేయడం ప్రారంభించింది. ట్రేడింగ్ కంపెనీల్లో పెట్టుబడులు పెడితే.. స్వల్పకాలంలోనే పెద్దమొత్తంలో డబ్బు సంపాదించవచ్చని ఆశ చూపి... మూడు వెబ్‌సైట్ల పేర్లను సూచించింది. ఆమె మాటలు నమ్మిన దల్జీత్ తొలుత ఆయా కంపెనీల్లో రూ.3.2 లక్షలు ఇన్వెస్ట్ చేశాడు. గంటల వ్యవధిలోనే రూ.24 వేలు లాభం వచ్చింది. ఆ మొత్తాన్ని తిరిగి తన బ్యాంక్ అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేసుకున్నాడు. దీంతో అనితపై అతడికి పూర్తి నమ్మకం కుదిరింది. ఆ తర్వాత ఆమె సలహాపై తాను దాచుకున్న రూ.4.5 కోట్ల సేవింగ్స్‌తోపాటు మరో రూ.2 కోట్లు లోన్ తీసుకొని విడతలవారీగా మొత్తం రూ.6.5 కోట్లు పెట్టుబడి పెట్టాడు.

మళ్లీ వాటిని తిరిగి తన ఖాతాల్లోకి మళ్లించేందుకు ప్రయత్నిస్తే సాధ్యం కాలేదు. పెట్టుబడిలో కేవలం 30శాతం మాత్రమే విత్‌డ్రా చేసేందుకు వీలుంటుందని సందేశం వచ్చింది. ఆ తర్వాత ఎంత ప్రయత్నించినా విత్‌డ్రా చేసుకునేందుకు అవకాశం లేకపోయింది. అనంతరం స్వల్ప వ్యవధిలోనే ఆమె సూచించిన మూడు వెబ్‌సైట్‌లు డౌన్ అయిపోయాయి. దీంతో మోసపోయినట్లు గుర్తించిన దల్జీత్ నోయిడా సెక్టార్-36 సైబర్ క్రైం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దర్యాప్తులో అనిత ప్రొఫైల్ ఫేక్ అని తేలింది. కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.



# మయన్మార్‌కు భారత్ సాయం

- సహాయక చర్యలకు 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది
- 15 టన్నుల సహాయక సామగ్రి తరలింపు

న్యూఢిల్లీ:భారీ భూకంపాలతో అల్లాడిపోతున్న మయన్మార్‌కు సాయం చేసేందుకు మరోసారి భారత్ ముందుకొచ్చింది. 80మంది ఎన్టీఆర్ఎఫ్ సిబ్బందిని అక్కడికి పంపుతోంది. భూకంపాల ధాటికి మయన్మార్, థాయిలాండ్‌లు వణిపోతున్నాయి. అక్కడి పరిస్థితులు అత్యంత దుర్భరంగా మారాయి. మయన్మార్‌లో 1000మందికి పైగా మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రకృతివిపత్తుతో ఈ విషయాన్ని సంబంధిత అధికారులు వెల్లడించారు. మయన్మార్‌కు సాయం అందించేందుకు భారత్ సిద్ధమైంది. ఈ విషయంపై సమావేశమై చర్చించాం. సహాయక చర్యల్లో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిఅక్కడికి బయలుదేరుతున్నారని సీనియర్ అధికారి ఒకరు మీడియాకు తెలిపారు. కాగా.. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మరోసారి 4.2తీవ్రతతో మయన్మార్లోని భూమి కంపించినట్లు అధికారులు వెల్లడించారు.

శుక్రవారం ఉదయం సంభవించిన భూకంపం కారణంగా వెయ్యి మందికి పైగా చనిపోయారు.మరో 2వేల మందికి పైగా ప్రజలు. తీవ్రంగా గాయపడ్డారు. ఓభారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. ఈవిపత్తు కారణంగా మృతులసంఖ్య 10వేలు దాటే అవకాశం ఉందని అమెరికా ఏజెన్సీ హెచ్చరించింది. ఈ క్రమంలోనే బాధిత దేశానికి భారత్ ఆపన్నహస్తం అందిస్తోంది. ఇప్పటికే 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 15 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు,దుప్పట్లు, స్లీపింగ్ బ్యాగులు,జనరేటర్లు ఆహారప్యాకెట్లను అందించింది.

అమెరికా, ఇండోనేషియా. చైనా కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి. ప్రభావిత. దేశాలకు సహాయక సామగ్రిపంపుతున్నామని ఐక్యరాజ్యసమితి జనరల్ సెక్రటరీ అంటోనియో-గుటెరస్ వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే మరోసారి మయన్మార్‌కు ఆదుకునేందుకు సిద్ధమైన భారత్.. 80 మంది ఎన్టీఆర్ఎఫ్ సిబ్బందిని అక్కడి సహాయక చర్యల్లో భాగం చేయనుంది.

### ప్రధాని మోదీ సంతాపం...

మయన్మార్‌లోని పరిస్థితిపై స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా ఆందోళన వ్యక్తంచేశారు. మృతులకు సంతాపం తెలిపారు. మయన్మార్ సీనియర్ జనరల్ మిన్ అంగ్ స్టైంగ్‌తో ఈవిషయంపై మాట్లాడాను.అక్కడి పరిస్థితిని భారత్ ప్రభుత్వం తెలుసుకుంది. ఈఘటనపై విచారం వ్యక్తం చేస్తున్నాం. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. క్లిష్ట సమయంలో మయన్మార్‌కు భారత్ అండగా ఉంటుంది. మానవతా సాయం, సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని తరలించాం. బాధిత దేశానికి మేము అండగా ఉంటామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.

# దండకారణ్యంలో భీకర ఎన్‌కౌంటర్

## 16 మంది మావోయిస్టులు మృతి

సుక్మా: దండకారణ్యం మరోసారి రక్తమోడింది. ఛత్తీస్‌గఢ్‌లో శనివారం ఉదయం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. సుక్మా జిల్లాలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 16 మంది మావోయిస్టులు మృతి చెందారు. స్థానిక గోగుండా కొండపై మావోయిస్టుల కదలికలు ఉన్నాయన్న సమాచారంతో పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో మావోయిస్టులు కాల్పులకు దిగారు. ఎదురుకాల్పులు జరిపిన పోలీసులు 16 మందిని హతమార్చారు. ఇద్దరు భద్రతా సిబ్బందికి గాయాలయ్యాయి. కెర్లపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కాల్పులు చోటుచేసుకున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ( సీఆర్‌పీఎఫ్) బలగాలు ఈ ఆపరేషన్లో పాల్గొన్నట్లు తెలిపారు. గాయపడిన సిబ్బంది డీఆర్జీ విభాగానికి చెందిన వారిగా పేర్కొన్నారు.



### భారీగా ఆయుధాలు స్వాధీనం

సంఘటనా స్థలం నుంచి 16 మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భారీ మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ మీడియాకు తెలిపారు. పెద్ద సంఖ్యలో ఏకే-47 రైఫిల్స్ తోపాటు, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్ (ఎస్ఎల్ఆర్), ఇన్సాస్, రాకెట్ లాంచర్, బరెల్ గ్రనేడ్ లాంచర్ (బీజీఎల్)లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఇంకా ఆపరేషన్ కొనసాగుతోందని మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని ఆయన పేర్కొన్నారు.

### మావోయిస్టుల దుశ్చర్య..

### ఐఈడీ పేలి ఇద్దరు చిన్నారుల మృతి

ఛత్తీస్‌గఢ్ లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడ్డారు. వారు అమర్చిన ఐఈడీ పేలిన ఘటనలో ఇద్దరు చిన్నారులు మృతి చెందగా.. మరో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఈమేరకు బీజాపూర్ పోలీసులు వెల్లడించారు. అటవీ ప్రాంతంలోకి వెళ్లే మార్గంలో మావోయిస్టులు గతంలో ఐఈడీ అమర్చారు. అడవిలో పండ్లు ఏరుకునేందుకు తన పిల్లలతో కలిసి వెళ్లిన మహిళ తిరిగి ఇంటికి వస్తుండగా.. అనుకోకుండా దానిపై కాలు వేయడంతో ఒక్కసారిగా అది పేలిపోయింది. ఈ ఘటనలో ఆమెకు తీవ్ర గాయాలు కాగా.. ఇద్దరు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు ఆమెను దగ్గర్లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.

# కలవరపెడుతున్న 'ఆఫ్టర్ షాక్స్'!

- శనివారం తెల్లవారుఝామున మళ్లీ ప్రకంపనలు
- మృతులు.. పదివేలు దాటొచ్చు: అమెరికా ఏజెన్సీ
- ఇప్పటికే వెయ్యిదాటినట్టు అధికారిక ప్రకటన
- మయన్మార్‌కు ప్రపంచ దేశాల ఆపన్నహస్తం



భూవిలయంతో వణికిపోయిన మయన్మార్‌ను తాజాగా మరిన్ని ప్రకంపనలు కలవరపెడుతున్నాయి. శుక్రవారం అత్యంత తీవ్రతతో పలుసార్లు కంపించగా.. శనివారం కూడా ప్రకంపనలు కొనసాగాయి. ఉదయం 11.53 సమయంలో 4.3 తీవ్రతతో భూమి కంపించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత 3.8 తీవ్రతతో ఒకసారి, తాజాగా 2.50 గంటల సమయంలో 4.7 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు వచ్చినట్టు భారత్‌లోని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడించింది. భూకంప బాధిత దేశాన్ని ఆదుకునేందుకు అంతర్జాతీయ సమాజం తమవంతు సాయాన్ని పంపిస్తున్న సమయంలో తాజా ప్రకంపనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. మయన్మార్, థాయిలాండ్‌లో శుక్రవారం రెండు భారీ భూకంపాలు విలయం సృష్టించడం తెలిసిందే. పెను విపత్తులో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ప్రకంపనల విధ్వంసానికి రెండు దేశాల్లో కలిపి మృతుల సంఖ్య 1000 దాటింది. ఒక్క మయన్మార్‌లోనే కనీసం 1002 మంది మరణించినట్టు మిలిటరీ అధికారులు వెల్లడిచారు. మరో 2370 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. అటు బ్యాంకాక్‌లో 10మంది మరణించగా.. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. విపత్తు కారణంగా మృతుల సంఖ్య 10వేలు దాటే అవకాశం ఉందని అమెరికా ఏజెన్సీ హెచ్చరించడం గమనార్హం. కాగా.. భూకంపం కారణంగా ఇప్పటికే అతాలకుతలమైన మయన్మార్‌లో మరోసారి ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 4.2 తీవ్రతతో భూమి కంపించినట్టు అధికారులు వెల్లడించారు. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.



### భారత్ ఆపరేషన్ బ్రహ్మా..

ప్రకృతి విలయంతో వణికిన మయన్మార్, థాయిలాండ్లను ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే భారత్.. 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 40 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు, స్లీపింగ్ బ్యాగులు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది. 80మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని కూడా పంపించింది. అటు అమెరికా, ఇండోనేషియా, చైనాలు కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి. ప్రభావిత దేశాలకు సహాయక సామగ్రిని పంపుతున్నామని ఐక్యరాజ్యసమితి జనరల్ సెక్రటరీ ఆంటోనియో గుటెరస్ వెల్లడించారు.



## మేం మేం మాట్లాడుకున్నాం

**కెనడా ప్రధానితో ఫోన్‌లో మాట్లాడానంటున్న ట్రంప్**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పొరుగుదేశం కెనడాతో సుంకాల పేరుతో కయ్యానికి కాలు దువ్వుతున్నారు. ఈక్రమంలోనే ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. కెనడా ప్రధాని మార్క్ కార్నీ, ట్రంప్‌లు ఫోన్లో మాట్లాడుకున్నారు. అమెరికా అధ్యక్షుడే ట్రూత్ సోషల్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. 'నేను కార్నీతో ఫోన్‌లో మాట్లాడాను. మా మధ్య మంచి సంభాషణ జరిగింది. చాలా విషయాలపై ఒక అంగీకారానికి వచ్చాం. కెనడా ఎన్నికలు ముగిసిన అనంతరం భేటీ అవుతాం. వాణిజ్యం, రాజకీయంవంటి పలు అంశాలపై చర్చిస్తాం. అది ఇరుదేశాలను గొప్పగా చేస్తోంది' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ఫోన్ కాల్స్‌పై కెనడా ప్రధాన కార్యాలయం ఎలాంటి ప్రకటన చేయలేదు. ఏప్రిల్ 28న ఆ దేశంలో ఎన్నికలు జరగనున్నాయి.

ట్రంప్ ఇప్పటికే కెనడా దిగుమతులపై భారీగా టారిఫ్‌లు విధించగా.. ఇటీవల వాహన దిగుమతులపైనా 25 శాతం సుంకాన్ని ప్రకటించారు. దీనిపై కార్నీ తీవ్రంగా స్పందించారు. ట్రంప్ టారిఫ్ ప్రకటన అనంతరం కార్నీ ఎన్నికల ప్రచారాన్ని అర్ధంతరంగా ముగించుకొని క్యాబినెట్ సభ్యులతో సమావేశమయ్యారు. అమెరికాతో వాణిజ్యయుద్ధంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చలు జరిపారు. ఈసందర్భంగా అమెరికా సుంకాలు అన్యాయమైనవని, ఈ చర్యతో ఇరుదేశాల మధ్య ఇప్పటివరకు ఉన్న స్నేహబంధాన్ని ట్రంప్ శాశ్వతంగా మార్చేస్తున్నారని కార్నీ వ్యాఖ్యానించారు. ఆర్థికవ్యవస్థ బలోపేతం, భద్రత, సైనిక సహకారం విషయంలో అమెరికా–కెనడాల మధ్య ఉన్న పాతబంధం నేటితో ముగిసిపోయిందన్నారు. ఈ సుంకాలను ప్రతీకార వాణిజ్య చర్చలతోనే ఎదుర్కొంటామన్నారు.

## మరో వివాదంలో హెగ్సెత్

**కీలక సమావేశాలకు భార్యను తీసుకెళ్లిన అమెరికా రక్షణ మంత్రి**



అమెరికా బలగాలు ఇటీవల యెమెన్‌పై భీకర దాడులు చేయడానికి సంబంధించిన ప్రణాళికలు ముందుగానే ఓ పాత్రికేయుడికి తెలియడం అమెరికాలో కలకలం సృష్టిస్తోంది. దీనిపై విచారణకు అధికారులు ఆదేశించారు. ఈ ఆరోపణలవేళ మరో వివాదం తెరపైకి వచ్చింది. సమాచారం లీక్ విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న యూఎస్ రక్షణశాఖ మంత్రి పీట్ హెగ్సెత్.. తన భార్యతో కలిసి పలు కీలక విదేశీ సమావేశాలకు హాజరవడం ఆరోపణలకు దారితీసింది. రెండు ముఖ్యమైన సమావేశాలకు రక్షణ మంత్రి భార్య జెన్నీఫర్ హాజరైనట్టు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. అందులో ఒకటి మార్చి 6న బ్రిటన్ రక్షణమంత్రి జాన్ హీలేతో జరిగిన సమావేశం కావడం గమనార్హం. దేశానికి సంబంధించిన సున్నితమైన అంశాలను చర్చించిన ఆ సమావేశాల్లో జెన్నీఫర్ పాల్గొన్నట్టు సమాచారం. యూకే సాయుధ దళాల అధిపతి అడ్మిరల్ టోనీ రాడాకిన్ కూడా ఇందులో పాల్గొని.. ఇరుదేశాల మధ్య భవిష్యత్ సైనిక సహకారంపై చర్చించినట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఉక్రెయిన్‌తో సైనిక నిఘా భాగస్వామ్యాన్ని నిలిపివేసినట్టు అమెరికా ప్రకటించిన ఒకరోజు తర్వాత ఈ సమావేశం జరిగినట్టు తెలిపాయి. గత నెలలో బ్రెస్సెల్స్‌లోని నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశానికీ హెగ్సెత్ సతీమణి హాజరయ్యారు. ఆ సమావేశంలో నాటో దేశాలు ఉక్రెయిన్ యుద్ధం, కీవ్‌కు మద్దతు, ఇతర విషయాల విదేశీ నేతలతో సమావేశమయ్యే సమయంలో ప్రతినిధులు తమ కుటుంబసభ్యులను వెంట తీసుకువెళ్లే అవకాశం ఉంటుంది. అయితే చర్చలస్థాయి, రహస్యం, సున్నితత్వం ఆధారంగా కుటుంబసభ్యులు అందులో పాల్గొనాలా, లేదా అనే విషయం ఆధారపడి ఉంటుంది. అధికారుల కుటుంబసభ్యులు జాతీయ భద్రతా చర్చలలో పాల్గొనడం చాలా అరుదు. హెగ్సెత్ భార్య జెన్నీఫర్ గతంలో ఫాక్స్ న్యూస్ ప్రొడ్యూసర్‌గా పనిచేశారు. అదే సమయంలో ఆయనను కలిశారు. 2019లో వీరు వివాహబంధంతో ఒక్కటయ్యారు. అనంతరం కొద్దికాలంపాటు ఆమె ఫాక్స్ నేషన్లో వైస్ ప్రెసిడెంట్‌గా వ్యవహరించారు.


## స్వచ్ఛందంగా దేశందాటండి!

**అమెరికాలోని విదేశీ విద్యార్థులకు ఈ-మెయిల్స్**




క్యాంపస్ ఆందోళనల్లో క్రియాశీలంగా వ్యవహరించిన అమెరికాలోని విదేశీ విద్యార్థులకు అక్కడి విదేశాంగశాఖ హెచ్చరికలు జారీ చేసింది. స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలంటూ ఈమెయిల్స్ పంపినట్టు సమాచారం. కేవలం ఆందోళనల్లో పాల్గొన్నవారికే కాకుండా, అక్కడి దృశ్యాలను, జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన విద్యార్థులకూ హెచ్చరికసందేశాలు పంపినట్లు తెలుస్తోంది. ఈజాబితాలో కొందరు భారతీయ విద్యార్థులు సైతం ఉండే అవకాశముంది. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయంతో అక్కడి విద్యార్థులు ఆన్‌లైన్‌లో యాక్టివ్‌గా ఉండటం వల్ల కలిగేపరిణామాలు,భావ ప్రకటనా స్వేచ్ఛ పరిమితులపై ఆందోళన రేకెత్తుతోంది. జాతి వ్యతిరేక ప్రచారానికి పాల్పడుతున్న వారి సోషల్ మీడియా ఖాతాలను అమెరికా విదేశాంగశాఖ జల్లెడ పడుతోంది. ఒకవేళ అదే నిజమని తేలితే ఆ విద్యార్థులకు అమెరికాలో చదువుకునే వీల్లేకుండా తక్షణమే స్వదేశానికి పంపించే యోచనలో ఉన్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. ఈమేరకు అమెరికా విదేశాంగశాఖ, కాన్సులేట్ అధికారులసమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలువరించింది. 'బ్యూరో ఆఫ్ కాన్సులర్ అఫైర్స్ వీసా' నుంచి విదేశీ విద్యార్థులకు ఈ మెయిల్స్ వెళ్తున్నాయి."యునైటెడ్ స్టేట్స్ ఇమిగ్రేషన్, అమెరికా జాతీయచట్టంలోని సెక్షన్ 221 ప్రకారం.. మీ వీసా రద్దయింది. ఈ మేరకు స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ప్రోగ్రాంకు బాధ్యత వహించే అధికారులకు సమాచారం వెళ్లింది. మీ వీసా రద్దు అంశం గురించి సంబంధిత కళాశాల యాజమాన్యానికి వారు తెలియజేయవచ్చు" అన్నది మెయిల్ సారాంశం. సరైన అనుమతి లేకుండా దేశంలో ఉంటే నిర్బంధించడంతోపాటు భవిష్యత్‌లో వీసా రాకుండా చేస్తామని హెచ్చరిక సందేశాల్లో అమెరికా విదేశాంగశాఖ పేర్కొంది. హెచ్చరిక సందేశాలు వచ్చినవారు.. తమ స్వదేశాలకు వెళ్లేందుకు సీబీపీ హోమ్ యాప్ ఉపయోగించుకోవచ్చని తెలిపింది.

## 'ఎక్స్ఐ' చేతికి 'ఎక్స్': ఎలాన్ మస్క్




ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రముఖ సామాజిక మాధ్యమం 'ఎక్స్'ను మస్క్ నేతృత్వంలోని కృత్రిమమేధ అంకుర సంస్థ 'ఎక్స్ఐ'కి విక్రయించారు. 33బిలియన్ డాలర్లకు ఎక్స్‌ను అమ్మేసినట్టు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఎక్స్ఐ విలువను 80బిలియన్ డాలర్లుగా నిర్ధారించారు.ఎక్స్ఐ అధునాతనఏఐ సామర్థ్యాన్ని,ఎక్స్‌ను అనుసంధానించడం ద్వారా ఉత్తమ ఫలితాలు రాబట్టవచ్చని మస్క్ తనపోస్టులో రాసుకొచ్చారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సలహాదారుగా వ్యవహరిస్తున్న మస్క్, టెస్లా, స్పేస్‌ఎక్స్ సీఈవోగానూ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2022లో 'ట్విటర్ను మస్క్ 44బిలియన్ డాలర్లకు కొనుగోలుచేశారు. అనంతరం దాని పేరును 'ఎక్స్'గా మార్చేశారు. ఎక్స్‌ను సొంతం చేసుకున్న తర్వాత సిబ్బందిని తొలగించడం, ద్వేషపూరిత ప్రసంగాలు అప్పట్లో ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి.చాట్ జీపీటీకి పోటీగా గతేడాది మస్క్ 'ఎక్స్ఐ'పేరుతో అంకుర సంస్థను ప్రారంభించారు. "ఎక్స్ఐ,ఎక్స్ భవిష్యత్‌లు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. డేటా మోడల్స్‌ను అనుసంధానం చేయడం ద్వారా మరిన్ని ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు ముందడుగు వేస్తున్నాం.ఎక్స్ఐ అధునాతన సామర్థ్యం ఎక్స్ పరిధిని మరింత పెంచుతుంది" అని మస్క్ పేర్కొన్నారు. ఈ రెండుసంస్థల కలయిక కోట్లాది ప్రజలకుఅత్యద్భుత అనుభూతిని అందిస్తుందని మస్క్ తన పోస్టులో పేర్కొన్నారు.

# ముంబయికి వరుసగా రెండో ఓటమి

## బోణీ కొట్టిన గుజరాత్ టైటాన్స్

- 36 పరుగుల తేడాతో ఘన విజయం
- వరుసగా రెండో అర్ధ సెంచరీతో మెరిసిన సాయి సుదర్శన్
- బౌలింగ్‌లో రాణించిన ప్రసిద్ధ్ కృష్ణ, సిరాజ్

అహ్మదాబాద్: ఐపీఎల్ తాజా సీజన్‌లో ముంబయి ఇండియన్స్ జట్టు వరుసగా రెండో ఓటమిని ఖాతాలో వేసుకుంది. గుజరాత్ బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణించటంతో ముంబయికి పరాజయం తప్పలేదు. శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని గుజరాత్ టైటాన్స్‌తో హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలోని ముంబయి ఇండియన్స్ జట్లు ఈ సీజన్‌లో తొలి విజయం కోసం బరిలోకి దిగగా టాస్ గెలిచిన ముంబయి టీమ్ బౌలింగ్ ఎంచుకుంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. 197 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ముంబయి ఛేదనలో విఫలమై 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 160 పరుగులు మాత్రమే చేసింది. దీంతో గుజరాత్ 36 పరుగులు తేడాతో విజయం సాధించింది.

ముంబయికి ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. తొలి ఓవర్లో వరుసగా రెండు ఫోర్లు కొట్టిన రోహిత్ (8) అదే ఓవర్‌లో మహ్మద్ సిరాజ్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. ఆ తర్వాతి ఓవర్లో రికెల్‌టన్‌ను కూడా సిరాజ్ అవుట్ చేశాడు. ముంబయి బ్యాటర్లలో సూర్యకుమార్ యాదవ్ (48: 28 బంతుల్లో, 1 ఫోర్, 4 సిక్సులు), తిలక్ వర్మ (39: 36 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్స్) మాత్రమే రాణించారు. హిట్‌మ్యాన్ రోహిత్‌శర్మ మరోసారి విఫలమయ్యాడు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా ( 11: 17 బంతుల్లో) కూడా నిరాశపరిచాడు.

గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ కట్టుదిట్టంగా బౌలింగ్ చేశాడు. 4 ఓవర్లలో 18 పరుగులు మాత్రమే ఇచ్చి కీలకమైన తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ వికెట్లు తీశాడు. సిరాజ్ రెండు వికెట్లు తీయగా కగిసో రబాడా, సాయి కిషోర్ చెరో వికెట్ పడగొట్టారు.

### అదిరిపోయే ఆరంభం

గుజరాత్ జట్టుకు ఓపెనర్లు సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. ఇద్దరూ చూడ చక్కని షాట్లతో ముంబై బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. అయితే మంచి ఆరంభాన్ని శుభ్‌మన్ గిల్ మరోసారి భారీ స్కోరుగా మలచలేకపోయాడు. మరోవైపు సాయి సుదర్శన్ మాత్రం తన ఫామ్‌ను కొనసాగించాడు. వరుసగా రెండో మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ చేశాడు. సాయి సుదర్శన్ (63: 41 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు) అర్ధ శతకంతో ఆకట్టుకున్నాడు. శుభ్‌మన్ గిల్ (38: 27 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), జోస్ బట్లర్ (39: 24 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. కగిసో రబాడ (7), సాయి కిషోర్ (1) నాటౌట్‌గా నిలిచారు. ముంబయి బౌలర్లలో హార్దిక్ పాండ్య 2, ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్, ముజీబుర్ రెహమాన్, సత్యనారాయణ రాజు తలో వికెట్ పడగొట్టారు.

ఓపెనర్లు తొలి వికెట్‌కు 51 బంతుల్లో 78 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ట్రెంట్ బౌల్ట్ వేసిన మూడో ఓవర్ లో రెండు ఫోర్లు బాదిన సుదర్శన్.. ఫోర్, సిక్సర్తో ముజీబుర్‌కు స్వాగతం పలికాడు. దీపక్ చాహర్ వేసిన ఆరో ఓవర్లో గిల్ ఓ సిక్స్, ఫోర్ బాదాడు. ఈ క్రమంలో హార్దిక్.. గిల్‌ను ఔట్ చేసి ముంబయికి ఉపశమనం అందించాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన బట్లర్.. శాంట్నర్ బౌలింగ్ లో వరుసగా సిక్స్, ఫోర్ బాదేశాడు. దీంతో స్కోరు 10 ఓవర్లకు 92/1కి చేరింది. నిలకడగా బౌండరీలు బాదుతున్న బట్లర్‌ను ముజీబుర్ వెనక్కి పంపడంతో 51 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కాసేపటికే సుదర్శన్ హాఫ్ సెంచరీ (33 బంతుల్లో) అందుకున్నాడు. షారుక్ ఖాన్(9) హార్దిక్ బౌలింగ్లో తిలక్ వర్మకు చిక్కాడు. చివరి నాలుగు ఓవర్లలో గుజరాత్ 45 పరుగులు చేసి సుదర్శన్, రూథర్‌ఫోర్డ్ (18), రాహుల్ తెవాతియా (0), రషీద్ ఖాన్ (6) వికెట్లను కోల్పోయింది. స్లాగ్ ఓవర్స్‌లో పరుగులు రాబట్టడంలో గుజరాత్ బ్యాటర్లు విఫలమయ్యారు. ముంబై బౌలర్లు చివర్లో కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు.




### 600 ఫోర్ల జాబితాలో రోహిత్

ఆరంభ ఐపీఎల్ సీజన్ నుంచి క్రమం తప్పకుండా అన్ని మ్యాచ్‌లు ఆడుతున్న క్రికెటర్లలో రోహిత్ శర్మ ఒకడు. ధోనీ తర్వాత ఎక్కువ మ్యాచ్‌లు ఆడిన ఆటగాడు రోహిత్ శర్మ. తాజాగా రోహిత్ ఖాతాలో మరో అరుదైన రికార్డు చేరింది. ఐపీఎల్‌లో 600 ఫోర్లు కొట్టిన ఆటగాడిగా రోహిత్ నిలిచాడు. ఐపీఎల్‌లో 600 ఫోర్లు కొట్టిన వారు ఇప్పటివరకు ముగ్గురు మాత్రమే ఉన్నారు. తాజాగా రోహిత్ నాలుగో ఆటగాడిగా ఆ క్లబ్‌లోకి ఎంటర్ అయ్యాడు. తాజాగా గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ముంబై తరఫున బరిలోకి దిగిన రోహిత్ ఈ ఘనత సాధించాడు.

## బీసీసీఐ కీలక సమావేశం వాయిదా

### వరుణ్‌కి సెంట్రల్ కాంట్రాక్ట్?




సెంట్రల్ కాంట్రాక్టులు, ఇంగ్లాండ్ పర్యటన సన్నద్ధతపై చర్చించేందుకు గువాహటి వేదికగా శనివారం జరగాల్సిన కీలక సమావేశాన్ని బీసీసీఐ వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌తో బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా, ఇతర అధికారులు సమావేశం కావాల్సి ఉంది. ఇప్పుడు కొత్త తేదీకి సమావేశాన్ని మార్చినట్లు కథనాలు వస్తున్నాయి. అయితే, ఎప్పుడనేది ఇంకా తెలియరాలేదు. ప్రధాన కోచ్ గంభీర్ కుటుంబంతో కలిసి విదేశాలకు వెళ్లిన సంగతి తెలిసిందే. అతడు అందుబాటులో లేకపోవడమూ సమావేశం వాయిదాకు కారణమై ఉండొచ్చని తెలుస్తోంది.

ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, అజిత్ అగార్కర్‌తో బీసీసీఐ ప్రధానంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి టెస్టు భవిష్యత్తుపై చర్చించనుంది. వారిని సుదీర్ఘ ఫార్మాట్లో కొనసాగించడంపై, భారత టెస్టు జట్టుకు కొత్తగా ఎవరిని సారథిగా నియమించాలనే అంశంపై, అలాగే సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలో ఏ ప్లస్ హోదాలో రోహిత్, విరాట్, బుమ్రా, జడేజాను కొనసాగించటంపై బీసీసీఐ చర్చించనుంది. టీ20 ప్రపంచ కప్ ముగిసిన తర్వాత రోహిత్, కోహ్లి, జడేజా కూడా పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. అన్ని ఫార్మాట్లలోనూ భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించే వారికే ఏ ప్లస్ కాంట్రాక్ట్ ఇవ్వాలనేది కొందరి వాదన. అయితే, ఇప్పటికైతే వీరి సెంట్రల్ కాంట్రాక్ట్‌లో ఎలాంటి మార్పు ఉండకపోవచ్చనేది పలువురి అభిప్రాయం. ఇక ఇంగ్లాండ్‌తో జూన్‌లో భారత్ టెస్టు సిరీస్‌ను దనుంది. జట్టు ఎంపికతోపాటు సన్నద్ధతపై తీసుకోవాల్సిన చర్యల గురించి కూడా ఇందులో చర్చ జరగనుంది..

### వరుణ్‌కు అవకాశం..

ఛాంపియన్స్ ట్రోఫీలో అదరగొట్టిన వరుణ్ చక్రవర్తి కి బంపర్ ఆఫర్ తగలనున్నట్లు సమాచారం. బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌లో అతడికి చోటు దక్కే అవకాశం ఉంది. అతడితోపాటు గతంలో కాంట్రాక్ట్ కోల్పోయిన శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ పేర్లనూ చేర్చడం ఖాయంగానే కనిపిస్తోంది. అదే సమయంలో కాంట్రాక్ట్‌లో పలువురికి పదోన్నతి లభించే ఛాన్స్ లేకపోలేదు.

## ధోనీ మరింత ముందు బ్యాటింగ్‌కు రావాలి

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)తో జరిగిన మ్యాచ్లో ధోనీ బ్యాటింగ్ ఆర్డర్లో ఇంకాస్త ముందు వచ్చి ఉంటే.. చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) విజయం సాధించి ఉండేదని ఆస్ట్రేలియా మాజీ ఆల్ రౌండర్ షేన్ వాట్సన్ అభిప్రాయపడ్డాడు. శుక్రవారం జరిగిన ఐపీఎల్ మ్యాచ్లో ఆర్సీబీ 50 పరుగుల తేడాతో చెన్నైపై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరు 196 పరుగులు చేసింది. ఛేదనలో చెన్నై 146 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ మ్యాచ్‌పై స్టార్ స్పోర్ట్స్‌తో షేన్ వాట్సన్ మాట్లాడుతూ ధోనీ బ్యాటింగ్‌ను అభిమానులు ఆస్వాదిస్తున్నారని చెప్పాడు. అతడు బ్యాటింగ్ ఆర్డర్లో మరింత ముందుగా వచ్చి, మరిన్ని పరుగులు చేయాలని వారు కోరుకుంటున్నారన్నాడు. ధోనీ 43 ఏళ్ల వయసులోనూ వికెట్ కీపింగ్ అద్భుతంగా చేస్తున్నాడని షేన్ వాట్సన్ కొనియాడాడు. ధోనీ కేవలం 16 బంతుల్లో 30 పరుగులు చేశాడు. అతడు బ్యాటింగ్ ఆర్డర్లో కాస్త ముందుగా వచ్చి ఉంటే ఇంకా బాగుండేది. నా ఉద్దేశంలో అశ్విన్ కన్నా ముందే క్రీజులోకి వచ్చి ఉండాల్సింది. మరో 15 బంతులు ఇలాగే ఆడి ఉంటే.. కచ్చితంగా చెన్నై సూపర్ కింగ్స్ విజేతగా నిలిచి ఉండేదని షేన్ వాట్సన్ అభిప్రాయపడ్డాడు. చెన్నై సూపర్ కింగ్స్ టీమ్ కాంబినేషన్ కూడా సరిగా లేదన్నాడు. దీపక్ హుడా తన స్థాయికి తగ్గట్లు రాణించలేకపోయాడని అభిప్రాయపడ్డాడు. అలాగే సామ్ కరన్ అయిదో స్థానంలో కాకుండా ఏడో స్థానంలో బ్యాటింగ్ చేస్తే బాగుంటుందని వాట్సన్ సూచించాడు. రాహుల్ త్రిపాఠిని ఓపెనర్‌గా పంపడం మంచి నిర్ణయం కాదన్నాడు. రుతురాజ్ గైక్వాడ్ మంచి నైపుణ్యం ఉన్న ఓపెనర్. కానీ అతడేమో తర్వాత బ్యాటింగ్‌కు వచ్చాడని వాట్సన్ అన్నాడు. రుతురాజ్ కూడా హేజిల్‌వుడ్ బౌలింగ్లో కొన్ని షాట్లు మరింత మెరుగ్గా ఆడి ఉండాల్సిందన్నాడు. చైన్నై సూపర్ కింగ్స్ టీమ్ ఇదే బ్యాటింగ్ లైనప్ కొనసాగిస్తే వారు రానున్న మ్యాచుల్లో కూడా ఇబ్బందుల పాలయ్యే ప్రమాదం ఉందని షేన్ వాట్సన్ హెచ్చరించాడు.




భారత వెటరన్ ఆటగాళ్లు కూడా ధోనీ బ్యాటింగ్ ఆర్డర్‌లో మరింత ముందు రావాలని అభిప్రాయపడ్డారు. రాబిన్ ఉతప్ప మాట్లాడుతూ ఆర్సీబీకి ఇది కీలక విజయం. చెపాక్‌లో గెలవడం ఆ జట్టుకు మరింత ఉత్సాహాన్నిస్తుంది. ధోనీ 9వ నంబర్‌లో బ్యాటింగ్‌కు రావడం సరిగ్గా అనిపించలేదు. కొంచెం ముందు వచ్చి ఉంటే విజయం సాధించే అవకాశం లేకపోలేదు. కనీసం నెట్ రన్‌రేట్ మెరుగుపర్చుకొనేందుకైనా వీలుండేదన్నాడు.

ఇర్ఫాన్ పఠాన్ మాట్లాడుతూ ధోనీ తొమ్మిదో స్థానంలో బ్యాటింగ్‌కు రావడం సరైంది కాదు. జట్టు తీసుకున్న నిర్ణయం బాగోలేదు. ఇలా చేయడం వల్ల సీఎస్కేకు ప్రయోజనం ఉండదన్నాడు.


చైతన్య రథం
సినిమా
ఆదివారం 30 మార్చి 2025


## కన్నప్ప వాయిదా..
# విష్ణు సారీ!

మంచు విష్ణు కీలక పాత్రలో రూపొందిన 'కన్నప్ప' విడుదల వాయిదా పడిందంటూ ఎక్స్ వేదికగా విష్ణు పోస్ట్ పెట్టారు. వీఎఫ్ఎక్స్ పనులకు మరింత సమయం కావాల్సి రావడంతో సినిమా వాయిదా వేసినట్లు ప్రకటించారు. ఈ ప్రకటన చేస్తున్నందుకు అభిమానులకు, సినీప్రియులకు క్షమాపణలు చెప్పారు. తొలుత అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 25న మూవీ ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. "కన్నప్ప' జీవిత ప్రయాణం అద్భుతమైనది. అత్యున్నత ప్రమాణాలు కలిగిన సినిమాటిక్ అనుభూతితో దాన్ని అందించడానికి మేము కృతనిశ్చయంతో ఉన్నాం. అందుకు మరికొన్ని వారాల సమయం అవసరం. కీలక ఎపిసోడ్స్‌కు సంబంధించిన వీఎఫ్ఎక్స్ పనులు పూర్తి కాలేదు. దీంతో సినిమా విడుదల ఆలస్యం కానుంది. సినిమా కోసం మీరెంత నిరీక్షిస్తున్నారో అర్థం చేసుకోగలం. ఆలస్యమవుతున్నందుకు విచారం వ్యక్తం చేస్తున్నాం. మీ సహనానికి, సహకారానికి ధన్యవాదాలు. కొత్త విడుదల తేదీతో మీ ముందుకు వస్తాం" అంటూ మంచు విష్ణు ఆ పోస్టులో పేర్కొన్నారు.



## బ్లో అప్



చిరు సిగ్గుల తెలుగు మొగ్గ
అనన్య నాగళ్ల


## నా లైఫ్‌కి
# నేనే బాధ్యత

ఒక నటుడి నుంచి స్టార్‌ను వేరే చేసిది వాళ్ల ఎంపికలేనని కథానాయిక రష్మిక అన్నారు. సల్మాన్‌ఖాన్‌తో కలిసి ఆమె నటించిన తాజా యాక్షన్ థ్రిల్లర్ 'సికిందర్. ఏఆర్ మురుగదాస్ దర్శకుడు. రంజాన్ సందర్భంగా మార్చి 30న ప్రేక్షకులను పలకరించడానికి సినిమా వస్తుంది. చిత్ర ప్రచార కార్యక్రమాల్లో సల్మాన్‌తో కలిసి రష్మిక పాల్గొంది. 'మీ ఎంపికలే మిమ్మల్ని నటుడి నుంచి స్టార్‌గా వేరు చేస్తాయి' అని ఓ పుస్తకంలో చదివాను. వివిధ చిత్ర పరిశ్రమల్లో పనిచేయాలనుకోవడం నా ఛాయిస్. కన్నడ, తెలుగు, తమిళ, హిందీలో చేశా. రాబోయే రోజుల్లో మలయాళంలోనూ చేయాలనుంది. ఆ అవకాశం కూడా వస్తుందని ఆశిస్తున్నా. ఇప్పటివరకూ నేను చేసిన సినిమాలన్నీ నా సొంత నిర్ణయాలే. నాకెవరి నుంచి సూచనలు, సలహాలు లేవు. కూర్గ్ నుంచి కన్నడ పరిశ్రమకు వచ్చి, అక్కడ తొలి అవకాశాన్ని అందుకున్నాను. తర్వాత తమిళ, హిందీ భాషల్లో నటించాను అదే సమయంలో వారెవరూ నాకు తెలియదు. నా జీవితం నాదే. ఈ నిర్ణయాల వల్ల రేపు ఏంజరిగినా దానికి పూర్తి బాధ్యత కూడా నాదే. ఇక పోటీ అంటారా? దానితో నాకు సంబంధం లేదు. ప్రతి ఒక్కరూ తమ పని తాము చేసుకుంటూ వెళ్లడమే" అని రష్మిక అభిప్రాయపడ్డారు. రష్మిక మాటలను సల్మాన్ కొనసాగిస్తూ, పోటీతత్వం ఉండాలన్నారు. అది మనం మరింత ఎదగడానికి ఉపయోగపడుతుందని వ్యాఖ్యానించారు. అన్ని భాషల్లోనూ సినిమాలు చేస్తున్న రష్మిక.. ఆయా రాష్ట్రాలకు వెళ్లినప్పుడు అక్కడి భాషనే మాట్లాడతానని తెలిపారు. ముఖ్యంగా హిందీలో మాట్లాడేటప్పుడు ఎక్కడ తప్పుగా మాట్లాడతానోనని మరింత జాగ్రత్తగా ఉంటానని వివరించారు. ఇటీవల విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో రూపొందిన 'ఛావా'తో మంచి విజయాన్ని అందుకున్న రష్మిక... ఇప్పుడు 'సికిందర్' తో అలరించడానికి సిద్ధమయ్యారు. అలాగే శేఖర్ కమ్ముల దర్శకత్వంలో 'కుబేర'తో పాటు, 'ది గర్ల్‌ఫ్రెండ్', 'థామా' చిత్రాల్లోనూ నటిస్తున్నారు.



# వీరమల్లు.. మే 9న వస్తాడట


పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'హరిహర వీరమల్లు' కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే, ఈ మూవీ మార్చి 28న రిలీజ్ కావాల్సింది. కానీ, షూటింగ్ ఆలస్యం కావడంతో ఈ మూవీ రిలీజ్ వాయిదా పడింది. ఇక ఈ చిత్రానికి సంబంధించిన చివరి షెడ్యూల్ షూటింగ్ తాజాగా ప్రారంభమైంది. ఈ సినిమా చివరిషెడ్యూల్ షూటిం గ్ ఖమ్మంలో ప్రారంభ మైనట్లు చిత్ర వర్గాలు చెబుతున్నాయి.



ఇక ఈ ఫైనల్ షెడ్యూల్ షూటింగ్‌లో పవన్ జాయిన్ అయ్యాడా లేదా.. అనేది తెలియాల్సి ఉంది. ఇక ఈ చివరి షెడ్యూల్‌తో ఈ మూవీ షూటింగ్ పూర్తి కానుం ది. దీంతో ఈ చిత్ర పోస్ట్ ప్రొడ క్షన్ పనులను శరవేగంగా జరు పుకుని ఈ సినిమాను వేసవి కానుకగా మే 9నరిలీజ్ చేయా లని మేకర్స్ భావిస్తున్నారు. సినిమాను దర్శకుడు జ్యోతి కృష్ణ డైరెక్ట్ చేస్తుంటే.. అందాల భామ నిధి అగర్వాల్ హీరోయి న్‌గా నటిస్తోంది. ఈ సినిమాలో బాబీ డియోల్, నోరా ఫతేహి, అనసూయ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్న చిత్రాన్ని ఏఎం రత్నం ప్రొడ్యూస్ చేస్తున్నారు.

## బాలీవుడ్‌కు
# ఏమైంది?

హిందీ చిత్ర పరిశ్రమను చూస్తుంటే ఆందోళనగా ఉందని బాలీవుడ్ నటుడు జాన్ అబ్రహం అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన ప్రస్తుతం బాలీవుడ్‌లో తెరకెక్కుతున్న సినిమాలపై సోషల్ మీడియాలో తీవ్రంగా విమర్శలు వస్తున్నాయన్నారు. "హిందీ చిత్రపరిశ్రమ గందరగోళంగా ఉంది. ఇండస్ట్రీకి చెందిన వ్యక్తిగా ఆందోళన చెందుతున్నాను. భిన్నంగా ప్రయత్నించాల్సిన సమయం వచ్చింది. కొత్తగా ప్రయత్నించాలనుకునే వారు చాలా తక్కువమంది ఉన్నారు. నేను కమర్షియల్ హీరోని.. ఎప్పుడూ కమర్షియల్ సినిమాలకే పరిమితం కాకూడదు. భిన్నమైన కథలను తెరకెక్కించాలి. అలా జరగాలంటే నటీనటులకు, దర్శక నిర్మాతలకు స్వేచ్ఛ ఉండాలి. అలాంటప్పుడే పరిశ్రమ అభివృద్ధి చెందుతుంది. మనం మంచి సినిమాలు తెరకెక్కిస్తున్నప్పటికీ ప్రతిరోజూ ఎవరో ఒకరు మన ఇండస్ట్రీని విమర్శిస్తుండటంతో బాధ కలుగుతుంది" అని జాన్ అబ్రహం అన్నారు. బాలీవుడ్ ప్రముఖులు వరుసగా టాలీవుడ్‌కు షిఫ్ట్ అవుతోన్న



సంగతి తెలిసిందే. ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్ బాలీవుడ్‌ను వీడుతున్నట్టు ఇటీవల ప్రకటించారు. తాజాగా నటుడు సన్నీదేవోల్ కూడా తనకు దక్షిణాదిలో స్థిరపడాలని ఉందని వెల్లడించారు. దక్షిణాదిలో నటీనటులను ఎంతో గౌరవిస్తారని ఆయన అన్నారు. సినిమాను ఎలా నిర్మించాలో వాళ్లకు తెలుసన్నారు. వారిని చూసి బాలీవుడ్ నేర్చుకోవాలని చెప్పారు. ఇక జాన్ అబ్రహం సినిమాల విషయాకొస్తే.. ఇటీవల 'ది డిప్లొమాట్'తో ప్రేక్షకులను పలకరించారు. వాస్తవ సంఘటనల ఆధారంగా శివమ్ నాయర్ దర్శకత్వంలో ఇది రూపొందింది. ఇప్పటివరకూ ఈ సినిమా రూ.30 కోట్లు వసూలుచేసింది.

## అన్ని విషయాల్లో
# అందర్నీ నమ్మొద్దు

సుమారు 10 ఏళ్ల విరామం తర్వాత 'వేద్'లో నటించి విజయాన్ని అందుకున్నారు నటి జెనీలియా. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. ఇన్నేళ్లపాటు విరామం తీసుకోవడానికి కారణాలను వివరించారు. కమ్ బ్యాక్ ఇవ్వాలని నిర్ణయించుకున్నప్పుడు.. తెలిసిన వాళ్లెవరూ ప్రోత్సహించలేదన్నారు. వారి మాటల వల్ల తాను ఎంతో బాధపడ్డానని అన్నారు. "కెరీర్ పరంగా సక్సెస్ లేదా ఫెయిల్యూర్‌ను నేను ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వను. జయాపజయాలు మన జీవితంలో భాగమే. కాబటి, వాటికంటే కూడా, మనం ఎలా జీవితాన్ని కొనసాగిస్తున్నామనేది ముఖ్యం. నటిగా దాదాపు ఆరు భాషల్లో పనిచేశా. పిల్లలు పుట్టిన తర్వాత యాక్టింగ్‌కు దూరం కావాలనిపించింది. ఇటీవల తిరిగి కమ్ బ్యాక్ ఇవ్వాలని నిర్ణయించుకున్నప్పుడు తెలిసిన వాళ్లెవరూ ప్రోత్సహించలేదు. 'పదేళ్ల తర్వాత తిరిగి సినిమాల్లోకి వస్తున్నావా? ఇది ఏమాత్రం వర్కౌట్ కాదు' అని నిరాశ పరిచారు. ధైర్యం చేసి సినిమాల్లోకి తిరిగి వచ్చా. రితేశ్‌తో కలిసి నటించిన 'వేద్' మంచి విజయాన్ని అందుకుంది. కాబట్టి అన్ని విషయాల్లో ఇతరులను నమ్మడానికి లేదు" అని జెనీలియా చెప్పారు. ఈ పదేళ్ల కాలంలో తన గురించి, పిల్లలు, కుటుంబం గురించి మాత్రమే తాను ఎక్కువగా దృష్టి పెట్టానని వివరించారు.